తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 28.07.2024 | సంపుటి : 11 సంచిక : 18 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# ఓల్డ్ సిటీ కాదు.. అది ఒరిజినల్ సిటీ

## 2029 నాటికి పాతబస్తీకి మెట్రోరైలు మార్గం నిర్మించి తీరుతాం

## ఆ తర్వాత అదే రైల్లో అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి ఓల్డ్ సిటీకి వెళ్తా:సీఎం రేవంత్

- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే వెనుకబాటు
- అవసరమైతే అక్బరుద్దీన్‌ను కొండగల్‌లో గెలిపిస్తా.. డిప్యూటి సీఎంను చేస్తా:
- అవినీతికి పరాకాష్ట కేసీఆర్ పాలన
- పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు
- గొర్రెలు, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం
- గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి
- అబద్ధాలతో ఇంకా తప్పదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా స్పందించిన సీఎం



**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్: రెండో దశ మెట్రో నిర్మాణానికి నిధులు కోరితే కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆక్షేపించారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ పాతబస్తీకి మెట్రో రైలు అంశాన్ని లేవనెత్తారు.ఎప్పటిలోగా మెట్రో రైలు నిర్మాణం చేపడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత రెడ్డి స్పందించారు. '' పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వమే నిర్లక్ష్యం చేసింది. మెట్రో నిర్మాణంపై ఎల్అండ్‌టీతో చర్చలు జరుపుతున్నాం. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్టుకు గత ప్రభుత్వం టెండర్లు పిలిచింది. స్థిరాస్తి సంస్థల భూముల ధరలు పెంచేందుకే ఆ మార్గంలో మెట్రో అన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్టుకు మంచి రోడ్లు ఉన్నాయి. మెట్రో అవసరం లేని మార్గాల్లో నిర్మాణానికి టెండర్లు పిలిచారు. ఈ ప్రభుత్వం ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో నిర్మించనుంది. పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో రైలు నిర్మాణం చేపడతాం. 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక ఇచ్చాం. పాతబస్తీ, ఎయిర్‌పోర్టుకు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతాం. రెండో దశకు ఇప్పటికే భూ సేకరణ మొదలుపెట్టాం.తెలంగాణకు నిధుల విషయంలో కేంద్రం వివక్ష చూపుతోంది. నిధులన్నీ యూపీ, బిహార్, గుజరాత్‌కే కేటాయిస్తున్నారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని బహిరంగసభ వేదికగా మోదీకి చెప్పాను. రాష్ట్రాల పట్ల పెద్దన్న లాగా వ్యవహరించాలని కోరా. ప్రధానిని పెద్దన్న అని సంభోదించటంలో తప్పేముంది. రాష్ట్రానికి నిధులు సాధించటం కోసమే పెద్దన్న అని సంబోధించాను.ఫెడరల్ సిస్టంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టుకోవాల్సిందే. చేయాల్సిన ప్రయత్నాలు పూర్తిగా చేయాల్సిందే. వాళ్లు ఇవ్వనంత మాత్రాన రాష్ట్రాభివృద్ధి ఆగదు. చాలా ఫైనాన్షియల్ సంస్థలు తక్కువ వడ్డీకే రుణాలు

మిగతా 2లో..





## షూటింగ్‌లో ఫైనల్‌కు మను బాకర్

తొలిరోజు షూటింగ్‌లో మిశ్రమ ఫలితాలు

పారిస్ ఒలింపిక్స్‌లో తొలి రోజు భారత్‌కు షూటింగ్‌లో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో ఎలవెనిల్ వలరివన్- సందీప్ సింగ్, రమిత- అర్జున్ బబుతా జోడీలు నిరాశపర్చగా..10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ పురుషుల విభాగంలో సరబ్‌జోత్ సింగ్, అర్జున్ చీమా టాప్ 8లో చోటు దక్కకపోవడంతో ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయారు. అయితే, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్‌లో మను బాకర్ మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించింది.

వివరాలు స్పోర్ట్స్ పేజీలో..

బంగారంపై సుంకం తగ్గింపు

## మీ లాజిక్కేంటి?

- కాంగ్రెస్



2లో



## వందశాతం వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం

బీఆర్ఎస్ దివాళా తీయించిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

కేసీఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవాళ్లం: డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆంఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒకవైపు.. సీఎం,

మిగతా 2లో..

## వాస్తవదూరంగా బడ్జెట్

ఆదాయం చూపకుండా కేటాయింపులు

ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు

బడ్జెట్‌పై హరీశ్ రావు విమర్శలు



**హైదరాబాద్(జనంసాక్షి):** మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు.ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా

మిగతా 2లో..

## కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

అదుపుతప్పి లోయలో పడ్డ వాహనం

8 మంది ప్రయాణికుల దుర్మరణం



**శ్రీనగర్(జనంసాక్షి):** జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో పడిపోయిందని ప్రాథమికంగా తేల్చారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనా

మిగతా 10 లో..

## నేడే లాల్ దర్వాజ మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు
- బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

వార్త 10లో

# నీతి ఆయోగ్ నుంచి దీదీ వాకౌట్

సమస్యలపై మాట్లాడకుండా మైక్ కట్‌చేసి తనను అవమానించారన్న బెంగాల్ సీఎం

సమావేశానికి నితీశ్‌తో సహా పలు రాష్ట్రాల ముఖ్యముంత్రుల డుమ్మా



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా.. తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. అంతే నామైక్‌ను మ్యూట్ చేసేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం 5 నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. విపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వక పోవడం అవమానకరం' అని సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం దీదీ విలేకరులతో అన్నారు.ఇక ఈ భేటీ

మిగతా 2లో..

## రాష్ట్రాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్
- ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌పై చర్చ
- నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్
- ప్రధాని అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు.

మిగతా 2లో..





# ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోతలు షురూ..

- కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు
- శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు రాక

**పెద్దపల్లి(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్ -2లో ఎత్తిపోతలు ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పరిధిలోని నంది మేడారం పంప్‌హౌస్‌లో అధికారులు మోటార్లు ఆన్ చేశారు. నంది మేడారంలో 4, 6వ మోటార్లను ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. మరో 3 పంపులు ఆన్ చేసే అవకాశం ఉంది. గాయత్రి పంప్ హౌస్‌కు 6,240 క్యూసెక్కుల నీరు ఎత్తిపోస్తున్నారు. గాయత్రి పంప్ హౌస్ నుంచి మిడ్ మానేరుకు జలాలు తరలిస్తున్నారు. ఎగువన భారీ వర్షాలు కురవడంతో పాటు ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు పడుతుండడంతో వాగులు, వంకలు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. కడెం ప్రాజెక్టు, పరివాహక

మిగతా 2లో..

## భద్రాచలం వద్ద ఉగ్రగోదారి

- మరోసారి పెరిగిన వరద
- మూడో ప్రమాద హెచ్చరిక జారీ
- ధవళేశ్వరం వద్ద ఉధృతంగా నదీ పరవళ్లు
- శ్రీశైలం జలాశయానికి భారీగా వరద
- సుంకేశుల నుంచి తరలివస్తున్న కృష్ణమ్మ
- తుంగభద్రకు పెరిగిన వరద ప్రవాహం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (జనంసాక్షి):** ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడం తో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన

మిగతా 2లో..



తెలంగాణలో రూ.వేలకోట్ల

## రోడ్డు ప్రాజెక్టులు చేపడుతున్నాం

నీతి ఆయోగ్ భేటీని బహిష్కరించడం సరికాదు

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్(జనంసాక్షి):** వికసిత్ భారత్ దిశగా అద్భుతమైన బడ్జెట్‌ను మోదీ సర్కారు ప్రవేశ పెట్టిందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేదల సాధికారత కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చాం. ఈ బడ్జెట్‌లో పేదల అభ్యుదయానికి పెద్దపీట వేశాం. రైతుల పంటకు కనీస మద్దతు

మిగతా 2లో..

# రాజకీయలబ్ధికి మేడిగడ్డను వాడుకుంటున్నారు

బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చినా తెలంగాణపై అదే వివక్షా?: కేటీఆర్



**హైదరాబాద్(జనంసాక్షి):** మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోంది, దీనిని కేవలం రాజకీయ విమర్శలకే వాడుకుంటోందని, ఇప్పటికైనా తెలంగాణ ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలు వీడి వెంటనే మరమ్మతులు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.తెలంగాణపై ప్రధాని మోదీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. 'సాబ్ కా సాత్.. సబ్ కా వికాస్' అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారని విమర్శించారు. తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదని చెప్పారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ

మిగతా 2లో..

## గత సర్కారు తప్పిదాలే మళ్లీ చెయ్యొద్దు



కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు

వార్త 12లో



## కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తా

మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్(జనంసాక్షి):** పెన్సిల్వేనియా ర్యాలీలో తనపై కాల్పులు జరిపిన చోటే మళ్లీ ర్యాలీ నిర్వహిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా పోస్టులో మా ప్రియమైన కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను. ర్యాలీ కోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను త్వరలో తెలియజేస్తాను అని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ పై జరిగిన హత్యాయత్నం సంచలనం

మిగతా 2లో..

## జమ్మూకశ్మీర్‌లో మళ్లీ కాల్పులు

జవాను మృతి



**శ్రీనగర్(జనంసాక్షి):**జమ్మూ కశ్మీర్ లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. కుప్వారా జిల్లాలో నియంత్ర రేఖ వెంబడి పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్ జరిపిన దాడిని మన సైన్యం భగ్నం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ సైనికుడు మరణించగా.. ఆర్మీ మేజర్ సహా నలుగురు గాయపడ్డారు. ఈ ఆపరేషన్‌లో ఓ పాకిస్థానీ ఉగ్రవాదిని మన సైన్యం మట్టుబెట్టింది. శనివారం తెల్లవారుజామున మచల్ సెక్టార్‌లోని కుంకడి ఫార్వర్డ్ పోస్ట్ వైపు వెళ్తున్నవారిని భద్రతా దళాలు పసిగట్టి

మిగతా 2లో..

# ఉన్నత చదువుల కోసం వెళ్లి.. అనంతలోకాలకు

## గత ఐదేళ్లలో విదేశాల్లో 633 మంది భారత విద్యార్థులు మృతి



**దిల్లీ(జనంసాక్షి):** ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులు అకాల మరణాలతో మృత్యు వాత పడుతున్నారు. హత్యలు, ఆత్మహత్య లు, ప్రమాదాలు, అనారోగ్యం..ఇలా పలు కారణాలతో గత కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన అనేకమంది భారతీయ విద్యార్థులు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. గత ఐదేళ్లలో ఇప్పటివరకు 633 మంది భారత విద్యార్థులు విదేశాల్లో మరణించినట్లుగా కేంద్రం వెల్లడించింది. ఈమేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ

మిగతా 2లో..

# వాస్తవదూరంగా బడ్జెట్

చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 వందల పింఛన్ ఇస్తే బీఆర్ఎస్ పాలనలో రూ.2వేలకు పెంచామని తెలిపారు. అధికారంలోకి రాకముందు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఆ 4 వేల పింఛన్ ఇంకా నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. విధానాల రూపకల్పన కంటే మమ్మల్ని తిట్టడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. నాన్ ట్యాక్స్ రెవెన్యూలో రూ.35 వేల కోట్లు వస్తుందని బడ్జెట్‌లో చూపారు. తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తోంది. ఆలస్యం అయిందని వడ్డీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతోందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు. బస్సులు సరిపోక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సులు లేని 15 వందల గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర సన్నాలకు మాత్రమేనని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. తెలంగాణలో 90 శాతం దొడ్డు వడ్లు పండిస్తారని, దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలన్నారు. గృహజ్యోతి పథకంలో ఇబ్బందులున్నాయని, యువ వికాసం పథకంపై బడ్జెట్‌లో అసలు చర్చే లేదన్నారు. చేయూత గురించి ప్రభుత్వం మాటైనా మాట్లాడటం లేదని విమర్శించారు.

# రాష్ట్రాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు.

# రాజకీయలబ్దికి మేడిగడ్డను వాడుకుంటున్నారు

చూపుతున్నారని దుయ్యబట్టారు. మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదని విమర్శించారు.హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోదీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఏం ప్రయోజనం అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి 8 సీట్లు ఇచ్చింది రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని ప్రశ్నించారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ మెట్రోకు ఎన్నోసార్లు నిధులు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తుచేశారు.ఇదే కేంద్రం హైదరాబాద్ మెట్రోను విస్మరిస్తూ మిగతా రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్టులకు మాత్రం భారీగా నిధులు కేటాయిస్తుందని లెక్కలతో సహా కేటీఆర్ వివరించారు.

# ఓల్డ్ సిటీ కాదు.. అది ఒరిజినల్ సిటీ

ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. 2029 ఎన్నికల నాటికి పాతబస్తీకి మెట్రోరైలు నిర్మించి అదే మెట్రో రైల్‌లో అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి ఓల్డ్ సిటీకి వెళ్తా" అని సీఎం అన్నారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని, వరంగల్‌ను లండన్‌గా మారుస్తామని, కరీంనగర్‌ను న్యూయార్క్ చేస్తామని అబద్ధాలు చెప్పి మోసం చేయబోమని వ్యాఖ్యానించారు.

**అవినీతికి పరాకాష్టగా కెసిఆర్ పాలన**

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్టిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించు కున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. అని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు. బీఆర్ఎస్ నిజాయితీ పాలన అందించి ఉంటే... బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్స్, గొర్రెల పంపిణీ పై విచారణకు సిద్ధంగా ఉన్నారో లేదో చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇకపోతే తెలంగాణలో లా అండ్ ఆర్డర్ దెబ్బతిందని హరీశ్ రావు అన్నారు. 8 నెలల్లో లక్షకు పైగా కేసులు నమోదయ్యాయని చెప్పారు. నిరుద్యోగ భృతికి బడ్జెట్ లో కేటాయింపులు లేవన్నారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలో మర్డర్లు, రేప్ లు జరిగాయని..లా అండ్ ఆర్డర్ ను కాపాడాలని కోరారు హరీశ్ రావు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్బాబు లేచి ఘాటుగా స్పందంచారు. పట్టపగలు పెద్దపల్లి జిల్లాలో లాయర్ దంపతులను చంపితే దిక్కు లేదని , మీరా శాంతిభద్రతల గురించి మాట్లాడేదని అన్నారు.

# వందశాతం వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం

మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్దాల బడ్జెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి. 2023-24లో ఎక్సైజ్ ప్రతిపాదిత ఆదాయం రూ. 19,884 కోట్లు. ఇప్పుడు రూ. 25,617 కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం కంటే రూ. 7,773 కోట్లు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెబుతోంది. ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్లు రావాలంటే గల్లీకో బెల్ట్ షాప్ పెట్టాలి. కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఒక మాట, ప్రతిపక్షంలో ఉంటే మరో మాట చెబుతోంది. ప్రజలను పీల్చి పిప్పి చేసి ఆదాయం రాబడతమని మంత్రి జూపల్లి ఒప్పుకు న్నారు.' అంటూ ఎక్సైజ్ విధానంపై తనదైన శైలిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.గత ఏడాదే వైన్ షాపులు వేలం వేశామని హరీష్ రావు అంటున్నారు. ఈ సంవత్సరం పెట్టాల్సిన యాక్షన్ గత ఏడాదే ఎందుకు పెట్టారు. ఎంత దొరికితే అంత దోచుకోవడమే మీ ఆలోచన. టానిక్ లాంటి షాపులకు అనుమతి ఇచ్చి ఆదాయాన్ని ఒకే కుటుంబ సభ్యుల చేతికి మళ్లించారు. మేము అలా కానివ్వం అని హరీష్ రావుకు మంత్రి భట్టి కౌంటర్ ఇచ్చారు. 'ఎన్నికలప్పుడు బెల్ట్ షాపులు ఎత్తేస్తమని చెప్పారు. మరి బెల్ట్ షాపులు ఎత్తేసి ఎలా ఆదాయం పెంచుకుంటారో చెప్పాలి? నాన్ టాక్స్ రెవెన్యూ గత ఏడాది రూ. 23 వేల కోట్లు వచ్చింది. ఈసారి రూ. 35 వేల కోట్లు వస్తుందని బడ్జెట్‌లో పెట్టారు. రైతు రుణాల కోసం మేము భూములు అమ్మామని ఆనాడు రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు రచ్చ చేశారు. ఇప్పుడు రూ. 10 వేల కోట్లు భూములు అమ్మి ఆదాయం సమకూర్చుంటామని చెప్పారు. ఇది వారి ద్వంద వైఖరి కాదా? రూ. 14 వేల కోట్లు అడిషనల్ రెవెన్యూ మొబలైజేషన్ అన్నారు. ఆ బ్రహ్మ పదార్థం ఏంటో? అదెలా వస్తుందో? చెప్పాలి. రుణమాఫీకి బడ్జెట్‌లో రూ. 25 వేల కోట్లు మాత్రమే పెట్టారు. మరి మిగిలిన రూ. 5 వేల కోట్ల పరిస్థితి ఏంటి? డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం ఆలస్యం చేసింది. మీరు ఆలస్యం చేయడం వల్ల వచ్చిన వడ్డీని రైతులు ఎందుకు కట్టాలి? నర్సాపూర్ నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో సాధి ఆంజనేయులు అనే రైతుకు రూ. 90,575 అప్పు ఉంది. ఆయనకు డిసెంబర్ 9 తర్వాత నుంచి ఇప్పటి వరకు అయిన వడ్డీ కడితేనే రుణమాఫీ చేశారు. రూ. 72 వేల కోట్ల అప్పులు మేము అధికారంలోకి వచ్చేనాటికి ఉన్నాయి.

# నీతి ఆయోగ్ నుంచి దీదీ వాకౌట్

విపక్ష పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు బా య్‌కాట్ చేశారు. వీరిలో తమిళనాడు, తెలం గాణ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఎంకే స్టాలిన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, భగవంత్ మాన్, సుఖ్‌విందర్ సింగ్ సుఖు ఉన్నారు. తాను నీతి ఆయోగ్ భేటీకి హాజరు కాలేనని కేరళ సీఎం విజయన్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు.అయితే, వికసిత్ భారత్ -2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరఫున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది.

# ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోతలు షురూ..

ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 20.17 టిఎంసిలుండగా ప్రస్తుతం నీటి నిల్వ 16.91 టిఎంసిలుగా ఉంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్‌ఎ÷-లో 14,349 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 331 క్యూసెక్కులు ఉంది.సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం ప్రవహిస్తోంది. సింగూరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం 29.91 టిఎంసిలు ఉండగా నీటి సామర్థ్యం 14.06 టిఎంసిలుగా ఉంది. సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఎ÷-లో 1595, ఔట్‌ఎ÷-లో 391 క్యూసెక్కులుగా ఉంది.

## జమ్మూ కశ్మీర్‌లో మళ్లీ కాల్పులు

దీంతో వారిని ప్రశ్నించేలోపే.. పాక్ ఆర్మీకి చెందిన బ్యాట్ స్క్వాడ్ కాల్పులు జరిపి వెనక్కి పరుగులు తీసింది. దీంతో అప్రమ త్తమైన భారత భద్రతా దళాలు ఎదురు కా ల్పులు జరిపాయి. దాదాపు మూడు గంటల పాటు ఇరువైపులా కాల్పులు కొనసాగాయి. ఈ ఘటనలో ఆర్మీ మేజర్ సహా నలుగురు భారత సైనికులు తీవ్రంగా గాయపడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనలో భారత ఆర్మీకి చెందిన ఓ జవాను కూడా ప్రాణాలు కోల్పోయినట్లుగా తెలిసింది. ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదిగా అనుమానిస్తున్న వ్యక్తి కూడా మరణించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది.

## కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తా

సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరీ కంపెరాటోర్ ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబాన్ని కాపాడుకొనే క్రమంలో దుండగుడి తూటాకు బలయ్యాడు. తాజాగా జరిగిన బహిరంగ సభలో ట్రంప్ అతడిని గుర్తుచేసుకుంటూ ప్రత్యేకంగా నివాళులర్పించారు. కాగా మళ్లీ కోరీ గౌరవార్థం సభను నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

## బంగారంపై సుంకం తగ్గింపు

దిల్లీ(జనంసాక్షి):బంగారంపై కస్టమ్స్ సుంకం తగ్గింపు అంశంపై కాంగ్రెస్ కేంద్రాన్ని ప్రశ్నించింది. సుంకాన్ని దాదాపు సగానికి తగ్గించడం వెనుక లాజిక్ ఏంటని నిలదీసింది.పసిడిపై సుంకాన్ని తగ్గించిన నేపథ్యంలో దిగుమతులను ఓ కంట కనిపెట్టాల్సి ఉంటుందంటూ కోటక్ మహీంద్రా ఏఎంసీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ నీలేశ్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ ఈ విధంగా స్పందించింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు."ఆర్థిక రంగంలో నీలేశ్ షా బాగా ఫేమస్. ప్రధాన మంత్రి ఎనకమిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యుడు కూడా. అందరిలా కాకుండా ఆయన కేవలం ఆర్థిక విషయాల గురించే మాట్లాడతారు. బంగారం దిగుమతులపై ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుంది" అని జైరాం రమేశ్ అన్నారు. 2023-24లో 45.5 బిలియన్ డాలర్ల విలువైన బంగారం దేశంలోకి దిగుమతి అయ్యిందని, గతేడాదితో పోలిస్తే 30 శాతం పెరిగిందన్నారు. బంగారం దిగుమతులు పెరగడం వల్ల ఆర్థిక వృద్ధికి చేకూరే ప్రయోజనమూ స్వల్పమే అని తెలిపారు.

## ఉన్నత చదువుల కోసం వెళ్లి.. అనంతలోకాలకు

సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు సమర్పించిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు.విదేశీ వ్యవ హారాల మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం.. గత ఐదేళ్లలో మొత్తం 633 మంది ప్రాణాలు కోల్పోగా అత్యధికంగా కెనడాలో 172 మంది మృతి చెందారు. ఆ తర్వాత యూకేలో 58, ఆస్ట్రేలియాలో 57, రష్యాలో 37, జర్మనీలో 24, పాకిస్థాన్‌లో ఒకరు చొప్పున విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల విదేశాల్లో భారత విద్యార్థులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో విదేశీయుల దాడిలో కెనడాలో తొమ్మిది మంది, యూఎస్‌లో 6, ఆస్ట్రేలియా, చైనా, యూకేలో ఒక్కొక్కరు చొప్పున 19 మంది మృతిచెందినట్లు మంత్రి పేర్కొన్నారు.విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడి భారత కార్యాలయాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాయని, నేరస్థులకు శిక్ష పడేలా చూస్తాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన వందే భారత్ మిషన్, ఆపరేషన్ గంగా ఆపరేషన్ అజయ్ ద్వారా ప్రపంచదేశాల్లో ఇబ్బందులు పడుతున్న భారతీయ విద్యార్థులను స్వదేశానికి చేర్చామని పేర్కొన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఓంఅంఅ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే వారి సమస్యల విషయంలో మన ఏజెన్సీలు వెంటనే స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు.

# భద్రాచలం వద్ద ఉగ్రగోదారి




చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. తాజాగా, నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉద్ధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు, మలుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహిస్తోన్న వేళ చేపల వేటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద నీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అటు, కోనసీమలోని గౌతమి, వశిష్ట, వైనతేయ నదీ పాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. లంక గ్రామాల్లో వరద నీరు చుట్టుముట్టడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధవళేశ్వరం నుంచి వరద నీరు సముద్రంలోకి వదులుతుండడంతో యానాంలో ప్రవహించే గౌతమీ గోదావరి బాలయోగి వారధి వద్ద వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రాజీవ్ బీచ్ పరీవాహక ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తమయ్యారు. వారి మెకనైజ్డ్ బోట్లు, నావలు, వలలు కొట్టుకుపోకుండా జాగ్రత్తలు చేపట్టారు.



**శ్రీశైలం జలాశయానికి భారీగా వరద**

శ్రీశైలం జలాశయానికి ఎగువ పరివాహక ప్రాంతాల నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూనే ఉంది. శనివారం సాయంత్రం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 2,97,886 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. జూరాల ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి ద్వారా 19,683 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 2,92,861క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 99,736 క్యూసెక్కుల నీరు శ్రీశైలంకు చేరుకుంది.శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా, ప్రస్తుతం 866.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 127.5950 టీఎంసీలు ఉన్నాయి. 53,795 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని రాజోలి శివారులోని సుంకేశుల జలాశయానికి వరద పోటెత్తింది. ఎగువ నుంచి 82,300 క్యూసెక్కుల వరద వస్తుండగా.. 20 గేట్లు ఎత్తిన అధికారులు నీటిని విడుదల చేశారు. దీంతో 75,220 క్యూసెక్కుల నీరు శ్రీశైలానికి తరలివెళ్తోంది. సుంకేశుల పూర్తి స్థాయి నీటి నిల్వ 1.235 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.507 టీఎంసీలుగా ఉంది. తాగు, సాగు నీరు అందించే జీవనాడి తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం పెరిగిందని డ్యాం బోర్డు అధికారులు తెలిపారు.

## తెలంగాణలో రూ.వేలకోట్ల రోడ్డు ప్రాజెక్టులు చేపడుతున్నాం

ధర కల్పించే దిశగా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార భద్రత స్కీం ప్రధాన మంత్రి గరీభ్ కల్యాణ్ యోజన. ఉత్పాదకత, వ్యవసాయం, యువతకు ఉపాధి వంటి ప్రధాన అంశాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చాం. గతంలో తెలంగాణలో భారాస ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేయలేదు. ఈ ఏడాది 5 వేల కోట్ల రూపాయలకుపైగా రైల్వే బడ్జెట్‌ను తెలంగాణకు కేటాయించాం. 48 వేల కోట్ల రూపాయల రోడ్డు ప్రాజెక్టులు తెలంగాణలో చేపడుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే మరిన్ని రోడ్ల విస్తరణ చేస్తాం. రామగుండం ఎరువుల కర్మాగారం తిరిగి ఓపెన్ చేశాం. సీఎం నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం సరికాదు. ముఖ్యమంత్రికి ఏవైనా విభేదాలు ఉంటే.. తన అభిప్రాయాన్ని నీతి ఆయోగ్ సమావేశానికి హాజరై తెలపాల్సి ఉందని సూచించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించటంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో కేంద్రమంత్రి శనివారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై రాష్ట్ర బీజేపీ నేతలతో ప్రహ్లాద్ జోషి చర్చించారు. అనంతరం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీపై ప్రహ్లాద్ జోషి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో ఏపీ, తెలంగాణకు కలిపి రూ.5 నుంచి 6 వేల కోట్లు మాత్రమే గ్రాంట్లు వచ్చాయన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రూ.26వేల కోట్లను గ్రాంటుల రూపంలో ఇచ్చిందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయాల కోసం అబద్దాలు చెప్పిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వం మాదిరి వ్యవహరిస్తే.. కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తప్పులను సరిచేసుకోవాలని ప్రహ్లాద్ జోషి హితవు పలికారు.

# సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్ర



హైదరాబాద్, జూలై 27 (జనంసాక్షి) : తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే నేరుగా కేటాయించాలనీ, వేలం పాటను ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య చెప్పారు. అదేరోజు ఉదయం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం యాత్రను ప్రారంభిస్తారని అన్నారు. వచ్చేనెల ఐదో తేదీ వరకు ఎనిమిది రోజులపాటు ఈ బస్సుయాత్ర కొనసాగుతుందనీ, కొత్తగూడెంలో ముగింపు సభ ఉంటుందని వివరించారు. ఈ యాత్రను తాను నాయకత్వం వహిస్తాననీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పి ఆశయ్య సభ్యులుగా ఉంటారని చెప్పారు. సింగరేణి పరిరక్షణ యాత్రకు సంబంధించిన పోస్టర్ను శుక్రవారం హైదరాబాద్లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలంపాట నిర్వహిస్తున్నదని చెప్పారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్రెడ్డి దాన్ని ప్రారంభించారని అన్నారు. బొగ్గు గనుల తవ్వకాల కోసమే సింగరేణి సంస్థ ఏర్పడిరదని గుర్తు చేశారు. చౌకగా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే బొగ్గును ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనరులను సమకూరుస్తున్నదని వివరించారు. సింగరేణి సంస్థను నీరుగార్చి, దాన్ని దెబ్బతీసేలా బొగ్గుబ్లాకులను వేలంపాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను కేటాయిస్తే సింగరేణి నిర్వీర్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాకును నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండు బొగ్గుబ్లాకులను ప్రయివేటువారికి అప్పగించారని చెప్పారు. కార్మికులు, ప్రజలను చైతన్యవంతం చేయడానికే సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నామని వివరించారు. తెలంగాణకు చెందిన కిషన్రెడ్డి కేంద్ర గనుల శాఖ మంత్రిగా ఉండడం వల్ల సింగరేణిని కాపాడుకోవడం సులభమని అందరూ భావిస్తారని వీరయ్య అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలున్నారని చెప్పారు. వారంతా ప్రజల ఆశలను అడియాశలు చేశారని విమర్శించారు. మోడీని మోయడానికే ఉన్నారు తప్ప ఓట్లేసిన ప్రజల ప్రయోజనాలను కాపాడ్డం లేదన్నారు. సింగరేణి ప్రయివేటుపరం అవుతుందనీ, కార్మికులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాట చరిత్ర ఉన్న తెలంగాణ ప్రజలు, కార్మికులు కన్నెర్రజేసి సింగరేణిని కాపాడుకోవాలని కోరారు. శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికి కేటాయించాలంటూ సీఎం రేవంత్రెడ్డి కేంద్రాన్ని కోరుతున్నారని చెప్పారు. ఇంకోవైపు వేలంపాటలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంటున్నదనీ, సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారని గుర్తు చేశారు. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదనీ, వేలంపాటలో పాల్గొనడం నేరమని విమర్శించారు. ఈ తప్పును రాష్ట్ర ప్రభుత్వం సరిదిద్దుకోవాలని సూచించారు. వేలంపాటను రద్దు చేయాలనీ, శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికే కేటాయించాలంటూ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు.

## బీఆర్ఎస్ పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయండి

- సీఎంకు సీపీఐ(ఎం) వినతి



రాష్ట్రంలో 21 జిల్లాల్లో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసిన పేదలపై బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన కేసులు, ఆర్టీసీ సమ్మె సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులపై, కార్యకర్తలపై, పేదలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జి నాగయ్య, ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పి ప్రభాకర్లు ముఖ్యమంత్రిని అసెంబ్లీలో కలిసి మెమోరాండంతో పాటు, కేసుల వివరాలను సమర్పించారు. దీనిపై ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందిస్తూ, లీగల్గా ఉన్న అవకాశాలు పరిశీలించాలని తన కార్యదర్శిని ఆదేశించారు.

# తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ఎపికి రాజధాని లేదు కనుక ఎక్కువ నిధులు ఇచ్చాం
- కేంద్రమంత్రి రామదాస్ అథవాలే వెల్లడి




మెదక్, జూలై 27 (జనంసాక్షి) : తెలంగాణ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి రామదాస్ అథవాలే తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో రాజధాని లేకపోవడంతో ఎక్కువ నిధులు కేటాయించామని పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాలు సమానమేనని వివరించారు. దేశంలోని 85 శాతం మంది పేదల కోసం మోదీ సర్కార్ పనిచేస్తుందని చెప్పారు. శనివారం మెదక్ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి రామదాస్ అథవాలే , మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాస్ అథవాలే మాట్లాడుతూ... కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సామాజిక, ఆర్థిక న్యాయం దిశగా ఉందని ఉద్ఘాటించారు. సబ్ కా సాత్ సబ్కా వికాస్ కోసం మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి గ్యారెంటీ అవసరం లేకుండా ముద్ర రుణాలను రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచినట్లు వ్యాఖ్యానించారు. ఉజ్వల యోజన పథకం ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తున్నామని చెప్పారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా పేదలకు 3 కోట్ల ఇల్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్కు ఒక్క ఎంపీ సీటు రాలేదని బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చారని తెలిపారు. సౌత్ ఇండియాలో ఎన్డీయే మెజార్టీ స్థానాలు సాధించిందని.. అందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకాలేదని.. ఐదేళ్లు మోదీ నేతృత్వంలో పనిచేస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం తమ పార్టీ పనిచేస్తుందని రామదాస్ అథవాలే పేర్కొన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్రెడ్డి పోకున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులు వస్తాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. కేంద్రం రూ.26 వేల కోట్లను కేటాయించిందని రాష్ట్ర బ్జడెట్ సమావేశంలోనే ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ అవగాహన లేకుండా కేంద్ర బ్జడెట్పై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తున్నామని బట్టకాల్చి మీదేసి కాంగ్రెస్ సీట్లు పెంచుకుందని ఆరోపించారు. నెహ్రూ తర్వాత మోదీ మూడేళ్లు వరుసగా ప్రధాని అయ్యారని గుర్తుచేశారు. నాలుగోసారి గెలిచేందుకు మోదీ సర్కార్ ముందుకు సాగుతోందని వివరించారు. తెలంగాణ పేరు వచ్చిందా.. అని అడుగుతున్నారని.. సీఎం కొడంగల్కు కేటాయించిన నిధుల్లాగే మెదక్ నియోజకవర్గానికి కూడా రూ.4, 600 కోట్లు ఇవ్వాలి కదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

## ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ బాధ్యత పోలీసులదే..

- కొమరం భీం జిల్లా అడిషనల్ ఎస్పిఆర్ ఎస్పీ ప్రభాకర్ రావు



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) : కష్టాల్లో, ఆపదలో ప్రజలు ఉన్నప్పుడు వారి మాన , ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీస్ అధికారులు, సిబ్బందిపై ఉందని జిల్లా ఎస్పీ ప్రభాకర్ రావు అన్నారు. శనివారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు 100,112 నంబర్లకు కాల్ చేస్తే వెంటనే పోలీస్ అధికారులు, సిబ్బంది స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని వారికి సహాయం చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది చేస్తున్నది ఉద్యోగం అని భావించకుండా సామాజిక బాధ్యతగా భావించి ప్రజలను ఆదుకోవాలని అన్నారు.

## రోడ్డుపై నాటు వేస్తూ నిరసన



కన్నాయిగూడెం జులై 27 (జనంసాక్షి) : గత పది రోజుల నుంచి కూరుస్తున్న వర్షాలకు మట్టి రోడ్డు బురద మయంగా మారడంతో అందులో నాటు వేసి శనివారం కన్నాయిగూడెం మండలం లోని ముప్పనపల్లి గ్రామ పద్మశాలి వాడాలో మహిళలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల నుంచి కూరుస్తున్న ముసురు వర్షాలకు రొడ్డంతా బురదమాయంగా మరి నడవడానికి విలులేకుండా తయారైందని సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఎన్ని సార్లు కోరిన ఫలితం లేకుండా పోయింది అని గ్రామస్థులు ఆరోపించారు వర్ష కాలం వచ్చిందంటే బురదమయంగా మారిన రైడ్డుపై వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు..


## ఉప్పొంగిన వాగులు



మహాముత్తారం, జులై 27 (జనంసాక్షి) : మండల పరిధిలోని ఎడతెరిపి లేకుండా మండలం వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. శనివారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మండలంలోని కేశపూర్,పెగడపల్లి మధ్యలో పెద్దవాగు మండల కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ ఆరోగ్య కేంద్రం మధ్యలో ఉన్న వాగులు కుప్పంగి ప్రవహిస్తున్నాయి. పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తతో సంబంధిత వాగుల వద్ద గ్రామ పంచాయతీలకు సంబంధించిన డాక్టర్లు అటువైపు ఎవరు వెళ్లకుండా అడ్డు హెచ్చరికలు చేస్తూ ఏర్పాటు చేశారు.

## ఇటుకబట్టీ కార్మికులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు ప్రతినిధి, జులై 27(జనంసాక్షి) : ఇటుక బట్టిలు, నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కలించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శనివారం ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో గల ఎ.ఆర్ ఇటుక బట్టిని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, జిల్లా సహాయ కార్మిక అధికారి వి వినోద తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టిలో పనిచేస్తున్న ఒడిసా, చత్తీస్ ఘడ్ కు చెందిన 8 మంది కార్మికలను వారి సమస్యలు, వేతనము వివరములు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ఇటుక బట్టిలు, నిర్మాణ స్థలంలో పనిచేస్తున్న కార్మికులకు పనిప్రదేశంల లో మెరుగైన సౌకర్యాలు, కార్మికుల పిల్లల సంరక్షణకు వసతి ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని, సహాయ కార్మిక అధికారిని ఆదేశించారు. నిర్మాణ రంగం సంబందించిన కార్మిక సంఘాల నాయకులతో వచ్చే వారం సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# కాళేశ్వరం దేవస్థానం ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట

మహదేవపూర్ జులై 27 (జనంసాక్షి) : కాళేశ్వరం దేవస్థానం ఆధ్వర్యంలో పలు సామాగ్రి అమ్ముకొనుటకు బహిరంగ వేలం పాటకు ఆసక్తి గలవారు హాజరుకావాలని దేవస్థానం ఈవో మారుతి తెలిపారు. బొమ్మలు గాజులు అమ్ముకొను హక్కు రూ.1లక్ష 2. టెంకాయలు పూజ సామాగ్రి అమ్ముకుట.రూ. 2 లక్షలు 3. బొమ్మలు గాజులు అమ్ముకోనుటకు రూ.1 లక్ష 4. స్వీట్ హౌస్ నడుపుకొనుట రూ 1లక్ష .5. పూలు పూలదండలు అమ్ముకొనుటరూ. 1,50 లక్ష 6. కొబ్బరి ముక్కలు పోగు చేసుకొనుట రూ.1లక్ష 7. అమ్మవార్ల చీరేలు శేష వస్త్రాలు పోగు చేసుకోనుట రూ.0.50 వేలు.8. పాదరక్షలు బ్యాగులు లగేజీ భద్రపరచుకొనుట రూ.0.50 వేలు. 9. సులబ్ కాంప్లెక్స్ నడుపుకొనుటకు రూ.0.30 వేలు. 10 . ఫోటోలు చరిత్ర పుస్తకాలు అమ్ముకొనుట రూ 1 లక్ష 11. భక్తుల ఫోటోలు తీసుకొనుట రూ.1 లక్ష. పలు టెండర్లకు పాల్గొనేందుకు షెడ్యూల్ ధర 250 రూపాయలు డిపాజిట్ సొమ్మును ధరావత్ ఈవో. ఎస్ కె ఎం ఎస్ డి పేరున డిడి లేదా తాత్కాలిక నగదు రశీద్ జత పరచవలెను. సీల్డ్ టెండర్ దరఖాస్తు తీసుకొను తేదీ ఆగస్టు 05-0 8 - 2024 సాయంత్రం 5-00 గంటలవరకు. సీల్డ్ టెండర్ స్వీకరించు తేదీ 06 -08 -2024 ఉదయం 10-00 గంటలనుండి 12-00 గంటల వరకు అనంతరం 1-00 గంటనుండి బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గల వారందరూ టెండర్లు పాల్గొనాలని కాళేశ్వరం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఆనుమతితో సూపరిండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణలో అలసత్వం

- ఇద్దరు శానిటరీ ఎస్ఐలు ఇద్దరు జావాన్లకు షోకాజ్ నోటీసులు



వరంగల్ ఎంజీఎం, జూలై 27 (జనంసాక్షి) : పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకర్ అన్నారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలు భాగంగా సానిటేషన్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఒకటవ డివిజన్ లోని పెగడపల్లి ముచ్చర్ల పలివేల్పుల విజయ లక్ష్మి కాలనీ తో పాటు కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ప్రాంతాలలో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు సిబ్బందికి తన సూచనలు చేశారు. శానిటేషన్ పరిశీలన లో భాగం గా విధి నిర్వహణ లో అలసత్వం వహించిన ఇద్దరు శానిటరీ ఇన్స్పెక్టర్ లు ఇద్దరు జవాన్ లకు షోకాజ్ నోటీసు లు జారీ చేయాలని కమీషనర్ సిఎంహెచ్ఓను ఆదేశించారు. అనంతరం కమిషనర్ పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ను పరిశీలించి హాజరు వేసిన సిబ్బంది వారే అని నిర్ధారణ జరిపి గత రెండు రోజులుగా పారిశుధ్య సిబ్బంది నిర్వహించిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు హాజరు వేసిన సిబ్బంది ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారో ఆయా ప్రాంతాలకు వెళ్లి ప్రస్తుతం నిర్వహిస్తున్న పనులు ఏమిటని అడిగి తెలుసుకున్నారు. ముచ్చర్ల ప్రాంతంలో అర్బన్ మలేరియా సిబ్బంది నిర్వహించే రోజు వారి పనులను బయలజిస్ట్ ను అడిగి తెలుసుకున్న కమీషనర్ దోమల నివారణకు ఉపయోగించే పద్ధతులు ఏమని అడిగిన నేపధ్యం లో దీర్ఘ కాలం నిల్వ గల నీటిలో దోమ లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పనలో భాగం గా ఇళ్లలోని కూలర్లు టైర్లు కొబ్బరి చిప్పలలో నీరు నిల్వకుండా సూచనలు చేయడం జరుగుతుందని ఒకవేళ ఏదైనా పాజిటివ్ కేసు నమోదైతే సంబంధిత ప్రాంతంలో గ్యాంగ్ వర్క్ పనులు నిర్వహించి యుద్ధ ప్రాతిపాదికన లార్వాలను అరికట్టడం జరుగుతుందని దోమలు వృద్ధి చెందకుండా ఉండడానికి మలాథియాన్ ను స్ప్రే చేస్తామని ఫ్యాగింగ్ చర్యలు చేపట్టి దోమలు వృద్ధి చెందకుండా తెలియజేశారు. ఇంజనీరింగ్ అధికారులు రోడ్ల పైన గుంతలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించిన క్రమం లో సిబ్బంది షిఫ్ట్ ల వారిగా విధులు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.నీరు ఎలా శుద్ధీకరణ జరుగుతుంది అనే అంశాన్ని ఇన్చార్జి ఎస్ ఈ ని అడిగి తెలుసుకున్న కమీషనర్ వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ రాజయ్య సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ బయలజీస్ట్ మాధవ రెడ్డి సిటీ ప్లానర్ వెంకన్న డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఏఈలు దొడ్డి పాటి హరికుమార్ రాగి శ్రీకాంత్ సానిటరీ ఇన్స్పెక్టర్లు స్రవంతి భాషా నాయక్ హెల్త్ అసిస్టెంట్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు



కరీంనగర్ బ్యూరో, జులై 27 (జనం సాక్షి) : నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆషాడ మాస బోనోత్సవాల్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ టి.యస్.వి. రమణ అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేశాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు చప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ప్రేక్షకులని మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు అమ్మవారి స్తోత్రాన్ని ఆలపించి, ఆషాడమాస బోనాల చరిత్ర , విశిష్టత ను గురించి విద్యార్థులకు చక్కగా తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్ళే విధానం పట్ల ఆనందం వెల్లుబుచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయు లకు, తల్లిదండ్రులకు, శ్రేయోభిలా షులకు పాఠశాల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, రమణ, వి. యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రోగ్రామ్ హెడ్ గోపీ కృష్ణ, సమన్వయకర్తలు భవాని, సరిత, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బడికి వెళ్లాలంటే తిప్పలే

బోథ్, జూలై 27(జనంసాక్షి) : మండలంలోని కనుగుట్ట గ్రామంలో గల మండల ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు వెళ్లే రోడ్డు చిత్తడిగా మారింది. కురుస్తున్న వర్షాలతో ఆ రోడ్డు నడవడానికి సైతం పనికిరాకుండా పోతోంది. ఆ రోడ్డు బురదలో నుంచి విద్యార్థులు పాఠశాలకు వెళ్లి వస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆ రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## బోనమెత్తిన చిన్నారులు

- పోతురాజు విన్యాసాలు




బోథ్, జూలై 27 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో మరియు సొనల వివేకానంద పాఠశాలల్లో భోనాల పండుగను శనివారం వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులు వేసిన అమ్మవారి, పోతురాజు వేషధారణలు అందరినీ ఆకట్టకుంటున్నాయి. బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ అషాడం లో జరిగే బోనాల ఉత్సవాలు పూర్వకాలంలో వర్షాకాలం ఆరంభంలో వచ్చే కలరా వచ్చే కలరా,అతిసారం తదితర వ్యాధుల ప్రబలన పడకుండా వేపాకు,పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించే సంప్రదాయం ఉంది అని తెలిపారు. పాఠశాలలో ఇలాంటి పండుగలు జరపడంతో పిల్లలకు విద్యార్థులకు మన సాంస్కృతి సాంప్ర దాయాలను తెలియజేసే వాళ్ళము అవుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల యజమాన్యాలు పురుషోత్తం రెడ్డి, కృష్ణ చైతన్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి



చెన్నారావుపేట, జూలై 27 (జనంసాక్షి) : మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజిరెడ్డి (50) అనే రైతు విద్యుత్ షాక్ తో మృతి.. తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ మోటర్ నడవకపోవడంతో విద్యుత్ తీగలను సరి చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

# టాప్‌లో రాహుల్ ఆరో స్థానంలో మోడీ



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223


*కాంగ్రెస్ నేత పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాపులారిటీ రోజురోజుకు జనంలో పెరిగిపోతున్నది. ఆయన దేశంలోనే నంబర్ వన్ డౌన్ టూ ఎర్త్ నేత అయిపోయారు. మొన్న ఒక కేసులో కోర్ట్‌కు వెళ్లి వస్తూ ఒక చెప్పులు కుట్టే సామాన్యుడి టేలా వద్ద ఆగి ఆయన టేలలో కూర్చుని చెప్పు కుట్టే ప్రయత్నం చేసాడు రాహుల్. అతని కష్టం అడిగి తెలుసుకున్నాడు. ఇలా రాహుల్ గత ఐదు ఏండ్లుగా ప్రతీ కష్ట జీవిని కలిసి, బాధితులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు ఓదార్చడం చేస్తున్నారు.*

జనంసాక్షి

రాహుల్ మీద కేసుల మీద కేసులు, పిర్యాదులు ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలవి షరా మాములు అయిపోయాయి. గత పార్లమెంట్‌లో ఒక కేసు వల్ల ఆయన పార్లమెంట్ సభ్యత్వం, ఇల్లు కూడ కోల్పోవలసి వచ్చింది. సుప్రీం కోర్ట్ ఆదేశం మేరకు మళ్ళీ ఆయన ఎంపీ పదవి వచ్చింది. పార్లమెంట్‌కు కూడ వెళ్లారు. చాలా కేసులలో రాహుల్ కోర్ట్‌లకు ఇంకా వెళుతు వస్తు ఉంటారు. తాను ఎవరికి భయపడేది లేదని, తనని ఎవరు కూడ భయపెట్టలేరని రాహుల్ పేర్కొంటూ ఉంటారు. ఇదే సందేశంను క్యాడర్ కు కూడ ఇస్తూ ఉంటారు. రాహుల్ గాంధీకి యూట్యూబ్ ఛానల్ ఉంది, పీఎం నరేంద్ర మోడీకి కూడా యూట్యూబ్ ఛానల్ ఉన్నది. ప్రతి వారం వీటి వ్యూవర్స్ రిపోర్ట్‌ను ప్రాజెక్ట్ చేస్తూ ఉంటారు.

**రాహుల్ వ్యూవర్స్ 50 మిలయన్లకుపై మాటే..**

ఇందులో రాహుల్ గాంధీ ఛానల్ వ్యూవర్స్ 50.8 మిలయన్స్ ఉంటే, 31 శాతం వ్యూస్ షేర్ ఉన్నది, అదే పీఎం మోడీ వ్యూవర్స్ 15.3 మిలయన్స్ ఉంటే షేరింగ్ తొమ్మిది శాతం ఉంది. కాంగ్రెస్ పార్టీ 27.6 మిలయన్స్, షేరింగ్ 17 శాతం షేరింగ్ ఉంది. బీజేపీ 13.9 మిలయన్స్ ఉంటే, షేరింగ్ 8 శాతం ఉన్నది. ఇందులో యూపీ కాంగ్రెస్ వ్యూవర్స్ 8.6 మిలయన్స్ ఉంటే, ఇందులో షేరింగ్ 5 శాతం ఉన్నది. ఆమ్ ఆద్మీ పార్టీ ఛానల్ వ్యూవర్స్ 28.6 మిలయన్స్ ఉంటే షేరింగ్ 18 శాతం ఉన్నది. ఇండియన్ యూత్ కాంగ్రెస్ వ్యూవర్స్ 7.8 శాతం ఉంటే, షేరింగ్ 5 శాతం ఉంది. నితిన్ గడ్కరి వ్యూవర్స్ 4.5 మిలయన్స్ ఉంటే, షేరింగ్ 3 శాతం ఉంది. ఇలా మరికొంత టాప్ టెన్ పొలిటికల్ యూట్యూబ్ ల మొత్తం లెక్క చూస్తే వ్యూవర్స్ 163.4



Political Parties & Leaders YouTube Channel Weekly Stats – Week 15
View count and share for all videos uploaded from 6 Apr – 12 Apr

| Rank | Channel | #Views (Million) | #Views Share |
|---|---|---|---|
| 1 | Rahul Gandhi | 50.8 | 31% |
| 2 | Aam Aadmi Party | 28.6 | 18% |
| 3 | Indian National Congress | 27.6 | 17% |
| 4 | Narendra Modi | 15.3 | 9% |
| 5 | Bharatiya Janata Party | 13.9 | 8% |
| 6 | Uttar Pradesh Congress | 8.6 | 5% |
| 7 | Indian Youth Congress | 7.8 | 5% |
| 8 | Nitin Gadkari | 4.5 | 3% |
| 9 | Aam Aadmi Party Delhi | 3.7 | 2% |
| 10 | Annamalai4Thamarai | 2.6 | 2% |
| | Total | 163.4 | 100% |

Note: View count as of April 18 for all videos uploaded between 6 Apr – 12 Apr
Top 10 channels from master list of over 30 channel shown above

మిలయన్ ల వ్యూవర్స్, వంద శాతం షేరింగ్ ఉన్నది. టాప్ 10 లో నెంబర్ వన్ స్థానంలో రాహుల్ గాంధీ ఉన్నారు. పీఎం నరేంద్ర మోడీ గ్రాఫ్ దినదినం పడి పోతున్నది అనడానికి ఈ రిపోర్ట్ ఒక పక్క నిదర్శనం గా పేర్కొనవచ్చు! రాహుల్ గాంధీ ని గత పది ఏండ్లలో పీఎం నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టని మానసిక టార్చర్ లేదు, అంటే అతిషయోక్తి కాదు, హెరాల్డ్ కేసులో గంటల తరబడి విచారణ చేయడం, అబద్దాలు ట్రోల్ చేయడం, బద్నామ్ చేయడం, పప్పు అంటూ ప్రచారం చేయడం, చారిత్రత్మక భారత్ జోడో యాత్రను, భారత్ జోడో న్యాయ్ యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేయడం,



విదేశాలకు వెళ్లినా అక్కడ మాట్లాడని విషయాలను మాట్లాడరని, వక్రీకరించి ప్రచారం చేయడం, మొత్తంగా రాజకీయాలలో రాహుల్ గాంధీని అయిసులేటెడ్‌గా ప్రచారంలో పెట్టడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, పీఎం మోడీ, అమిత్ షా సహా ఒక టూల్ కిట్ బూని ప్రచారం చేసారు. చేస్తున్నారు.

**మోడీ మాటలు నీటి మూటలాయే**

మొన్నటి 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి అసలు సింగిల్ డిజిట్ సీట్లు కూడా రావని ప్రచారం చేసి బీజేపీ నేతలు, ముఖ్యంగా పీఎం మోడీ బోల్తా పడ్డారు. తమకు 400కు పైగా సీట్లు వస్తాయని, ప్రజలు పీఎం మోడీ గ్యారంటీని నమ్ముతున్నారని, ఓటర్లు తమ మనస్సుల్లో నిర్ణయించుకున్నారని, పీఎం మోడీ చెప్పారు. ఇండియా కూటమిని, కాంగ్రెస్ పార్టీని ఎంత బ్లేమ్ చేయాలో అంత చేసారు. హిందూ మహిళల తాళి బొట్లు లాక్కుంటారని, బర్రెలు తీసుకుంటాని, బంగారం తీసుకుపోతారని, బీజేపీ అభివృద్ధి, సంక్షేమం మీద వంద రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని, ఎలక్షన్ పూర్తి అయిన వెంటనే అమలు చేస్తామన్నారు. పీఎం మోడీ మాటలన్నీ నీటి మూటలని ఆచరణలో, మొన్నటి పలు రాష్ట్రాల పట్ల వివక్ష పూరిత బడ్జెట్‌లో తేలిపోయింది. ఈ ఐదు ఏండ్లు కూడ గత పది ఏండ్ల మాదిరి ఎన్డిఏ, బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ పాలన ఉండబోతుంది అని స్పష్టంగా కనిపిస్తున్నది. ఎక్కడ కూడా కొత్తదనం, సకల జన హితం కనిపించడం లేదు. బలంగా ఉన్న విపక్షం ఒత్తిళ్ళు, అటు పార్లమెంట్‌లో బయట కూడా విపక్ష ఎంపీలు పోరు బాట పట్టాల్సిందే. ప్రజల రుణం తీసుకోవాల్సిందే..!



# పీడిత జనం పోరుబిడ్డ తరిమెల



**వర్ధంతి సందర్భం**

మార్క్సిజం, కమ్యూనిజం, సిద్ధాంతాలను భారతదేశంలో అమలు పరచాలని ఆలోచనతో భారత జాతీయ స్వతంత్ర ఉద్యమంతో పాటు దేశంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు. భారతదేశంలోనే ప్రముఖ నాయకుడు. తన జీవితం మొత్తం ప్రజాస్వామ్యం సమానత్వం కోసం పోరాటం చేసిన మహనీయుడు. దేశ స్వతంత్ర పోరాట చరిత్రలో 1917 నుండి 1976 వరకు కమ్యూనిస్టు నాయకుడిగా చరిత్రలో తనదైన ముద్ర వేసిన వారిలో తరిమెల నాగిరెడ్డి ఒకరు. ఆయన భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థను రద్దుచేసి దున్నేవాడికే భూమి ఇవ్వాలి పేద ప్రజలకు భూమిని పంచేలా తన ఉద్యమాన్ని నడిపించారు. తరిమెల నాగిరెడ్డి ఉద్యమ జీవితం పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా కొనసాగింది. అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11న 1917న రైతు కుటుంబంలో జన్మించారు. తరిమెల నాగిరెడ్డి. చిన్నప్పటి నుండే ఆయన సామాజిక అన్యాయాలను చూసి కలత చెందేవారు. మద్రాస్ లయోలా కాలేజీలో విద్యానంతరం వారణాసి బెనారస్ విశ్వ విద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్న సమయంలో తరిమెల నాగిరెడ్డి కమలాదేవి చటోపాధ్యాయ జయప్రకాశ్ నారాయణ వంటి వారి ఆలోచనలకు ప్రభావితమై రష్యన్ కమ్యూనిస్టు సిద్ధాంతాలను భారత్ అమలు చేయాలని ఉద్యమించారు. 1940వ సంవత్సరంలో రెండో ప్రపంచ యుద్ధం ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం అనే పుస్తకాన్ని రాయడం వల్ల బ్రిటిష్ వారి ఆగ్రహానికి గురై జైలు శిక్ష అనుభవించాడు. 1941 నుంచి 46 వరకు జైలు జీవితం గడిపిన తరిముల నాగిరెడ్డి. 1947 స్వతంత్ర అనంతరం జైలు నుంచి విడుదలై దేశవ్యాప్తంగా సామాజిక న్యాయము జరగాలని పేద ప్రజలందరికీ భూ పంపిణీ జరగాలని తన సొంత తండ్రికి వ్యతిరేకంగా కూడా భూస్వామ్య ఉద్యమాన్ని నడిపించాడు. తన సొంత ఇంట్లోనే దోపిడీ వ్యవస్థ ఉందని ఈ వ్యవస్థను రూపుమాపటానికి గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు పోరాటం చేయాలనే ఆకాంక్షతో కమ్యూనిస్టు ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు.

**ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరి, తన జీవితాన్ని పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారు. 1948 సమయంలో హైదరాబాదులో నిజాం దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో తరిమెల నాగిరెడ్డి కీలక పాత్ర పోషించారు. నిజాం దొర పాలనలో రైతులు, గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారి పరిస్థితులను మెరుగుపరచడానికి ఆయన సాయుధ పోరాటాన్ని నడిపించారు.**

నాగిరెడ్డి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను సంఘటతను చేసి భూమి నీరు, ఇతర ప్రాథమిక హక్కుల కోసం పోరాటం చేశాడు. జమీందారుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆంధ్ర మరియు తెలంగాణ ప్రాంతల పోరాటంలో అత్యంత చైతన్యవంతంగా ఉద్యమంలోకి దిగిన నాయకుడు. జమీందారీ వ్యవస్థకు భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసినందుకుగాను తరిమెల నాగిరెడ్డి అనేకసార్లు అరెస్ట్ కాబడి జైలు శిక్ష అనుభవించినప్పటికీ తన పోరాట ప్రతిభను ఎక్కడ తగ్గించుకోలేదు. ఎల్లప్పుడు ప్రజల హితం కోసం పనిచేసిన ప్రజానాయకుడుగా గుర్తింపు పొంది సాహసోపేతమైన ఉద్యమాన్ని జీవితం చివరి దశ వరకు నడిపించిన వ్యక్తి తరముల నాగిరెడ్డి. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు స్వతంత్ర అనంతరం దేశంలో కమ్యూనిటీ వ్యాప్తికై పోరాటం చేశాడు. చిన్నప్పటినుండే సమాజంలోని అన్యాయాలను గమనించి విద్యార్థి దశలోనే కార్లు మార్క్స్ సిద్ధాంతాలకు ఆలోచనలతో ఆకర్షతుడై కమ్యూనిస్టు ఉద్యమంలోకి ప్రవేశించాడు. స్వాతంత్ర భారత దేశంలో భూ సంస్కరణలు కార్మిక ఉద్యమాలు వంటి పోరాటాలకు నాయకత్వం వహించాడు. 1952 సంవత్సరంలో మద్రాస్ శాసనసభ నుంచి సిపిఐ పార్టీ నుంచి పోటీ చేసి తన బావగారైన కాంగ్రెస్ అభ్యర్థి నీలం సంజీవరెడ్డిపై ఘన విజయం సాధించారు. 1957వ సంవత్సరంలో అనంతపురం లోక్‌సభ అభ్యర్థిగా ఎన్నికై పార్లమెంటులో తనదైన శైలిలో ఉద్యమ ప్రభావాన్ని కమ్యూనిజ ప్రభావాన్ని చూపించారు. 1967 పుట్లూరు నియోజకవర్గం నుంచి సిపిఐఎం పార్టీ నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 1969 శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీని స్థాపించారు. ఆ కాలంలో దేశంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ప్రశ్నిస్తూ దేశం పెట్టుబడిదారీ వ్యవస్థకు తాకట్టు పెట్టబడిందని తాకట్టులో భారతదేశం అనే పుస్తకాన్ని రచించి. భారతదేశ ఆర్థిక వ్యవస్థ దోపిడీ గురించి క్షుణ్ణంగా వివరించారు. ఆ తర్వాత అనేక సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపిన తరిమెల నాగిరెడ్డి 1976 జూలై 28 తాను మరణించేంత వరకు ఉద్యమాలలోనే ఉద్యమాలతోనే తన జీవితాన్ని పూర్తిస్థాయిలో గడిపిన నిజమైన బలమైన కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు తరిమెల నాగిరెడ్డి.

జనంసాక్షి



పూసపాటి వేదాద్రి
కవి సాహితీ విశ్లేషకులు
9912197694

# స్థానిక సంస్థల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

జనంసాక్షి

మనుసు ఉంటే మార్గం ఉంటుంది. కులగణనకు నెలల కొద్దీ సమయం పట్టదు.టి.ఆర్.ఎస్ సమగ్ర కుటుంబ సర్వేను ఒక్కరోజులో పూర్తి చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత రిజర్వేషన్‌లను అనుసరిస్తాం ఒక్కమాట,సర్వే పూర్తి చేస్తాం. ఆతర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తాం. ఎన్నికల ముందు బి.సిడిక్లరేషన్, ఎస్.సి, మైనారిటీ డిక్లరేషన్‌లు ప్రకటించింది. తమిళనాడుగా ఇక్కడ కూడా రిజర్వేషన్ అనుసరించాలి జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే అధిక శాతం ఉన్న ప్రజలకు రాజ్యాధికారం లో భాగస్వామ్యం చేయవచ్చు. అందుకు ప్రభుత్వం తక్షణం కుల గణను పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించాలి.మహిళలకు 33 శాతంతో పాటు వారి కుల జనాభా ప్రకారం మరిన్ని సీట్లు పెంచాలి. ముగ్గురు పిల్లల నిబంధనను కూడా సవరించాలి. హేతువాద దృక్పథం కొంత నష్టం అయితే ఉంటుంది. ఇప్పటికే భారత దేశంలో కుల గజ్జి విపరీతంగా పెరిగిపోయింది. తమ కుల అస్తిత్వం కోసం ఎన్నికైన ప్రతినిధులు పనిచేస్తే ఇబ్బంది.పార్టీలు సీట్లను నియోజకవర్గంలో కులం ఓట్లతో సీట్లు కేటాయిస్తు న్నాయి. ఇప్పటికే ఆంధ్ర లో కమ్మ,కాపు,రెడ్డి వర్గాలుగా సమాజం చీలిపోయింది. ఆర్థిక అసమానతలు తొలిగి, అందరికి విద్య, ఆరోగ్యం కల్పించబడి హక్కులు రక్షించుకునే చైతన్యంతో కూడిన పౌర సమాజం రావాలి. కుల గణనే ఒక్కటే పరిష్కారం కాదు. ఇది రాజకీయ ప్రతినిత్యం పెంచే సాధనం.

ఉమాశేషారావు వైద్య
లెక్చరర్ ఇన్ పొలిటికల్ సైన్స్
9440408080



# అబ్దుల్ కలాం దేశానికి మీరు చేసిన సేవలకు సలాం

*కలాం అంటే కేవలం పేరు కాదు, అది ఒక ఆదర్శం, ఒక స్ఫూర్తి, ఒక విజ్ఞానం, ఒక శాస్త్రం, ఒక ప్రయోగం, ఒక విశ్వం. భారతదేశం యొక్క మిస్సైల్ మ్యాన్. తమిళనాడులోని రామేశ్వరం అనే చిన్న పట్టణంలో జన్మించిన అబ్దుల్ కలాం తన తల్లిదండ్రుల కష్టాలను చూసి చిన్నప్పటి నుండే చదువుపై మక్కువ పెంచుకున్నారు. తన చిన్ననాటి కలలను నిజం చేసుకోవడానికి ఎంతో కష్టపడి చదివారు తన అధ్యయనంతో పాటు తన సమాజసేవకు కూడా ప్రాధాన్యతనిచ్చారు.*



జనంసాక్షి

విజ్ఞాన వెలుగులు వెల్లివిరిసిన విశ్వకర్మ అబ్దుల్ కలాం. సామాన్యుడి నుండి శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా దేశాన్ని పాలించిన మహనీయుడు మన కలాం. రామేశ్వరం నుండి రాజభవనానికి ప్రయాణం ఎన్నో అడ్డంకులు మరెన్నో అవరోధాలు ఎదు ర్కొంటూ కలాం క్షిపణులతో ఆకాశాన్ని చీల్చి, భారతదేశ శాస్త్ర సాంకేతికతను ప్రపంచం గర్వించే స్థాయికి తీసుకెళ్లిన మహనీయుడు. శాస్త్ర విజ్ఞానాన్ని ప్రచారం చేస్తూ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచి, దేశాభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పట్టా పొందారు. ఆ తరువాత భారతదేశపు రక్షణ పరిశోధనా అభివృద్ధి సంస్థలు చేరిన తను దేశాని శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. భారతీయ అంతరిక్ష పరిశోధనసంస్థలో పనిచేసే భారతదేశం అంతరిక్ష కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించారు. 1998లో భారతదేశం నిర్వహించిన పోఖ్రాన్–అణు పరీక్షలలో కీలక పాత్ర పోషించారు. 2002 – 2007 వరకు 11వ రాష్ట్రపతిగా నియమితులై ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి నిజాయితీతో, నిబద్ధతతో, ప్రజల హృదయాలను గెలుచుకు న్నారు. ప్రజా రాష్ట్రపతిగా కలాం తన పదవీ కాలంలో ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండే ప్రయత్నం చేశారు. విద్యార్థులు యువతతో ఎక్కువ సమయం గడిపి వారిలో స్ఫూర్తిని నింపారు. విద్యారంగంపై దృష్టి పెట్టి విద్యార్థు లకు శాస్త్రయ దృక్పథం పెంపొందించడానికి ఎల్లవేళలా ప్రయత్నం చేశారు. విద్యా సంస్థలను సందర్శించి విద్యార్థులతో ముచ్చ టిస్తూ దేశ అభివృద్ధికి యువత యొక్క స్ఫూర్తిని తెలియజేశారు. కలాం ప్రసంగాల ద్వారా యువతను దేశ సేవకు ప్రోత్సహిం చేవారు వారి భవిష్యత్తు దేశం అని నమ్మి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. రాష్ట్ర పతిగా కలం చేసిన సేవలు మరువలేనివి. దేశానికి గర్వకారణమైన అబ్దుల్ కలాంకి అనేక అవార్డులు పురస్కారాలు అంది వచ్చాయి. మిస్సైల్స్ మెన్‌గా, శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా మాత్రమే కాకుండా అనేక పురస్కారాలను అందుకున్న గొప్ప వ్యక్తి.

# దేశానికే ఆదర్శం తెలంగాణ బడ్జెట్

*ప్రతి కుటుంబ సంక్షేమం, ప్రతి కంటిలో వెలుగు అక్షర సత్యమనే ఎనిమిది నెలల్లో సీఎం రేవంత్ ప్రభుత్వ ప్రజాపాలనా తీరు ఈసారి ఆర్థిక బడ్జెట్‌తో స్పష్టమైంది. శాసనసభలో పూర్తి స్థాయి పద్దును రేవంత్ దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లుబట్టి విక్రమార్క రూ.2,91,159 కోట్లతో తెలంగాణ బడ్జెట్ ప్రవేశపెట్టినారు.*




జనంసాక్షి

ఇప్పటికే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళల ఆర్థికపుష్టి కోసం, వ్యవసాయం కోసం వేల కోట్లు వెచ్చిస్తూ ముందుకు సాగుతుంది. వరుసగా అనావృష్టి పరిస్థితులు, ఆ తర్వాత గిట్టుబాటులేని ధరలతో రైతుకు పంట దిగుబడిలో నికర లాభాలు ఉండటం లేదు. దీనికి తోడు చిన్నా, భిన్నమైన అన్న దాతల వెతలు,అప్పుల భాదలు ఎక్కువ. అన్న దాతల అప్పులు, ఆస్తుల నిష్పత్తిలో అంతగా అంతరం లేకపోవడం వాళ్ళ దిగుబడులు తగ్గినా, ఖర్చులు పెరిగినా, పంట కోల్పోయినా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గతంలో పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. కేసీఆర్ ప్రభుత్వం రైతు భీమా, పెట్టుబడి సాయం కోసం ఏటా ఎకరాకు 10వేలు అందించినా విపత్తుల తాకిడితో పంటల భీమా లేకపోవడం వల్ల నష్టపోయి ఆత్మహత్యల బాట పట్టినారు. రేవంత్ ప్రభుత్వం అందించిన రైతు రుణమాఫీ మాదిరిగానే, 6గ్యారెంటీలలో అర్హతగల వారికి 'రైతు భరోసా' అదనంగా ఎకరాకు ఐదు వేలు అమలుచేసి ఆదర్శంగా నిలుస్తారనే ఆశలు అన్నదాతల్లో పెరిగినాయి. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచేందుకు స్వర్ణయుగంగా తీర్చిదిద్దుతామని భరోసా కల్పించడం, అన్నదాతలల్లో హర్షతిరేకాలు వ్యక్తం అవుతు న్నాయి. రేవంత్ పాలనలో హరితవిప్లవానికి బాటలు వేస్తాయంటే అతిశయోక్తి కాదు.

దశాబ్దకాలంగా దేశంలో నిరాదరణకు గురైన అన్నదాతను ఆదుకునేందుకు శాస్త్రీయ, ఆర్థిక, ప్రణాళికాబద్ధ, విధానపర నిర్ణయాలకు తెలంగాణ బడ్జెట్ ఆదర్శంగా నిలిచింది. వ్యవసాయ అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో సాగు పద్దుకు 72.659 కోట్ల రూపాయలు కేటాయించిన తీరు చూస్తుంటే రైతన్న రాజును చేయాలనే ఆకాంక్ష బలంగా కన్పించింది. 2024–25 బడ్జెట్ లో రైతు సంక్షేమం, రైతును రాజు చేయాలనే సంకల్పానికి ప్రాధాన్యత ఇచ్చింది.రాష్ట్రంలో 70శాతం ప్రజలకు వ్యవసాయమే జీవనా దారం. అందులో సన్న,చిన్నకారు రైతులే సింహభాగం. ఉమ్మడి రాష్ట్రంలో దగాపడ్డ నీటివనరులు, కేసీఆర్ ప్రభుత్వంలో చక్కదిద్దే ప్రయత్నం జరిగినట్టు కన్పించినా కాళేశ్వరం, మేడిగడ్డ ప్రభుత్వానికి అపవాదు తెచ్చిపెట్టింది. తెలంగాణ రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఎన్నికల ముందు వాగ్దానం చేసినట్టుగానే ఎనిమిది నెలల ప్రజాపాలనాలో రైతు ఎజెండాగా పథకాలు, ప్రణాళికల రూపకల్పన జరిగింది. అందుకు అనుగుణంగా నేటి బడ్జెట్‌లో ఆర్థిక కేటాయింపులు జరుగడం ముదావహం. ఏకకాలంలో రైతు రుణమాఫీ కోసం 31వేల కోట్లు ప్రతిపాదించింది. రైతులను అప్పుల బారినుంచి కాపాడాలనే ఉద్దేశంతో రైతు న్యాయ్ లో భాగంగా రుణమాఫీ చేసి దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్‌గా నిలిచింది.రైతన్నలను రుణ విముక్తి చేసింది. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన మాదిరిగా అన్నదాతల ఆర్థిక ప్రయోజనం కోసం 33రకాల వడ్లకు బోనస్ గా 500లు చెల్లిస్తున్నది.కనీస మద్దతు ధర విషయంలో రాష్ట్ర,కేంద్ర పథకాల ప్రయోజనాలు రైతులకు చేరడం లేదనేది అందరికీ తెలిసిన సత్యమే.

వ్యవసాయం లాభసాటిగా మారితే గ్రామీణరంగ స్వరూపమే మారిపోతుందనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అనుబంధ రంగాలపైనా, పారిశ్రామికీకరణ, ఉపాధిపై దృష్టి సారించింది.రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నిర్మాణాత్మక మార్పులు దేశానికి మార్గదర్శిగా ఉండేవిధంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేస్తున్నది.దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం సంక్షోభంలో పడి రైతులు గగ్గోలు పెడుతున్న దశలో, తెలంగాణ ప్రభుత్వం మాత్రం వ్యవసా యాన్ని ఆధునిక పద్ధతుల్లో లాభసాటిగా సాగించడానికి కావాల్సిన నిర్మాణాన్ని సిద్ధం చేస్తున్నది. ఇందుకు మౌలిక వసతులకు, సంస్థాగత నిర్మాణాలను రూపొందిస్తున్నది.ఈ బడ్జెట్‌లో సమస్త సామాజిక వర్గాల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షిస్తూ మెజార్టీ నిధులు కేటాయించడం ప్రభుత్వ సమసమాజ న్యాయస్ఫూర్తికి, మహోన్నత లక్ష్యాలకు, మానవీయ విలువలకు నిలువెత్తు తార్కాణం. బడ్జెట్ అంటే జీవంలేని అంకెలు,సారంలేని గణాంకాలు కాదు. చిట్టాపద్దుల పట్టిక కాదు, బడ్జెట్ అంటే తెలంగాణ ప్రజల ఆకాంక్ష. వారి కళ్ళలో తొణికిసలాడుతున్నఒక నిరాశ, గంపెడు ఆశలను ,బడుగుల ఆకాంక్షలను నిజంచేసే నిర్మాణాత్మకమైన ప్రణాళిక,చిత్తశుద్ధి స్పష్టం చేస్తున్నది. ఉదాహరణకు బీసీ సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 6229 కోట్లు కేటాయింపులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 9200వేల కోట్ల రూపాయలు కేటాయించి దార్శనికతను చాటుకుంది. రేవంత్ సామాజిక న్యాయ ప్రజాపాలనా తీరును స్పష్టం చేస్తున్నది. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో గుండు సున్న పెట్టిన కేంద్రంపై మాట్లాడకుండా రైతులను ఆకర్షించాడనికి ప్రతిపక్ష నేత కేసీఆర్ ఒంటికాలుమీద లేవడం తెలంగాణ సమాజం జీర్ణించుకోవడం లేదు.



డాక్టర్ సంగని మల్లేశ్వర్
విభాగాధిపతి, జర్నలిజం శాఖ,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్,
సెల్ : 9866255355

# బోనాల పండుగకు పటిష్ట భద్రత: సిపి



**మల్కాజిగిరి,జూలై 27 (జనంసాక్షి)**

బోనాల పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ప్రజల సహకారంతో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అధికారులను ఆదేశించారు. సున్నితమైన ప్రాంతాలలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతమైన సిబ్బందిని బందోబస్తులో ఉంచాలని సూచించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక వేడుకల వంటి కార్యక్రమాల బందోబస్తు సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్ సిబ్బంది ప్రతి గల్లీలో తిరగాలని, సీసీ కెమెరాలలో నిఘా ఉంచాలని సూచించారు. అన్ని ప్రముఖ దేవాలయ ప్రాంగణాల్లో వాహనాల నంబర్ ప్లేట్లు, పత్రాల తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రదేశాల్లో బాంబు తనిఖీ బృందాల ద్వారా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మత కల్లోలాలు రెచ్చగొట్టే పాత నేరస్తుల మీద నిఘా వేసి ఉంచాలని,వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## బింగో లెస్ పాకెట్స్‌లో ఫంగస్

### బెంబేలెత్తి పోయిన కొనుగోలుదారుడు



**శామీర్ పేట్ జూలై 27 (జనంసాక్షి):**

మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని గిరీష కిరాణా జనరల్ స్టోర్ దుకాణ సముదాయంలో నగరానికి చెందిన ఓ కొనుగోలుదారుడు ప్రతిరోజు అక్కడనే కిరణ సముదాయాలు కొనుగోలు చేస్తాడు. రోజు మాదిరిగా కొనుగోలుదారుడు తన పిల్లలకు తినడానికి బింగో లేస్ ప్యాకెట్స్ తీసుకున్నాడు. ఇంటికి వెళ్లి చూసేసరికి ప్యాకెట్స్‌లో ఫంగస్ బూజు రావడంతో ఒక్కసారిగా అ వాక్ అయ్యాడు. కొను గోలుదారుడు మూడు చింతలపల్లి మండల తాసిల్దార్‌కు ఫిర్యాదు చేయగా, డిప్యూటీ తహసిల్దార్ నాగజ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవసాగర్ కలిసి శిరీష కిరణ దుకాణ సముదాయాన్ని తనిఖీలు చేశారు. బింగోలేస్ ప్యాకెట్లను సీజ్ చేశారు.అలాగే ఫుడ్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేశారు.

# తీరనున్న గర్భిణుల కష్టాలు




- ప్రభుత్వాసుపత్రికి ప్రసూతి వైద్యుల నియామకం
- రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కొత్తగా ముగ్గురు గైనకాలజిస్టులు
- 12 మంది వైద్య సిబ్బంది నియామకం

**నాలుగు రోజుల క్రితమే జనంసాక్షి కథనాలు**




**హైదరాబాద్ జూలై 27 (జనంసాక్షి)**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్యూనిటీ ప్రభుత్వసుపత్రిలో సరైన వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలకు సరిపడా గైనకాలజిస్ట్ వైద్యులు లేకపోవడంతో చాలాకాలంగా గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్యకాలంలో చూస్తే వందలాది మంది గర్భిణీ స్త్రీలకు ఒక్కరే గైనకాలజిస్టులు ఉండి విధులు నిర్వహించిన దుస్థితి షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో నెలకొంది. ఈ దృశ్యాలను జనంసాక్షి వందలాది మంది గర్భిణీలు ఒక్కరే గైనకాలజిస్ట్ అంటూ కథనాలను ప్రచురించింది. ఇక సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడంతో రోగులు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడ్డారు. ఇదే క్రమంలో బదిలీలో భాగంగా ఈ కమ్యూనిటీ ఆసుపత్రికి మొత్తం 15 మంది వైద్య సిబ్బంది నియామకమయ్యా రు. ఇందులో ముగ్గురు గైనకాలజిస్టలతో పాటు 12 మంది వైద్య సిబ్బంది నియామకం అయ్యారు. మొత్తం నలుగురు గైనకాలజిస్ట్ వైద్యులు విధులు నిర్వహించనున్నారు. దీంతో కొంత మేరకు గర్భిణీ స్త్రీల కష్టాలు తీరనున్నాయి. పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని కూడా నియమించాలని రోగులు ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి శాఖలో ఈ ఆఫీస్‌తోనే కార్యకలాపాలు

### జిల్లా రెవెన్యూ అధికారి సంగీత



**ఇబ్రహీంపట్నం, జులై 27(జనం సాక్షి)**

ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత జిల్లా అధికారులకు సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈ-ఆఫీసు నిర్వహణపై జిల్లా అధికారులకు, సిబ్బందికి యన్ఐసి సెంటర్ నుండి వర్చువల్‌గా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొన్నారు. జిల్లా అధికారులందరూ ఫైళ్లన్ని ఈ-ఆఫీస్ ద్వారా పంపే విధంగా చర్యలు చేపట్టడానికి రాష్ట్ర యన్ఐసి సెంటర్ నుండి జిల్లా అధికారులకు, శాఖల అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ద్వారా అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అధికారులందరూ ఏర్పరుచుకోవాలన్నారు. రాబోయే రోజులన్నీ సాంకేతిక పరిజ్ఞానం పైనే ఆధారపడి ఉంటాయని అందువలన ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ శశాంక గారు ఆదేశించారని గుర్తు చేశారు. శాఖల వారిగా లాగిన్స్ పెండింగులో లేకుండా త్వరతగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తు చర్యలు చేపడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, మత్సశాఖ, పంచాయతీ శాఖ, ఉద్యానవన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మైనారిటీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, పంచాయత్ రాజ్, మెప్మా మొదలైన శాఖల్లలో బల్క్ ఇమెయిల్ ఐడీలను క్రియేట్ చేసుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటి వరకు ఐడీలు క్రియేట్ కానీ ఎడల త్వరతగతిన ఏర్పాటు చేసుకోని కావాల్సిన సాంకేతిక పరిజ్ఞాణంలో అధికారులందరూ ట్రైనింగ్ తీసుకోవాలని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ట్రైనింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్



**తాండూరు జులై 27(జనంసాక్షి)**

వార్డలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణం 24వ వార్డు పాండురంగ కాలనీ మరియు మల్రెడ్డిపల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులుగా ఉన్న డ్రైన్ మరియు కల్వట్ నిర్మాణాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు వార్డులలో తిరిగి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జాగ్రత్తలు వహిస్తూ డ్రైనేజీ మరియు కాలువల్ల పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిష్కరిస్తున్నా మని తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ఉన్నటువంటి నీటి సమస్యను తీర్చినందుకు వార్డు ప్రజలు మరియు కౌన్సిలర్ కలిసి చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాహు శ్రీలత బాలప్ప ప్రభాకర్ గౌడ్ ,భీమం, మున్సిపల్ కమిషనర్, ఎఈ సంతోష్ కాలనీవాసులు పాల్గొన్నారు.




## సారు మైదానాన్ని కాపాడండి

### యువజన సంఘ సభ్యులు

**దోమ జులై 27(జనం సాక్షి)**

దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో ఉన్నటువంటి స్కూల్ మైదానం ఇంతకుముందు పెద్దగా ఉండటంవల్ల అందరూ ఆ మైదానంలో పోలీస్ కానిస్టేబుల్ మరియు ఆర్మీ ఈవెంట్స్ కు సంబంధించిన హైజెంపు ,లాంగ్ జంపు, మరియు రన్నింగ్, ప్రాక్టీస్ చేసుకుని మన గ్రామం నుంచి చాలామంది యువత పోలీస్ మరియు ఆర్మీ ఉద్యోగాలు సాధించారు. ఇప్పుడు ఆ మైదానంలో కొత్తగా మొక్కలు నాటడం వల్ల చిన్నగా అవుతుంది. ఎలాంటి ఈవెంట్స్ ప్రాక్టీస్కు అందుబాటులో లేకుండా పోతుంది. ఈ కారణంగా మన గ్రామంలో చాలా మంది యువత పోలీస్, ఆర్మీ ఉద్యోగాలు సాధించడం కష్టం అవుతుంది. కావున కొత్తగా మొక్కలు నాటకుండా అలాంటి మొక్కలని వేరే ప్రదేశం చూపిస్తే గ్రామంలోని యువత ఆ ప్రదేశంలో కొత్త మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా భాగస్వామ్యం అవుతామని పాఠశాల ప్రధానోపాధ్యాయులకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, మహిళ అభివృద్ధి తోనే దేశ పురోగతి సాధిస్తుందని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శనివారం సింగారం చౌరస్తాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో నిర్వహించిన జిల్లా మహిళా సమాఖ్య ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కు మహిళా సమాఖ్య సభ్యులు పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ జ్యోతిని వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశంలో ముందుగా మహిళా సమాఖ్యకు సంబంధించిన పరిచయ కార్యక్రమం జరిగింది. తర్వాత సమావేశంలోని ఎజెండా అంశాలైన సమాఖ్య పనితీరు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి తదితర వాటి గురించి సమాఖ్య కార్యదర్శి నివేదిక చదివి వినిపించారు.సమాఖ్య తరపున చేపట్టిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..మహిళల అభివృద్ధి తోనే దేశం పురోగతి వైపు ప్రయాణిస్తుందని,మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొందెలెగా నూతన టెక్నాలజీ తో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విధంగా వారికి శిక్షణ ఇప్పించాలని అధికారులకు సూచించారు. సంఘాల నెలవారి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని చర్చలు అర్థవంతంగా జరగాలని అన్నీ అంశాలను ప్రతి సభ్యురాలికి చెరవేయవలేనని ఆదేశించారు. మహిళ ఎంటర్ ప్రైజెస్ సంబందించి మహిళలు ఏ విధంగా వ్యాపారాలు నిర్వహిస్తునారని లబ్ధిదారుల నుంచి వివరాలను తెలుసుకొని వారిని సభ ముఖంగా అభినందించి మిగత వారికి మార్గదర్శకం కావలెనని సూచించారు. అదే విదంగా సిబ్బంది ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యాలకంటే ఎక్కువగా ప్రయత్నం చేసి మహిళలకు ఇతోదికంగా తోడ్పాటు అందించాలని ఆదేశించారు. మహిళా శక్తికి సంబంధించి అన్ని కార్యక్రమాలను కూడా సమగ్రమైన సమాచారాన్ని గ్రామీణ స్థాయి వరకు సమాచారం ఇచ్చి ఎంసిపిలు తయారు చేసుకొని పారదర్శకంగా అమలు జరిగేలా సిబ్బంది అందరూ పని చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాలలో మహిళా శక్తి కాంటీన్ ను ఏర్పాటు చేశారని, ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సమాఖ్య సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమానరుల డిఆర్డిఓ రాజేశ్వరి, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, డీపీఎంలు, ఏపీఎంలు, జిల్లాలోని అన్ని మండలాల మహిళ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## మనవాళి మనుగడకు మొక్కలు జీవనాధారం

- మొక్కధారనే కాలుష్యం నిర్మూలన
- 20వ వార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్

**తాండూరు జులై 27(జనంసాక్షి)**

మనవాళి మనగడకు మొక్కలు జీవనాధరమని 20వ వార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని గాంధీనగర్ 20వ వార్డ్‌లోని ప్రాథమిక పాఠశాలలో శిక్ష సప్త అనే కార్యక్రమంలో భాగంగా హరితహరం నిర్వహిస్తూ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి ఓక్కరు మొక్కలను నాటాలని విద్యార్థులకు కూడా ఇంట్లో అందరూ కనీసం ఒక్క మొక్క నైనా నాటాలని మొక్కల నాటడం వల్ల మనం గ్లోబల్ వార్మింగ్ తగ్గించి వాతావరణం కాలుష్యం లేకుండా కాపాడడమే కాకుండా మన ఆరోగ్యాన్ని కూడా మనం కాపాడుకునే వాళ్ళం అవుతామన్నారు. సరైన సమయాల్లో వర్షాలు పడుతూమన వాతావరణాన్ని కాలుష్యరైతంగా చేయడంలో ముఖ్యమైన పాత్ర చెట్లదని వివరించారు. మనకు కావాల్సిన ప్రాణవాయువైన ఆక్సిజన్ నే పొందడమే కాకుండా నీడను, పండ్లను పూలను, ఇలా అనేక రకాలుగా కూడా మనము మొక్కల ద్వారా పొందుతున్నామని పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ మాధవి, సరిత, జగదీశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో ఎంఐఎంని బలోపేతం చేయాలి

- దేశంలో ముస్లింలపై దాడులను అరికట్టాలి
- హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



**కొడంగల్ జూలై 27 (జనం సాక్షి):**

పట్టణంలోని రెడ్డి గార్డెన్ లో నిర్వహించిన ఎంఐఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో హైద్రాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి ఈసందర్భంగా కొడంగల్ నియోజకవర్గ ఎంఐఎం తాలూకా అధ్యక్షుడు ఎస్బి గుల్షన్ పూలమాల శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ కార్యక్రమలు పార్టీ బలోపేతంపై ఎంపీ చర్చించారు. అదేవిధంగా ఇండియాలో ముస్లింలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు. బీజేపీ పార్టీ ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా యూపీ లాంటి రాష్ట్రల్లో ముస్లింలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఇటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు ఎన్ని మారిన ముస్లింలపై ప్రతియేటా దాడులు జరుగుతూనే ఉన్నాయని ప్రజాస్వామ్యం అసలు ఉందా అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం సీనియర్ నాయకులు అప్సర్ ఖాన్, అబ్దుల్ హాది, నజీర్, సాధిముల్ల, అబ్దుల్ మన్నన్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పురస్కారానికి మునిపల్లి ఉపాధ్యాయులు

### అవార్డు అందుకోనున్న తుల్జయ్య, అశోక్ కుమార్





**సంగారెడ్డి ప్రతినిధి, జులై 27 (జనం సాక్షి )**

సామాజిక రంగంలో చేసిన సేవలను గుర్తించి విశ్వ విఖ్యాత ఆర్ట్స్, కల్చరల్ అకాడమీ , శ్రీ గౌతమేశ్వర గో సంరక్షణ సమితి సంయుక్తంగా పురస్కారాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మల్లారెడ్డి పేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఆర్. తుల్జయ, మునిపల్లి మండల ప్రజాపరిషత్ పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ఉపాధ్యాయులు అశోక్ కుమార్ లకు జాతీయ పురస్కారం దక్కింది. ఈనెల 28 ఆదివారం హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ లో జాతీయస్థాయి మహా మయూర 2024 పురస్కార గౌరవ రాజ పత్రం అందుకోనున్నారు. విద్యారంగంలో చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం ఈ పురస్కారం అందజేస్తారు. పురస్కారం ఐటీ శాఖ మంత్రి దూదిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదగా అవార్డ్‌ను అందుకోబోతున్నారు.

## తప్పుడు ప్రచారంతో జేఎన్టీయూ ప్రతిష్టను దిగజార్చొద్దు

- కళాశాలపై అసత్య ఆరోపణలు తగదు
- ప్రిన్సిపాల్ జి.నరసింహ



**పుల్కల్ జులై 27 (జనం సాక్షి)**

నిరాధారమైన ప్రచారం చేస్తూ సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రతిష్టను దిగజార్చవద్దని ప్రిన్సిపాల్ జి.నరసింహ కోరారు. శనివారం తన చాంబర్లో వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్రరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కొం తకాలంగా అదే పనిగా కళాశాలపై, తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం చేసున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 100 ఎకరాల సువిశాలమైన సుల్తాన్ పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు మంచి పేరు ఉందని. ప్లేస్మెంట్స్ లభిస్తున్నాయని పేర్కొన్నారు. డబ్బులిసేనే సర్టిపికెట్లు ఇస్తురంటూ కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కళాశాలలో నాలుగేళ్ల పాటు కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు ఎవరైనా నో డ్యూ సర్టిపికెట్ సమర్పించాల్సిం దేనని ఆయన స్పష్టం చేశారు, ఇది ప్రాసిజర్ అని, అన్ని కళాశాలల్లో ఉండేదేనన్నారు. కళాశాలలో నాలుగో ఏడాది ఇంజనీరింగ్ చేసిన విద్యారులందరూ కూడా అకౌంట్ సెక్షన్ మొదలుకుని ఆకాడమిక్, టూషన్, స్పెషల్ ఫీజ్, హాస్టల్ నెక్షన్, ఎక్షామినేషన్ బ్రాంచి, గ్రంథాలయం, హెచ్వోడీ, క్రీడలు, ప్లెస్మెంట్ నెల్, రవాణ తదితర విభాగాలకు సంబంధించి నో డ్యూ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుందన్నారు. కళాశాల తన సొంత సంస్థ కాదని, ప్రభుత్వానికి చెందిన విద్యా సంస్థ అని పేర్కొన్నారు. ప్రతీ పైసకు లెక్క ఉంటుందని, విద్యార్థులు చెల్లించే మెన్ బిల్లు మొదులుకుని ప్రతీ పైసకు పకడ్బందీగా లెక్కా పత్రం ఉంటుందన్నారు. రెగ్యులర్ స్టాఫ్ 8 మంది మాత్రమే ఉన్నారని. అయినప్పటికీ, మిగితా కాంట్రాక్టు ఫ్యాకల్టీ సహకారంతో కళాశాలను అగ్రగామిగా నిలుపుతున్నామని అన్నారు. కళాశాలపై, తనపై జరుగుతున్నవి కేవలం తప్పుడు ప్రచారాలేనని ప్రిన్సిపాల్ నరసింహ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఈసీఈ రజనేష్ పాల్గొన్నారు.

# ఫించన్ దారుల ఇబ్బందులు తీర్చిన ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
అందులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు అదువులకు ఇస్తున్న ఆసరా పెన్షన్‌లు మొదలైనప్పటినుండి ఆయాస పడుతూ ఆసరా పింఛన్ కోసం వేరే గ్రామాలకు వెళ్లి తెచ్చుకునే వాటి ఇబ్బందులను ఎట్టకేలకు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఎట్టకేలకు వారి సొంత గ్రామాల్లోనే ఫించను పొందేలా చర్యలు తీసుకున్నారు. నారాయణపేట మండలంలోని శాసనపల్లి, షేర్నపల్లి గ్రామ వాసులు సింగారంగ్రామానికి వెళ్లి ఫించన్ తీసుకునేవారు. గత పదేళ్లలో ఎవరు పట్టించుకో లేదు. ఆ సమస్యను శనివారం ఫించన్ దారుల సౌలభ్యం కోసం చిట్టెం పర్ణిక రెడ్డి ప్రజల వద్దకు వెళ్లే పింఛన్ అందించాలని చెప్పడంతో పోస్ట్ ఆఫీస్ అధికారులు సెక్యూరిటీతో అప్పటిక ప్పుడు సిఐకి ఫోన్ ద్వారా ఆదేశాలు ఇస్తూ గత రెండు రోజులు షేర్నపల్లి, శనివారం శాసనపల్లి లో పెన్షన్ అందుకున్న లబ్ధిదారుల ఆనందం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలెక్టర్

- **పాఠశాలలో ఉన్న సమస్యలన్నీ తొలగిస్తాం**
- **ధరణి పెండింగ్ కేసుల పరిష్కరించాలి**
- **పశు వైద్యశాలలో సమయపాలన పాటించాలి**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**వెల్దుర్తి జులై 27 (జనం సాక్షి)**
మాసాయిపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, పశువైద్యశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలోని ధరణి పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో భోజన ఏర్పాట్లను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా మారి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు. విద్యార్థులను గణితంలో వివిధ ప్రశ్నలడుగుతూ సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఉన్నారని, చాలా బాగా చదువుతున్నారని, విద్యార్థుల్ని ఉపాధ్యాయుని అభినందించారు. మండల కేంద్రంలోని



వాడలన్నీ తిరుగుతూ జీరో విద్యుత్ బిల్లు ,గ్యాస్ సబ్సిడీ పొందుతున్న లబ్ధి దారులను పలకరించారు. జీరో కరెంట్ బిల్లు, గ్యాస్ సబ్సిడీ పొందుతున్న లబ్ధిదారులతో వివరాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ మాసాయిపేట మండలంలో ధరణిలో పెండింగ్ కేసుల పూర్తి చేయాలన్నారు. భూ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి సమయం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారికి వారి సమస్యలపై లిఖితపూర్వక సమాధానాలు ఇవ్వాలని అధికారులను సూచించారు. అంగన్వాడీలలో పౌష్టికాహారమైన భోజనం అందించాలనీ, అంగన్వాడిలో ఉన్న వంట గదిని పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత కలిగిన విద్య, భోజనంతో పాటు అర్హత కలిగిన, అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, ఉత్తమమైన బోధన ఈ పాఠశాలలో జరుగుతుందని విద్యార్థులను అభినందించారు. తానే స్వయంగా విద్యార్థులకు గణితం పాఠాలు బోధిస్తూ గణితంలో ఉన్న మెలకువలను విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో ఉన్న సమస్యలు త్వరగా పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామంలో ఉన్న వాడలన్నీ పరిశీలిస్తూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిలవకుండా చూడాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. జీరో విద్యుత్ బిల్లు, గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులతో మాట్లాడుతూ అర్హత కలిగిన అందరికీ జీరో బిల్లు ,సబ్సిడీ గ్యాస్ అందాలన్నారు. పశు వైద్యశాలలో అధికారులు సమయపాలన పాటించి, అన్ని రకాల మందులను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**కల్వకుర్తి జులై 27(జనం సాక్షి )**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనలో అధికారులు తమకు అప్పగించిన విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 28వ తేదీన కల్వకుర్తి పట్టణంలో మాజీ కేంద్రమంత్రి ఎస్ జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ప్రారంభం, కల్వకుర్తిలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కలో జరగనున్న బహిరంగ సభ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అధికారులకు అప్పగించిన విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శనివారం కల్వకుర్తి తాహసిల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో సీఎం పర్యటన, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడా చిన్న పొరపాటు కూడా



తలెత్తరాదని సూచించారు. హెలిప్యాడ్ ప్రదేశంలో విధులు నిర్వహించే అధికారి పూర్తి సమన్వయ అధికారిగా ఉంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలకు ప్రయాణించే వెంబడి అవసరమైన బారికేడ్లను ఆర్అండ్‌బీ అధికారులు, శానిటేషన్, పచ్చదనం, బయో టాయిలెట్ వంటి ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చూసుకోవాలన్నారు. కోట్ర వద్ద దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి విగ్రహ ప్రారంభం, బహిరంగ సభ స్థలం వద్ద నిధులు నిర్వహించే అధికారులు అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు. ఏ అధికారికి ఎక్కడ ఏ బాధ్యతలు అప్పగించారో ఆ అధికారి ఆ బాధ్యతల్లో పూర్తిస్థాయి నిమగ్నమై ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వర్తించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రత సిబ్బందితో కలిసి కల్వకుర్తి స్టేడియం గ్రౌండ్లో ఎలిప్యాడ్ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు కోట్ర వద్ద దివంగత మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లు, బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కె సీతారామారావు, అదనపు ఎస్పి భరత్, కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# నేరాల నియంత్రణకే 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## డిఎస్పీ ఎన్ లింగయ్య

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ప్రజల భద్రత సంక్షేమం కోసం,నేరాల నియంత్రణ కోసమే కాంటాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6.00 గంటలకు మద్దూర్ మండలంలోని ధోరేపల్లి గ్రామంలో 46 మంది పోలీసు అధికారులు, సిబందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డెన్ అండ్ సెర్చ్) నిర్వహించి 250 పైగా ఇండ్లను తనిఖీ చేసి స్థానిక ప్రజలతో మాట్లాదారు. సరైన పత్రాలు లేనటువంటి 19 బైకులను, ఒక ఆటో సిజ్ చేశారు. గ్రామంలో ఈడిగి గోపాల్ గౌడ్, బెల్ట్ షాప్ లో 6.5 లీటర్ల మద్యం వాటి విలువ 1625/- పట్టుకొని ఓనర్‌పై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా డిఎస్పీ. ఎన్ లింగయ్య మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం (కార్డెన్ అండ్ సెర్చ్) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచిం చారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే డయల్ 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను



పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి అని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ దస్రు నాయక్, ఎస్సైలు రామ్ లాల్, బాల వెంకట రమణ, పోలీస్ కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

## ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధనకు విద్యార్థులు, నిరుద్యోగులు ప్రధాన భూమిక పోషించారని, అలాంటి విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పూర్తిగా విస్మరించిందని ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ విమర్శించారు. శనివారం ఆయన జనం సాక్షితో మాట్లాడుతూ విద్యార్థుల, నిరుద్యోగుల, ఆత్మబలిదానాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పాలకులు విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తుందని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ 7 వేల కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత వారంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకోర నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. యూనివర్సిటీలను అభివృద్ధి చేస్తామని విద్యార్థులను మభ్యపెడుతూ ప్రభుత్వ రంగ యూనివర్సిటీలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ఈరోజు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న యూనివర్సిటీలకు వీసీలను నియమించలేని దౌర్భాగ్యమైన పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. యూనివర్సిటీలకు వీసీ లను , బోధన బోధనేతర సిబ్బందిని నియమించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని పునరాలోచించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సమన్వయంతో భూసేకరణ పనులను పూర్తి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
భూసేకరణ కార్యాలయ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో శనివారం ఆమె సమీక్ష జరిపారు. రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం-1 కింద 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన డబ్బులు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నారాయణపేట పరిధిలో ఉన్నాయని, ప్రస్తుతం ఆ ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు.మిగతా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను వేగిరం చేయాలన్నారు. ప్రయదర్శిని జూరాల ప్రాజెక్టుకు సంబంధించిన పునరావాస కేంద్రాల ప్రాంతాలైన మక్తల్ మండలంలోని అనుగొండ లో భూసేకరణ ఇంతవరకు పూర్తయిందని? ఇప్పుడు అక్కడ జరుగుతున్న ప్లాంటింగ్ పనులు ఏ దశలో ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అయితే అనుగొండ అనుబంధ గ్రామాలైన అంకెన్ పల్లి,ధాదన్ పల్లి భూసేకరణ కు సంబంధించిన పనులు డిక్లరేషన్ ఆఫ్ నోటిఫికేషన్ (డీఎన్) దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ కు వివరించారు. వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.కాగా పునరావాస గ్రామలలో




ఇళ్ళు కట్టుకున్న వాళ్ళకే డబ్బులు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.భూసేకరణ కు సంబంధించిన దస్త్రాలు (ఫైల్స్) అన్నింటినీ జాగ్రత్త గా భద్ర పర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించగా, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్పందిస్తూ భూసేకరణ కార్యాలయం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉండేదని, నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఇక్కడికి మార్చడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు.ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ డీఎస్ఈ బాలరాజు,నారాయణ పేట, మక్తల్ ఈఈలు బ్రహ్మానంద, సంజీవప్రసాద్ పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## స్థానిక సంస్థల ఎన్నికలకు మహిళలు సిద్ధం కావాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు వంగ జయరెడ్డి

**చేర్యాల జులై 27, (జనంసాక్షి):**
మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుం దని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కురాలు వంగ జయరెడ్డి అన్నా రు. శనివారం ఆమె విలేకరు లతో మాట్లాడుతూ.. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్ని కలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో మహిళలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమపథకాలు మహిళల పేరిట అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని, మహిళలు రాజకీయల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మహిళా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.



# సివిల్ రైట్స్ డేను జిల్లాలోని అన్ని మండలలో నిర్వహించాలి

**సంగారెడ్డి, జులై 27, (జనం సాక్షి ):**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 'ఏవో పరమేశ్వర' ను కలిసి ప్రతినెల మండలంలో నిర్వహించాల్సిన 'సివిల్ రైట్స్ డే' ను జిల్లాలోని అన్ని మండలలో నిర్వహించేలా తాసిల్దారులకు, పోలీసులకు, అధికారులకు ఆదేశించాల్సిందిగా జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు 'పంబల దుర్గాప్రసాద్' వినపత్రం అందజేశారు. అలాగే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వాటి ఫలితాలను ప్రజలు అందేలా ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వహించలని విజ్ఞప్తి చేశారు.



# రైతులు ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయాలి



## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో జూలై27 (జనంసాక్షి)**
రైతులు ఆధునిక పద్ధతులలో లాభసాటి సేద్యంచ్చేసేందుకు ప్రతి రైతుకూ వ్యవసాయ విస్తీర్ణాధికారి సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ గంజిలో గ్రోమోర్ ఫర్టిలైజర్ షాపును జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. అప్పుడే ఎరువులు కొనుగోలు చేయడానికి వచ్చిన పానగల్ మండలం కొత్తపేట గ్రామ రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంత పొలం ఉంది, ఏ పంట వేస్తున్నారు, ఏ రకమైన మందులు వాడుతున్నారు, ఎకరాకు ఎంత మోతాదులో రసాయనిక ఎరువులు వాడుతున్నారు అని రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుకు సమాధానాలను ఇచ్చిన రైతులకు ఇవన్నీ మీకు ఎవరు చెప్పారు? మీ వ్యవసాయ విస్తీర్ణాధికారి మీకు సలహాలు సూచనలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ప్రతి క్లస్టర్‌లో వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులకు అందుబాటులో ఉండి సలహాలు సూచనలు చేయాలని, ఇదే విషయమై మండల వ్యవసాయ అధికారులు మండల స్థాయి సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎరువుల నిల్వలు, రిజిస్టర్ పరిశీలించారు. రిజిస్టర్ లో ఉన్న నిల్వలు ఈ పాస్ యాప్‌లో ఉన్న నిల్వలతో సరిపోల్చి చూశారు. అనంతరం పానగల్ మండలం అన్నారం గ్రామం చేరుకొని ఎక్కడ రైతులతో వ్యవసాయ విస్తీర్ణాధికారి క్రాప్ బుకింగ్ చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. బాలయ్య రైతు తన 4 ఎకరాల పొలంలో వరి సాగుచేయడాన్ని క్రాప్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, ఏఈఒలు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమళ, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో ప్లాంట్ ఫర్ మదర్

## విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన తల్లులు

**ఝరాసంగం, జులై 27(జనం సాక్షి):**
భారత ప్రధానమంత్రి పిలుపు మేరకు ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్లో భాగంగా ఏక్ పేడ్ మా కె నామ్ కార్యక్రమాన్ని స్థానిక కేంద్రీయ విద్యాలయం స్టాఫ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి శనివారం కొత్త క్యాంపస్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మనీష్కుమార్ మండోటియా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం న్యూ క్యాంపస్లో నేటి నుండి ఆగష్టు 30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమారు 200 వివిధ రకాల మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నన్ని రోజులు మొక్కను కాపాడుతారనే ఉద్దేశంతో ప్లాంట్ ఫర్ మదర్ ఆనే కార్యక్రమంతో నిర్వహించడం జరిగింద న్నారు. విద్యార్థులు తమ బర్త్డే సందర్భంగా పాఠశా లకు మొక్కను డొనేట్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివానంద్, హరిప్రసాద్, వికాస్ కుమార్, రిషబ్ చతుర్వేది, స్వప్న, వినయ్ కుమార్, వసంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

## మైనార్టీ సంక్షేమ అధికారి రషీద్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
మైనారిటీ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఎ రషీద్ అన్నారు. నారాయణపేట పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల బాలుర, బాలుర మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలను నారాయణపేట జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఎంఎ రషీద్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎంఎ రషీద్ పాఠశాల, కళాశాలలో తరగతులను వేర్వేరుగా పరిశీలించి విద్యకు సంబంధించి విద్యార్థుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ముస్లింల కోసం ప్రభుత్వం పెద్దఎత్తున మైనార్టీ పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పిందని, కష్టపడి చదివి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు పేరు తెచ్చిపెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఖవాజా మెహబూబ్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్ రెడ్డి, పాఠశాల, కళాశాల వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జెడ్పీ సీఈవో ఎల్లయ్య

**అల్లాదుర్గం జూలై27 (జనం సాక్షి)**
వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని జెడ్పీ సీఈఓ ఎల్లయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో అంటూవ్యాధులు వ్యాపించే అవకాశం వుందని ఆయన అన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేసేలా అధికారులు కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ముస్లాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో



ఎంపీడీవో శంకర్, గ్రామ ప్రత్యేకాధికారి తహశీల్దార్ సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.



7

# మహిళా స్వరాజ్యం
తెలంగాణ
ఆదివారం
28 జులై 2024
జనంసాక్షి
www.janamsakshi.org


# 'శాంతి' వీరి ప్రాణమంత్రం





**'ఇవాళ మీరు సాధించిన ఈ విజయం ప్రపంచంలో శాంతి, న్యాయం, సమానత్వాల కోసం పరిశ్రమిస్తున్న అనేకానేక మంది మహిళలకు స్ఫూర్తిదాయకం'**

– జోడీ విలియమ్స్ (1992 నాటి నోబెల్ పురస్కార గ్రహీత)

లైబీరియా అధ్యక్షురాలు ఎలెన్ జాన్సన్ సర్లీఫ్, లైబీరియా శాంతి ఉద్యమ కార్యకర్త లేమా బోవీ, యెమెన్ ప్రతిపక్షనేత తవక్కుల్ కర్మన్‌లకు అత్యున్నత నోబెల్ శాంతి బహుమతి లభించిన సందర్భంగా గతంలో నోబెల్ శాంతి బహుమతి గ్రహీతలైన జోడీ విలియమ్స్, షిరిన్ ఎబదీ, మైరీడ్ మాగురీ, రిగోబెర్టా మెంచూ తమ్‌లు పంపిన అభినందన లేఖలో జోడీ వెలిబుచ్చిన అభిప్రాయమిది.

నూట పదేళ్ళ నోబెల్ బహుమతుల ప్రస్థానంలో కేవలం 43 మంది మహిళలు మాత్రమే ఈ అత్యున్నత పురస్కారాన్ని పొందగలిగారు. మహిళలు నోబెల్ బహుమతిని గెలుచుకున్న ప్రతి సందర్భంలోనూ ఒకటే మాట వినాల్సి వస్తోంది. 'ఇదంతా రాజకీయమే!' ఇవాళ ఈ ఏటి నోబెల్ శాంతి పురస్కారాన్ని ముగ్గురు మహిళలు పంచుకున్న సందర్భంలో కూడా మనకు ఈ మాట యధావిధిగానే వినిపించింది. 'ఒక పురుషుడు విజేత అయితే అతణ్ణి పుట్టుకతోనే నాయకత్వపు లక్షణాల్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తిగా శ్లాఘించే ఈ సమాజం నేటికీ ఒక మహిళను విజేతగా గుర్తించాల్సి వస్తే అదేదో అసహజ పరిణామం కిందనే భావిస్తుంది' అన్న మార్గరెట్ అట్‌వుడ్ మాటల్ని మళ్ళీ మళ్ళీ మననం చేసుకోవాల్సిందే. మనసును ముల్లులా తొలిచే ఇలాంటి ప్రేలాపనల్ని పక్కనబెడితే, ఇది నిజంగా అందరం ఆనందించాల్సిన సందర్భం. ఎందుకంటే ఈసారి నోబెల్ శాంతి పురస్కారం, 'మహిళల భద్రత కోసం, మహిళల హక్కుల కోసం' కేవలం మహిళలు మాత్రమే చేయగలిగిన అహింసాయుత పోరాటాన్ని వరించింది కాబట్టి. శాంతి కోసం, మనకోసం, మన క్షేమం కోసం ఉద్యమించిన మనకాలపు ముగ్గురు యోధుల గురించిన కాసిని మాటలు పంచుకుందాం.

**ఉక్కుమహిళ**

ఎలెన్ జాన్సన్ సర్లీఫ్ (67)ని లైబీరియా ప్రజాస్వామిక ఉద్యమకారులందరూ ప్రేమగా 'ఉక్కుమహిళ' అని సంబోధిస్తుంటారు.

'మీ కలలు మిమ్మల్ని భయపెట్టలేదంటే, 'అవి గొప్ప కలలేమీ కావు' అంటారు ఎలెన్. రమారమి ముప్పై ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో ఆమె ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొన్నారు. 'నేను పుట్టినపుడు ఒక వృద్ధుడు మా అమ్మని పరామర్శించి, నన్ను ఆశీర్వదించడానికి వచ్చాడు. మేము నివసించే మోన్రోవియాలో ఇది ఆచారం. ఊయల్లో కాళ్ళూ, చేతులూ ఊపుతూ కేరింతలు కొడుతున్న నన్ను చూసి అతను సంభ్రమాశ్చర్యాలతో, మార్తా (మా అమ్మ) నీ బిడ్డ ఈ దేశాన్ని ఏలుతుంది అన్నాడట. మా అమ్మ, అక్కాచెల్లెళ్ళు నన్ను చాలాసార్లు ఈ కథ చెప్పి ఏడిపిస్తుంటారు. మోన్రోవియాలో పిల్లలందరూ బడికెళ్ళే వయసులో నేను నా పదిహేడో ఏట పెళ్ళి చేసుకుని, మొగుడి చేతిలో చావుదెబ్బలు తింటున్నపుడు మా అమ్మ ఆనాటి వృద్ధుని మాటల్ని తలచుకుని దిగులుపడేది. చదువుకోసం, జీవితంకోసం నేను నాభర్తనుంచి విడాకుల్ని పొందడానికి పోరాడాను. విముక్తి పొందిన తరువాత ఒక చదువుకున్న మహిళగా సమాజంలో అడుగుపెట్టిన పుడు, ముఖ్యంగా రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించినపుడు అమెరికా–లైబీరియన్‌గా నా పుట్టుకే వివాదాస్పదమైనప్పుడు, జైళ్ళ పాలైన పుడు, ప్రవాసాలకు పరుగులు పెట్టినపుడు కూడా మా అమ్మ ఆ వృద్ధుని జోస్యాన్ని తలచుకుని విచారించేది' అంటారు ఎలెన్.

లైబిరియాలో సైనిక నియంత శామ్యూల్ డో అరాచక పాలనకు వ్యతిరేకంగా 1980ల్లో చార్లెస్ టేలర్‌తో కలిసి ఉద్యమించినపుడు ఎలెన్ కారాగారవాసాన్ని అనుభవించారు. అదే చార్లెస్ టేలర్ అధ్యక్షునిగా దేశాన్ని పాలించి, యుద్ధనేరస్తునిగా చరిత్రపుటల్లోకెక్కిన తరువాత, అతడిని సమర్ధించిన నేరానికిగాను ప్రజల దృష్టిలో 'ముప్పై ఏళ్ల వరకు ఏ పదవినీ చేబట్టకుండా నిరోధించాల్సిన రాజకీయనేతల జాబితా'లో ఆమె పేరు కూడా చేరింది. ఇలాంటి సంక్షోభం కూడా ఎలెన్ ఉక్కు సంకల్పాన్ని ఎంతమాత్రం దెబ్బతీయ లేదు. ముప్పైఏళ్ల రాజకీయ చరిత్ర కలిగి ఉన్నప్పటికీ సొంత పార్టీలోనే ఆమెను 'బొమ్మ'ని చేసి, మూల కూర్చోబెట్టే ప్రయత్నం జరిగింది. ప్రతిపక్ష ప్రభుత్వాలు వేధింపులకు పాల్పడినప్పుడు ఎలెన్ రెండుసార్లు దేశాన్ని విడిచి, ప్రవాసబాట పట్టాల్సి వచ్చింది. ఇన్ని సవాళ్ళ మధ్య కూడా గమ్యం వైపు ఆమె సాగించిన ప్రయాణం ఆగిపోలేదు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన ఆఫ్రికా డైరెక్టర్‌కి ఆర్థికమంత్రిగా ఆమె 1970ల్లో పనిచేశారు. అంతఃకలహాలతో నిరంతర యుద్ధభూమిగా మారిన లైబీరియా ఆర్థికపరిస్థితి పూర్తిగా అస్థవ్యస్తమైన దశలో ఆమె దేశాధ్యక్ష పదవిని చేబట్టారు. ఆఫ్రికా ఖండంలో ప్రజాస్వామిక పద్ధతిలో ఒక దేశానికి అధ్యక్షురాలిగా ఎన్నికైన తొలి మహిళ ఎలెన్. అప్పటికీ లైబీరియా సమాజం ఒక మహిళను అధ్యక్ష పదవిలో ఊహించుకోలేని స్థితిలోనే ఉంది. 'ఇప్పటి స్థితిని ఎదుర్కొని తిరుగుబాటుదారుల్ని దారికి తేవాలంటే అది ఒక మగవాడి వల్లనే సాధ్యమవుతుంది కానీ, ఒక స్త్రీవల్ల సాధ్యం కాదు' అని విద్యావేత్తలైన వ్యక్తులే వ్యాఖ్యానించే పరిస్థితిలో ఎలెన్ లైబీరియాని ఒక శాంతి ధామంగా మార్చే బాధ్యతని భుజాలకెత్తుకున్నారు. ప్రభుత్వ భూసంస్కరణల సమాఖ్య అధ్యక్షురాలిగా 2003లో పనిచేసిన సమయంలో ఆమె భూసంస్కరణల్ని సమర్థవంతంగా అమలు చేశారు. విలియం టోల్బెర్ట్, విలియం టబ్బాన్‌ల ప్రభుత్వాల్లో ఆమె ఆర్థికమంత్రిగా వ్యవహరించారు. ప్రపంచ బ్యాంకులో కూడా ఎలెన్ పనిచేశారు. పద్నాలుగేళ్ళ అంతఃకలహాలతో విద్యుత్, ప్రజాపంపిణీ, తదితర వ్యవస్థలన్నీ ఛిన్నాభిన్నమైన లైబీరియాకి కోట్లాది రూపాయల ఆర్థిక రుణభారం నుంచి విముక్తి కల్పించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించిన ఎలెన్ విదేశీ పెట్టుబడులకు మార్గం సుగమం చేసి, దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించడానికి, యుద్ధగాయాలతో కునారిల్లిన ఆ దేశ మహిళల అభ్యున్నతికి అహరహం శ్రమిస్తున్నారు. ఈ శ్రమే ఆమెను నోబెల్ శాంతి బహుమతికి అర్హురాలిని చేసింది.



**తల్లుల పోరాటం**

ఒకానొక పదకొండో తారీఖునాటి ఉదయం, సిటీహాల్ మెట్ల మీద శ్వేత సముద్రం ఉప్పొంగింది. వేలాదిమంది మహిళలు అక్కడ గుమికూడారు. యుద్ధతాంత్రికుడు, దేశాధ్యక్షుడు చార్లెస్ టేలర్ అనుయాయులతోపాటు, సైనికులు కూడా ఆ మహిళల సమూహంలో కలగలిసిపోయారు. మహిళలు తమ జీవన్మరణ పోరాటాన్ని క్షణక్షణం ఉధృతం చేస్తున్నారు. వారిలో పిల్లల్ని కోల్పోయిన మహిళలు, టేలర్ పాలనతో విసిగిపోయిన మహిళలు, ఇంకా ఇంకా ఎందరో కలగలిసిపోయారు. 'మా డిమాండ్ ఒక్కటే, సైనికుల కాల్పుల విరమణను ప్రకటించాలి. ప్రభుత్వమూ, తిరుగుబాటుదారులూ చర్చల్లో పాల్గొనాలి' అని ముక్తకంఠంతో మహిళలు నినదిస్తున్నారు. 'ఇన్నాళ్ళూ నోళ్ళు మూసుకుని పడి ఉన్నాం కానీ, హత్యలకీ అత్యాచారాలకీ గురై, రోగగ్రస్తులమై, మా పిల్లలు, కుటుంబాలు సర్వనాశనమైన ఈ తరుణంలో మాకు యుద్ధం ఒక్కటే నీతిని బోధించింది. హింసని వ్యతిరేకించాలి, శాంతిని ఆహ్వానించాలి, శాంతి పునరుద్ధరణ జరిగేవరకు మా పోరాటం ఆగదు' అంటూ లేమా బోవీ ఆ ఉద్యమకారుల సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఇంతటి ప్రతిఘటననూ టేలర్ లక్ష్యపెట్టలేదు. రాజధాని మోన్రోవియా నగరంలోని ఒక చిన్న చేపల మార్కెట్ దగ్గర మళ్ళీ మహిళలు వేలాదిగా గుమికూడారు. 'విమెన్ ఆఫ్ లైబీరియా మాస్ యాక్షన్ ఫర్ పీస్'కు ఆ చేపల మార్కెట్ నాంది క్షేత్రమైంది. ఆ మహిళలంతా అక్కడే కూర్చున్నారు. రోజులు గడుస్తున్నాయి. వందలు, వేలు దాటి ఇంకా ఇంకా మహిళలు ఆ ప్రతిఘటనలో చేరుతూనే ఉన్నారు. 'విమెన్ ఇన్ పీస్ బిల్డింగ్ ప్రోగ్రామ్' కార్యకర్తలు వాళ్లందరికీ తెల్లని టీషర్టుల్ని పంపిణీ చేస్తూనే ఉన్నారు. లైబీరియా మహిళలకు ఇప్పటికిప్పుడు కావలసింది శాంతి మాత్రమే. మూడు రోజులు, ఆరు రోజులు గడిచిపోయాయి. టేలర్ నుంచి ఎలాంటి ప్రతిస్పందనా లేదు. 'ఎన్నాళ్ళయినా ఎండలో, వానలో ఇలాగే కూర్చుంటాం. మాకు అధ్యక్షుడు జవాబు చెప్పి తీరాలి' ఇదీ ఆ మహిళల రణన్నినాదం. చిట్టచివరికి ఒకరోజు స్పీకర్ దగ్గరినుంచి లేమా బోవీకి సందేశం వచ్చింది. 'ఏప్రిల్ ఇరవైమూడున ఎగ్జిక్యూటివ్ మాన్షన్‌కు రండి, ఆయన (టేలర్) అక్కడ మిమ్మల్ని కలుసుకుంటారు!' ఇదీ ఆ సందేశ సారాంశం. సామాన్య మహిళలతో కలిసి, 'సెక్స్ స్ట్రయిక్'ను పాటిస్తూ లేమా సాగించిన ఈ అహింసాయుత పోరాటం లైబీరియా చరిత్రలో కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టింది.



'ఈస్ట్రన్ మెన్నోనైట్ విశ్వవిద్యాలయం' నుంచి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసిన లేమా బోవీ మధ్య లైబీరియాలో జన్మించారు. ఆమె 2002లో సామాజిక కార్యకర్తగా 'విమెన్ ఆఫ్ లైబీరియా మాస్ యాక్షన్ ఫర్ పీస్'ని నెలకొల్పారు. లేమా బోవీ ప్రధానపాత్రగా 2008లో 'ప్రే ద డెవిల్ బ్యాక్ టు హెల్' అనే డాక్యుమెంటరీ విడుదలైంది. శాంతికి చిహ్నంగా తెల్లని టీషర్టులు ధరించిన సామాన్య లైబీరియా మహిళల్ని శాంతియోధులుగా

రేపటి సంచికలో

- పసుపులేటి గీత

# విద్యా కమిషన్ ఏర్పాటే విద్యా రంగ సమస్యలకు పరిష్కారం



**కొణిజర్ల, జూలై 27 (జనం సాక్షి) :**

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్థమైందని ,అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని వాటన్నింటి పరిష్కారానికి విద్యా కమిషన్ ఏర్పాటే పరిష్కారమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ అన్నారు. స్థానిక టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కొణిజర్ల మండల ఆఫీస్ బేరర్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్వ ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు నెలకొన్నటువంటి సమస్యలన్నింటికి ఒక సమగ్ర విదానం రూపొందించడానికి మేధావులు ,విద్యావేత్తలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాల తోటి విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం అదే ఆలోచనతో ఉంది కాబట్టి త్వరితగతిన కమిషనర్ ఏర్పాటు చేసి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, వెబ్ కౌన్సిలింగ్లో జరిగిన పొరపాటు వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, 317 జీవోలో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు జిడిఎస్వి రమణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లాల్ సయ్యద్, ఎం ప్రసాదరావు, ట్రెజరర్ ఏ నాగేశ్వరావు, సీనియర్ నాయకులు బిటి ప్రసాద్, డి శ్రీనివాస్, ఎస్ వి నాగమణి, జి జములయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడేషన్ పనులు చేపట్టాలి

**జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 27 (జనం సాక్షి) :**

అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడేషన్ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కరుణాకర్ లతో సమావేశమైనారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల అప్ గ్రేడెషన్ కోసం 200 అంగన్వాడీ కేంద్రాలలో టాయ్లెట్స్ నిర్మాణం కోసం, 50 అంగన్వాడీ కేంద్రాలలో త్రాగునీరు పనులకు, 7 కేంద్రాలలో మరమ్మత్తుల కొరకు మొత్తం 98 లక్షల 13 వేల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఎస్టిమేషన్ పనులు త్వరగా పూర్తి చేసి పనులు గ్రౌడింగ్ చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు జ్యోత్స్న, చంద్రకళ, శైలజ, స్వరాజ్యం, రమ, సమీర ఉన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న పోలీసులు

## అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



**కొండమల్లేపల్లి జులై 27 జనంసాక్షి :**

సమాజంలో పోలీసులు పాత్ర చాలా ముఖ్యమైనది ఒకవైపు తమ కుటుంబాన్ని చూసుకుంటూ, ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ రాత్రి పగలు అనక సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు అంతేకాక వారు మానవత్వాన్ని కూడా చాటుకుంటు న్నారు శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా ఎంతోమంది అభాగ్యుల ప్రాణాలను కాపాడుతున్నారు శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోగల ఆంగోతు తండాకు చెందిన ఆంగోతు నందు భర్త శ్రీను నాయక్ వయసు 26 సంవత్సరాలు భార్యాభర్తల గొడవతో ఆంగోతు నందు క్షణికావేశంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకోవడం జరిగింది తక్షణమే స్పందించిన భర్త ఫ్యాన్ కు వేలాడుతున్న భార్యను వెంటనే గ్రామం నుండి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తన ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా మార్గమధ్యంలో కొత్త బాయి గేటు సమీపంలో పోలీసులు వృత్తిలో భాగంగా వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులు ద్విచక్ర వాహనంపై ఉన్న మహిళ స్పృహ కోల్పోయి ఉండడంతో గమనించి విషయాన్ని తెలుసుకుని వెంటనే పోలీసులు తమ డ్యూటీ వాహనంలో ఆంగోతు నందును వెంటనే చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దగ్గర ఉండి వైద్యం చేయించడం జరిగింది మహిళ పరిస్థితి ఇప్పుడు నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు తక్షణమే పోలీసులు స్పందించడం వల్ల ఒక మహిళ నిండు ప్రాణం కాపాడారు సమయానికి స్పందించి పోలీస్ వాహనంలో ఆ మహిళను ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సమయంలో సరైన చికిత్స అందించారు విధి నిర్వహణలో ఉంటూ సామాజిక బాధ్యతలో భాగంగా మహిళ ప్రాణాలను కాపాడిన సిఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, కానిస్టేబుల్స్ మాజీద్, రాము, ప్రవీణ్, మల్లికార్జున్ లను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

అనంతరం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలకు క్షణికావేశంలో హత్మహత్యలు చేసుకుంటే వారి మీద ఆధారపడి ఉన్న పిల్లలు వారి కుటుంబ సభ్యులు పరిస్థితులు ఆగం అవుతాయని, జీవితంలో కష్ట సుఖాలు సాధారణం అని వాటిని అదికమించి నిలబడి జీవించాలని అన్నారు ఇలాంటి నిర్ణయాలు ఎవ్వరు కూడా తీసుకోకూడదన్నారు సకాలంలో సమయ స్ఫూర్తితో స్పందించి మహిళా ప్రాణాలు కాపాడిన పోలీసులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు


# ఎట్టకేలకు ఉపాధ్యాయుల సర్దుబాటు

- **జనంసాక్షి కథనాలకు కదిలిన.. రంగారెడ్డి జిల్లా డీఈవో సుశీందరావు**
- **బదిలీలు సరే భర్తీలేవి అనే కథనాలకు కదిలిన విద్యాశాఖ అధికారులు**

**షాద్ నగర్ జూలై 27 (జనం సాక్షి) :**

నియోజకవర్గ పరిధిలోని చౌదర్ గూడా మండలంలో ఈ మధ్యకాలంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్లలో భాగంగా పెద్ద ఎక్కిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో 15 మంది ఉపాధ్యాయులు బదిలీలు ప్రమోషన్లలో వెళ్ళగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే విధులు నిర్వహించడంపై 'బదిలీలు సరే భర్తీలేవి' అనే శీర్షికన జనంసాక్షి పత్రికలో వచ్చిన కథనాలకు ఎట్టకేల్లకు రంగారెడ్డి జిల్లా డిఈఓ సుశిందరావు స్పందించారు. ఈ పాఠశాలకు మొత్తం డిప్యూటేషన్‌పై నలుగురు ఉపాధ్యాయులను కేటాయిస్తున్నట్లు కొందుర్గు మండల విద్యాధికారి కృష్ణారెడ్డి పత్రిక ప్రకటన విడుదల చేశారు.

రంగారెడ్డి జిల్లాకు దూర ప్రాంతమైన చౌదర్ గూడా మండలంలోని చిట్టచివరి పాఠశాల పెద్ద ఎల్కిచెర్ల ఇక్కడికి ఉపాధ్యాయులు రావాలంటేనే జంకుతుంటారు. ఈ వార్తను జనంసాక్షి వెలుగులోకి తేవడంతో కేవలం కొన్ని గంటల్లోనే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించారు మొత్తం నలుగురు ఉపాధ్యాయులను అక్కడికి కేటాయిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.







# సెంట్రింగ్ సామాన్ దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

- **దుండగుడి రిమాండ్‌కు తరలింపు**
- **రూ.1,50,000 విలువ చేసే సెంట్రింగ్ సామాన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**కొండమల్లేపల్లి జులై 27 జనంసాక్షి :**

పట్టణంలో సెంట్రింగ్ సామాన్ దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సిఐ ధనుంజయ ఆధ్వర్యంలో ఎస్ఐ రామ్మూర్తి పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంతో మిర్యాలగూడ వైపు నుంచి సెంట్రింగ్ బాక్సులతో కూడిన ఆటో ట్రాలీ అతివేగంగా వస్తుండగా పోలీసులు అనుమానంతో ఆపడానికి ప్రయత్నం చేయగా ఆటో డ్రైవర్ వద్య చిన్న తండ్రి రాములు వయస్సు 27 సంవత్సరాలు నివాసం సింగరేణి కాలనీ, సైదాబాద్ తప్పించుకోవడానికి ప్రయత్నం చేయడంతో ఎస్ఐ రామ్మూర్తి, పోలీసులు వెంబడించి పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వేలిముద్రలను సరి చూడగా అతను గతంలో అలవాటు పడిన నేరస్తుడిగా గుర్తించి విచారించగా అతని వద్ద నుండి సుమారుగా 1,50,000 విలువ చేసే సెంట్రింగ్ సామాను, ఆటో ట్రాలీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ శాంతి భద్రతల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తూ కేసును చేదించిన సీఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుల్ జగన్, కానిస్టేబుల్స్ రాము,భాస్కర్, హేమ నాయక్, హోంగార్డు మల్లికార్జున్ లను డిఎస్పీ గిరిబాబు అభినందించారు

# దళిత ముఖ్యమంత్రి హామీ ఏమయ్యింది

## చీల్చి చెండాడుతానన్న ఆయన ఎక్కడ - హరీష్ రావుకు కోమటిరెడ్డి కౌంటర్

**హైదరాబాద్, జూలై (27) జనంసాక్షి**

తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటలయుద్ధం నడుస్తోంది. మంత్రి కోమటిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. కోమటిరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అని హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ప్రజలకు కోమటిరెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై సీరియస్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి...అసలు హరీశ్ కు నాలేడ్జే లేదని కౌంటర్ ఇచ్చారు. ఆకారాం పెరిగింది కానీ తెలివి లేదన్నారు. హరీశ్ క్షమాపణ చెప్పాలని అన్నారు. 24 గంటల కరెంట్ ఎక్కడ ఇచ్చారో హరీశ్ చెప్పాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాలో ఓ సబ్‌స్టేషన్ పరిశీలనకు వెళ్లి లాగ్ పరిశీలిస్తే బండారం బయటపడిందని అన్నారు. దీంతో సబ్‌స్టేషన్లలో ఆనాటి ప్రభుత్వం లాగ్ బుక్కులను లాగేసుకుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దళితుడిని సీఎంను చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేద న్నారు.



డబుల్ ఇల్ల సంగతేంటని ప్రశ్నించారు. హరీశ్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. కేసీఆర్ రాలేకనే హరీశ్ ను సభకు పంపించారని చెప్పారు. సభలో ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ సభకు రాలేదన్నారు. కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ ఎందుకు స్పందించలేదన్నారు. అబద్దాలు, గారడీలంటేనే బీఆర్ఎస్ అని చెప్పారు. హరీష్ రావు బ్జడెట్ పై కాకుండా రాజకీయాలు సభలో మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యమంలో కేసీఆర్ దళితున్ని సీఎం చేస్తా అన్నారు. దళితున్ని సీఎం చేయకపోతే తలనరుక్కుంటా అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. బడ్జెట్‌పై చీల్చి చెండాడుతా అన్నారు కేసీఆర్.. ఈరోజు ఏం చీల్చుతారో అని నేను అసెంబ్లీకి వచ్చాను కానీ కేసీఆర్ రాలేదన్నారు. కేసీఆర్‌కు సభకు రావాలంటే భయం.. అందుకే వీళ్లను పంపాడన్నారు. గతంలో హరీష్ రావు ఒక డమ్మీ మంత్రి అన్నారు. కేసీఆర్ సభుకు రాలేక హరీష్ రావును పంపారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు వచ్చి పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల కరెంట్ ఎక్కడిచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.



# ఈ సీజన్ లోనే రైతులకు పెద్ద వాగు నీళ్లు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, జూలై 27 (జనంసాక్షి):**

సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్స్ పూర్తయినట్లు, స్ట్రక్చర్ ల పనులు తుది దశలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని ఆయన తెలిపారు. పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి, ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నాటికి పనులు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు

## నగరానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిందేమిటి - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, జూలై (27) (జనంసాక్షి):**

తెలంగాణ బడ్జెట్‌లో హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలకు రూ.10 వేల కోట్లు కేటాయించి నందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నగర అభివృద్ధికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు కేటాయించినట్లు చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని చెప్పారు. గతంలో టూరిజం మంత్రిగా ఉన్న ఆయన నగరానికి ఒక్క రూపాయి తీసుకురాలేదని విమర్శించారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలి. ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న నగరానికి రూపాయి తీసుకురాలేని వాళ్లకు కేంద్ర మంత్రులుగా ఉండే అర్హత లేదు. కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చింది. కేంద్రం నిధులు ఇవ్వలేదని మేం అంటుంటే.. భాజపా వాళు మా దిష్టిబొమ్మలు తగులబెడుతున్నారు. కిషన్‌రెడ్డి అఖిలపక్షాన్ని మోదీ వద్దకు తీసుకువెళ్తే రావడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విభజన హామీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత భాజపా ప్రభుత్వంపై ఉంది. హైదరాబాద్ నగరానికి కేంద్రం ఏం ఇస్తుందో కిషన్‌రెడ్డి చెప్పాలి. బలహీన వర్గాల రిజర్వేషన్లకు ఇబ్బందులు లేకుండానే గ్రామ పంచాయతీ ఎన్నికలకు వెళ్తాం. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయం నేపథ్యంలో నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లకుండా నిరసన తెలుపుతున్నాం. కాంగ్రెస్ హయాంలోనే ఎల్లంపల్లి పూర్తి అయింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టకపోవడంతో మనకు నష్టం జరిగింది. విహారయాత్రలకు వెళ్లినట్లు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారాస నేతలు వెళ్లారు. రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.



# బిఆర్ఎస్ హయాంలో 5వేల మందికి డబుల్ పెన్షన్లు

## ఆధారాలతో బయటపెడతానన్న మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై (27) (జనంసాక్షి):**

తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం నడిచింది. బడ్జెట్ పై ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇందుకు ధీటుగా ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు అంతే ధీటుగా సమాధాన మిచ్చారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని వాటన్నిటిని సరిచేస్తూ వస్తున్నామని చెప్పారు. పించన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని తెలిపారు. 5 వేల మందికి డబుల్ పెన్షన్లు ఇచ్చారని చెప్పారు. అలాంటి వారి జాబితాను కూడా ప్రకటిస్తామని అన్నారు. ఆనాడు దివాళా తీయించి, అక్రమాలు చేసిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు దారుణం అంటూ విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలకు హరీశ్ రావు స్పందిస్తూ తాము సరిగ్గా చేయలేదు కాబట్టే ప్రజలు తమను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని చెప్పారు.



# జలశక్తి అభియాన్'ను పకడ్బందీగా అమలు చేయాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూలై (27) జనంసాక్షి**

భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా చేపడుతున్న జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న 'క్యాచ్ ద రైన్, వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్'ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు శనివారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశం మందిరంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కేంద్రం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యల పై సమావేశంలో చర్చించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ శక్తి అభియాన్ పథకం దేశంలో నీటి భద్రత , సంరక్షణను నిర్ధారించే లక్ష్యంతో ఏర్పాటు చేశారని వివరించారు.. నీటి సేకరణను ప్రోత్సహించడం , నీటి నిల్వ , పంపిణీ కోసం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు... జిల్లాలో ఉన్న నీటి వనరుల ట్యాంకుల సరిహద్దులో ఎలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సామూహిక, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, అటవీ పునరుద్ధరణ వంటివి చేపట్టాలని ఆదేశించారు.. జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి జలశక్తి అభియాన్ క్యాచ్ థ రైన్ క్యాంపెయిన్ చేపట్టాలని పిలుపునిచ్చారు... వర్షపు నీరు వృధా కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన పెంచాలని, వారిని భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు అమలు చేయ్యాలని సూచించారు. జల శక్తి అభియాన్ లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలు, వాటర్ షెడ్ల అభివృద్ధి, అడవుల పెంపకం, నీటి మేనేజ్మెంట్ చర్యలు విస్తృతంగా చేపట్టాలని కోరారు .మహిళా సంఘాలు, ప్రజలను భాగ స్వామ్యం చెయ్యాలని , గ్రామసభల ద్వారా గ్రామాలలో నీటి సంరక్షణ పనులను గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కిష్ట గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కే చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, నీటి పారుదుల శాఖ ఈ ఈ అర్జున్ రావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ రవి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని పడగొడతామంటే ఊరుకుంటామా?

## తొడగొట్టి హెచ్చరించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్, జూలై (27) జనంసాక్షి**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చ సందర్భంగా అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి 'తొడగొట్టాడు. ఈ ఘటనతో అసెంబ్లీ అంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయింది.. అసలేం జరుగుతోంది..? ఎందుకింత రచ్చ..? ఎమ్మెల్యే ఎందుకు ఇంత సడన్‌గా ఊగిపోయి మరీ తొడగొడుతున్నారు..? అంటూ సభ్యులంతా ఆయన వైపే చూడసాగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పట్నుంచీ.. 'ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదు.. ఏ క్షణమైనా పడిపోతుంది..' అంటూ అటు బీజేపీ.. ఇటు బీఆర్ఎస్ నేతల నుంచి పెద్ద ఎత్తున చాలెంజ్‌లు వస్తూనే ఉన్నాయి. ఆఖరికి అసెంబ్లీ సమావేశాలకు ముందు కూడా ఇవే మాటలు వచ్చాయ్. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి చిర్రెత్తుకొచ్చింది. అరే.. బై ప్రతిసారి ఈ పడగొడతాం.. పడగొట్టుడు ఏంది అంటూ అసెంబ్లీలోనే ఆగ్రహంతో ఊగిపోయారు. 'ఎవరైనా సరే ప్రభుత్వాన్ని పడగొడతాం అంటే ఊరుకొనేది ప్రసక్తేలేదు. ప్రభుత్వానికి సహకారం ఇవ్వండి అంతే తప్ప.. ఊరికే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతాం.. పడ గొడతాం అంటే మేము తొడగొడతాం' అని రామ్మోహన్ రెడ్డి గట్టిగానే మాట్లాడేశారు. మాటలే కాదు చేతల్లోనే తొడగొట్టి పరిగి ఎమ్మెల్యే మరీ చూపించారు . ఎమ్మెల్యే తొడగొట్టుడుతో ఒక్కసారిగా అసెంబ్లీ మొత్తం సైలెంట్ అయిపోయింది. రెండు



నిమిషాల తర్వాత తేరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బల్లలు చరిచారు. అయితే ఇలా చేయడం అనేది ప్రతిపక్షాలకు ఒక మేసేజ్.. రెండోసారి ఇలా అనకుండా ఉండటానికే అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే.. ప్రజా సమస్యలపై గళం వినిపించి పరిష్కరించాల్సిన అసెంబ్లీలో తొడగొట్టడమేంటి..? అని ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అయినా పరిగి ఎమ్మెల్యేకు వివాదాలు కొత్తేమీ కాదని.. పరిపాటిగా వస్తున్నాయని విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఇదే అసెంబ్లీలోనే చేవెళ్ల చెల్లమ్మ సబితా ఇంద్రారెడ్డిపైనా రామ్మోహన్ రెడ్డి జోక్స్ వేయడంతో అసెంబ్లీ మొత్తం నవ్వుకున్నా.. బయట మాత్రం విమర్శలు గట్టిగానే వస్తున్నాయి. కొన్నేళ్ల కిందట ప్రభుత్వ ఉద్యోగిపై బూతుపురాణంతో పెద్ద ఎమ్మెల్యే వ్యవహారం హాట్ టాపిక్కే అయ్యింది.



# మేడిగడ్డపై దుష్ప్రచారం తగదు

## మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, జూలై (27) జనంసాక్షి**

వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

# కావలసినవారికి కావలసినన్నీళ్లు..

## ఇచ్చట ప్రతి ఒక్కరూ నీళ్ల ఆపరేటర్లు..

## మందలపల్లి లో కనపడని వాటర్ ఆపరేటర్..

**దమ్మపేట జులై 27 (జనం సాక్షి):**

దమ్మ పేట మండలం మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీలో నీళ్ల ఆపరేటర్ల సంఖ్య రోజుకు పెరిగిపోతుంది వీళ్లను పంచాయతీ వారు లేక ప్రభుత్వం నియమించిందా లేక స్వతహాగా వారికి వారే నియమించుకున్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ ఎవరికి నీళ్లు కావాలన్నా వారికి తిప్పుకుంటారు పంచాయతీతో కానీ పక్క కాలనీ వారితో గాని వీళ్లకు సంబంధం లేదు ఎగువ ప్రాంతానికి నీళ్లు ఎక్కక ప్రజలు ఇబ్బంది పడుతుంటే ట్యాంకు నిండిన వెంటనే నీటిని దిగువ ప్రాంతానికి హొటళ్లకు ముందుగా వదులుతున్నారని ప్రచారం జరుగుతుంది. కుళాయి బిల్లు కట్టించుకోవడానికి పంచాయతీ వారు నియమించిన వ్యక్తులు వస్తారు కానీ కుళాయి నీటిని ప్రజలకు తిప్పేది మాత్రం సామాన్య వ్యక్తులే. ఇకనైనా స్థానిక కార్యదర్శి నియమించిన వ్యక్తితోనే ప్రజలకు నీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.



# పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## ధరణి దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**

పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ నందు పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై ఆర్డీవోలు, తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి వివిధ మాడ్యుల్స్ లో దాఖలైన దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని సూచించారు. రెండు వారాలలో పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని తెలిపారు. కోర్టు కేసులు, లోకాయుక్త కేసులో ఉన్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీఎం ప్రజావాణి, జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను పరిశీలించి శాఖల వారీగా పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా ధరణి దరఖాస్తుల పెండింగ్ గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. ధరణి దరఖాస్తులను పరిశీలించ కుండా తిరస్కరించవద్దని అన్నారు. తిరస్కరణ కు గల కారణాలు కూడా దరఖాస్తుదారునికి తెలుపాలని సూచించారు. రెవెన్యూ డివిజన్ల వారీగా గ్రామాలలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా వాహనాలను సీజ్ చేసి ఆర్డిఓ ద్వారా జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపాలని తహశీల్దార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత, ఆర్డీవోలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



# స్థిరాస్తి వ్యాపారుల్లో చిగురిస్తున్న ఆశలు

- త్వరలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు మోక్షం
- ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా హర్షం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం తర్వాత స్థిరాస్తి వ్యాపారం అదే స్థాయిలో జరిగేది ఖమ్మం జిల్లాలోనే.. ఖమ్మం జిల్లా నుండి ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయల సంపద జమ అయ్యింది. అయితే కరోనా మహమ్మారి ప్రభావంతో నాటినుండి రియల్ ఎస్టేట్ వ్యాపారం అంత ఆశాజనకంగా సాగడం లేదు. భూముల క్రయవిక్రయాలు అనుకున్నంత స్థాయిలో జరగకపోవడంతో స్థిరాస్తి వ్యాపారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన గత ప్రభుత్వం ఆశించిన స్థాయిలో నిర్ణయాలు తీసుకోకపోవడంతో రియల్ వ్యాపారం కుదేలైంది. రాత్రికి రాత్రే తీసుకువచ్చిన ఒక జీవోతో రాష్ట్రవ్యాప్తంగా స్థిరాస్తి వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. కంటితోడుపు చర్యగా ఎల్‌ఆర్‌ఎస్ స్కీంను తీసుకొచ్చి ఈ రంగాన్ని ఆదుకుంటామని ప్రగల్భాలు పలికిన నాటి పాలకులు హడావుడిగా దరఖాస్తుల ఫీజులు కట్టించుకుని ప్రభుత్వ ఖజానాకు జమ చేసుకున్నార్తే తప్ప వ్యాపారులను ఆదుకునేందుకు వాటిని మాత్రం పరిష్కరించ లేదు. దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులతోపాటు ఈ రంగంపై ఆధారపడి జీవించే ఏజెంట్లు, ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు నష్టపోయారు. ఒకవైపు భూముల ధరలు పెరగడం.. మరోవైపు క్రయవిక్రయాలు అంతగా సాగకపోవడంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గణనీయంగాగా తగ్గిపోయింది.

**కొత్త ప్రభుత్వం నిర్ణయంతో చిగురిస్తున్న ఆశలు**

గత ఐదేళ్లుగా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంపై కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించడంతో పాటు, నాడు పెండింగ్ లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల ప్రచార సమయంలో ఖమ్మం జిల్లాలో సమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చిన పొంగులేటి తన హామీని నిలబెట్టుకునేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ మంత్రి పొంగులేటి తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుంది. స్థిరాస్తి వ్యాపారంపై జిల్లాలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో వీరందరూ ఆర్థికంగా బలపడనున్నారు. ఒకవైపు స్థిరాస్తి రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు మేలు జరుగుతూ, మరోవైపు ప్రభుత్వ ఖజానాకు భారీగా నిధులు జమ అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో భూముల క్రయవి క్రయాలు భారీగా సాగుతాయి. దీంతో కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వానికి రానుంది.

**పెండింగ్ దరఖాస్తులు సుమారు మూడు లక్షలు**

నాడు ఎల్‌ఆర్‌ఎస్ స్కీం లో జిల్లా వ్యాప్తంగా సుమారు మూడు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే నాటినుండి నేటి వరకు దానిపై ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేదు. గత ప్రభుత్వం పూర్తిగా ఈ స్కీమును గాలికి వదిలేసింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై నిర్ణయం తీసుకొని స్థిరాస్తి రంగానికి ఊతం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టింది. దీనివల్ల సామాన్యులు సైతం ప్లాట్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపే అవకాశం ఉంది.

## ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



ఎల్‌ఆర్‌ఎస్‌పై కొత్త ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రియల్ వ్యాపారంపై సానుకూల ఫలితాలు ఇచ్చే అవకాశం ఉంది. గత నాలుగేళ్లుగా రియల్ వ్యాపారం కుదేలు కావడంతో ఈ రంగం అనేక ఒడిదుడుకులకు గురైంది. ఆర్థిక సమస్యలతో కొంతమంది రియల్టర్స్ తనువు చాలించారు. ఎల్‌ఆర్‌ఎస్ పై ప్రభుత్వం తీసుకున్న సానుకూల నిర్ణయం లాగానే డిటిసిపి అనుమతుల విషయంలోనూ సరళీకృత విధానాన్ని పాటించాలి. రెరా , డిటిసిపి అనుమతులను రాష్ట్రస్థాయిలో కాకుండా జిల్లా స్థాయిలో స్థాయిలో నిర్ణయం తీసుకునే విధంగా నిబంధనలను సడలించాలి. తద్వారా త్వరితగతిన డిటిసిపి లేఅవుట్లకు సకాలంలో అనుమతులు వచ్చే అవకాశం ఉంది. ఇది రియల్ రంగానికి కొత్త ఊపునిస్తుంది. ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో 2020 ఆగస్టు కటాఫ్ డేటును కూడా సవరించి ఆ తర్వాత వేసిన గ్రామపంచాయతీ లేఔట్లకు ఈ స్కీమును వర్తింపజేయాలి. దీనివల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

**- వత్సవాయి రవి, శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత**




## అతిపెద్ద ఈవి చార్జింగ్ హబ్‌ను ప్రారంభించిన గ్లిడా

**ప్రారంభోత్సవంలో పాల్గొన్న తెలంగాణ పరిశ్రమలు వాణిజ్య శాఖ ప్రధాన కార్యదర్శి జెయేష్ రంజన్**

**శంషాబాద్, జూలై 27 (జనంసాక్షి) :** భారత దేశంలోని ప్రముఖ పబ్లిక్ ఈవి చార్జింగ్ ఆపరేటర్లు ఒకరైన ఈవి చార్జింగ్ హబ్ ను శంషాబాద్ ఎయిర్పోర్ట్ సమీపంలో శనివారం ప్రారంభించారు. వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఈవి చార్జింగ్ వినియోగదారులు వాహన పరిశ్రమ ఇన్ ఫ్లుయెన్సర్లు గ్లిడా అధికారులు



తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్, పరిశ్రమల వాణిజ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జెయేష్ రంజన్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ సమీపంలోని గ్లిడా ఈవి చార్జింగ్ హబ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జెయేష్ రంజన్ మాట్లాడుతూ చార్జింగ్ హబ్ వినియోగదారులకు కొత్త విశ్వాసాన్నింపుతుందని మేము ఆశిస్తున్నామన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలను ఉపయోగించేలా ప్రేరేపిస్తుందన్నారు. ఇది ఎలక్ట్రికల్ మొబిలిటీ దశాబ్దం. కేవలం తెలంగాణకు మాత్రమే కాదు మొత్తం ప్రపంచానికి వేగంగా వృద్ధి చెందుతున్న మన దేశానికి సంబంధించి మనకు మాత్రమే ప్రత్యేకమైన వివిధ సవాళ్లను ఎలక్ట్రికల్ వాహనాలు పరిష్కరించగలవు. వాయువు నాణ్యతను పెంచడంద్వారా అంతిమంగా ప్రజలకు మరింత సుస్థిరదాయక జీవనాన్ని అందించగలవు. సుస్థిర దాయక రవాణా దిశలో మన దేశ పరివర్తనకు మద్దతు ఇవ్వడంలో గ్లిడా ప్రయత్నాలు విజయాలను గుర్తించడం తనకు సంతోషంగా ఉందన్నారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 462 | ₹ 55 |
| వరంగల్ | ₹ 462 | ₹55 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| | |
|---|---|
| ₹69,000 (24 క్యారెట్లు) | ₹63,250 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹64,650 (22 క్యారెట్లు) | ₹70,530 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹89,000

## భారతీయ రోగుల కోసం 'టెలిమెడిసిన్ సర్వీస్' ప్రారంభం

- భారతీయ రోగులకు అమెరికన్ వైద్యులతో యాక్సెస్
- మై అమెరికన్ డాక్టర్ ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషలిస్ట్, సీఈవో రాజ్ నార్ల

**హైదరాబాద్, జూలై 27 (జనంసాక్షి) :** భారతీయ రోగులకు అమెరికన్ వైద్యులతో యాక్సెస్ లక్ష్యంగా 'టెలిమెడిసిన్ సర్వీస్' ను బంజారా హిల్స్ లోని హోటల్ తాజ్ దక్కన్ లో మై అమెరికన్ డాక్టర్ ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషలిస్ట్, సీఈవో రాజ్ నార్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వైద్య పరిస్థితిపై స్పష్టత కోసం భారతదేశంలో పొందుతున్న చికిత్స సరైనదని నిర్ధారించుకోవడానికి అమెరికన్ వైద్యుడిని సంప్రదించాలని కోరుకునే భారతీయ రోగులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. భారతీయ ఆరోగ్య సంరక్షణ ప్రపంచంలోనే అత్యుత్తమమైనదన్నారు. భారతీయులు భారతదేశం వెలుపల చికిత్స పొందాల్సిన అవసరం చాలా తక్కువ ఉందన్నారు. రోగికి సరైన చికిత్స అందుతుందన్నారు. అరుదైన సందర్భాల్లో తాజా పురోగతి ఆధారంగా చికిత్స ప్రోటోకాల్‌లలో చిన్న చిన్న మార్పులను సూచించడం అవసరమన్నారు. సాంకేతికతతో భారతీయ రోగికి ఇంటి వద్ద కూర్చున్న నిపుణులైన అమెరికన్ వైద్యుడిని యాక్సెస్ చేయడానికి అవకాశం ఉందన్నారు. రోగి అమెరికాకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. 'టెలిమెడిసిన్'లో రోగులతో వైద్యులను అనుసంధానించామన్నారు. అయితే, ఒక భారతీయ రోగిని అమెరికన్ డాక్టర్‌తో కనెక్ట్ చేయడం సవాళ్లతో కూడినదన్నారు. సరైన వైద్యుడిని గుర్తించడం, వైద్యుని సంప్రదింపు వివరాలను పొందడం, డాక్టర్‌తో టెలికన్సల్టేషన్ ఏర్పాటు చేయడం, అవసరమైనప్పుడు ఫాలో-అప్ చేయడం వంటివి భారతీయ రోగులు అమెరికన్ వైద్యుడిని సంప్రదించాల్సి వచ్చినప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నారు.



### పోలవరం బకాయిలు చెల్లించండి

**న్యూఢిల్లీ, జూలై27 (జనంసాక్షి) :** జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ భేటీ అనంతరం ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై పోలవరం ప్రాజెక్టు అంశంపై చర్చించారు. తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు.




## 'సామాజిక చలనం- ప్రజాస్వామిక ప్రతిస్పందన' పుస్తకావిష్కరణ



**హైదరాబాద్, జూలై 27 (జనంసాక్షి) :** ప్రముఖ పౌరహక్కుల నేత ప్రొఫెసర్ జి. హరగోపాల్ రాసిన ఆరు పుస్తకాలపై ప్రసంగ పాఠాలను 'సామాజిక చలనం-ప్రజాస్వామిక ప్రతిస్పందన' పుస్తకాన్ని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. కేసీ వెంకటేశ్వర్లు, రాజేంద్రబాబు అర్విణి, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.లక్ష్మినారాయణ డా. వనమాల, ప్రొ.జి. హరగోపాల్ పాల్గొన్నారు.




# ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి

- వెంకటగిరిలో పోకిరీల ఆట కట్టించండి
- ఫిర్యాదులపై స్పందించి..పోలీసులకు హుకూం
- అర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు



**అమరావతి, జూలై 27 (జనంసాక్షి) :** ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు. తనకు వచ్చిన దరఖాస్తులను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'జనవాణి – జనసేన – భరోసా' పేరిట పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి అని పోలీసులు ఆదేశించారు. తిరుపతిలో జులాయిల ఆట కట్టించండని అన్నారు. ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం జారీ చేశారు. అర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారికి పవన్ ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. అర్జీల స్వీకరణలో భాగంగా శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దీంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. జనసేన కార్యాలయంలో ఈరోజు కొన్ని దరఖాస్తులను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. అయితే వెంకటగిరిలో మహిళలు, వృద్ధులను వేధిస్తున్నారంటూ ఓ మహిళ పంపిన అర్జీ పవన్‌ను కదిలించింది. వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్– తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్నారు. ఉదయం నుంచి డిప్యూటీ సీఎం తన కార్యాలయ సిబ్బందితో కలసి ప్రతి అర్జీని చదువుతున్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలిపిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్‌లపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఎదుట బాధితురాలు వాపోయారు. సదరు యువకుల వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఆడ పిల్లలు, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు.

# నీతి ఆయోగ్ భేటీ నుంచి మమత వాకౌట్

- తను మాట్లాడకుండా మైక్ ఆఫ్ చేశారని ఆరోపణ
- నిధుల గురించి ప్రస్తావిస్తే ఇలా చేస్తారా..అని మండిపాటు



**న్యూఢిల్లీ, జూలై 27 (జనంసాక్షి) :** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నీతి ఆయోగ్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్ చేశారని ఆరోపిస్తూ ఆమె సమావేశం నుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపారని, రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంభించగానే వారు నా మైక్ ఆపేశారు. నేను మాట్లాడకుండా అడ్డుకున్నారు. ఎందుకు వివక్ష చూపుతున్నారని నేను ప్రశ్నించాను. విపక్షాల నుంచి హాజరైంది నేను ఒక్కదాన్నే. నన్నొక్కదాన్ని కూడా వారు ఆపారు. మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమే అని మమత ఆరోపించారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందికే వస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై భాజపా స్పందించింది. విపక్షాలకు చెందిన కొందరు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్‌ను ఒక వేదికగా మార్చుకున్నారని అన్నారు.

# కమలాహ్యారిష్‌కు భారీ విరాళం

- కథనాలతో నెట్‌ఫ్లిక్స్ బాయ్‌కాట్‌కు పిలుపు
- నెట్టింట్ జోరుగా సాగుతున్న చర్చ

**వాషింగ్టన్, జూలై27 (జనంసాక్షి) :** ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలంటూ నెట్టింట్లో హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా డెమోక్రాటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉన్న కమలా హారిస్‌కు ఆ ఓటీటీ సహ వ్యవస్థాపకుడు రీడ్ హేస్టింగ్స్ భారీ విరాళం ఇచ్చినట్లు కథనాలు వెలువడటమే అందుకు కారణం. ఆయన సుమారు 7 మిలియన్ల డాలర్లు విరాళం ఇచ్చినట్లు వాటి సారాంశం. ఒక రాజకీయ ప్రచారానికి ఇప్పటివరకు హేస్టింగ్స్ ఇచ్చిన పెద్దమొత్తం ఇదేనని సమాచారం. నిరాశకు గురిచేసిన డిబేట్ తర్వాత మేం మళ్లీ గేమ్‌లోకి వచ్చాం అని హారిస్‌ను ఉద్దేశించి హేస్టింగ్స్ వెల్లడించినట్లు తెలుస్తోంది. దాంతో క్యాన్సిల్ నెట్‌ఫ్లిక్స్ హ్యాష్‌ట్యాగ్ నెట్టింట్లో ట్రెండ్ అవడం మొదలైంది. నేను గతంలోనే ఆ పనిచేశా. మీరు క్యాన్సిల్ చేయకపోతే ఇప్పుడు చేయండి అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. మనకు ఎన్నో ఓటీటీలు అందుబాటులో ఉన్నాయి. దేశభక్తులారా ఏం చేయాలో మీకు తెలుసుగా..? ఆయన మద్దతుకు ప్రతిఫలం అందించండి అంటూ మరొకరు తీవ్ర నిరసన వ్యక్తంచేశారు. వీరంతా మాజీ అధ్యక్షుడు ట్రంప్ మద్దతుదారులని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. కొన్ని నెలల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న తరుణంలో ఇటీవల కాలంలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రంప్‌పై ఒక దుండగుడు హత్యాయత్నానికి పాల్పడటంతో ఆయనకు లభిస్తోన్న మద్దతు అనూహ్యంగా పెరిగింది. అదే సమయంలో ప్రత్యర్థి వర్గంలో మార్పులు జరిగాయి. అధ్యక్షుడు జో బైడెన్ పోటీ నుంచి వైదొలిగారు. హారిస్‌కు తన మద్దతు ఉంటుందని చెప్పారు. ఆ తర్వాత నుంచి ఆమెకు స్వపక్షంలోను మద్దతు పెరుగుతూ వస్తోంది. ఈ క్రమంలోనే ఆమెపై ట్రంప్ వర్గం నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



# దుర్గా మంటపాల నిర్వహణకు 365 కోట్లు

- మమత బెనర్జీ నిర్ణయంతో నిధులు వృధా
- నిధుల దుర్వినియోగంపై విపక్షాల మండిపాటు

**కోల్‌కతా, జూలై27 (జనంసాక్షి) :** పశ్చిమ బెంగాల్‌లో దుర్గాష్టమి నవరాత్రులు అత్యంతం వైభవంగా జరుపుకుంటారు. అతిపెద్ద పండుగైన దుర్గాదేవి నవరాత్రులకు రెండు నెలల ముందునుంచే భారీగా ఏర్పాట్లు చేస్తుంటారు. అయితే పండుగకు సంబంధించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దుర్గాదేవి మండపాల నిర్వాహకులకు మరోసారి శుభవార్త చెప్పారు. దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులపై వరాల జల్లు కురిపించారు. బెంగాల్‌లోని 43వేల దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి 85వేల రూపాయలు ఇవ్వబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ఇది గతేడాది ప్రకటించినదానికంటే 15 వేలు ఎక్కువ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇదే ఇప్పుడు వివాదానికి దారి తీస్తోంది. వాస్తవానికి.. దుర్గాదేవి మండపాలకు ప్రతి ఏడాది నిధులను పెంచేలా సీఎం మమతా బెనర్జీ 2011లో నిర్ణయం తీసుకున్నారు. 2011లో దుర్గాదేవి పండుగ నిర్వాహకులకు ఇచ్చే ప్రోత్సాహం 25 వేలతో ప్రారంభం కాగా.. తాజాగా.. 85 వేల రూపాయలకు చేరుకుంది. దుర్గాదేవి పూజా మండపాల నిర్వహణకు గతేడాది 70వేల రూపాయలు అందజేశారు. ఇక.. ఈ సంవత్సరం 85వేల రూపాయలు ఇస్తామని, వచ్చేయేడు లక్ష రూపాయలు ఇస్తామని మమతా బెనర్జీ ప్రకటించారు. అంతేకాదు.. దుర్గాదేవి మండపాలకు ఇచ్చే విద్యుత్ రాయితీని కూడా 75శాతానికి పెంచుతూ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. బెంగాల్ ప్రభుత్వ ప్రకటనలపై పెద్దయెత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు కానీ.. దుబారా ఖర్చుల కోసం వందల కోట్లు కేటాయిస్తుందని మండిపడుతున్నారు. గతేడాది దుర్గాదేవి పూజా మండపాల కోసం 280కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ప్రభుత్వం.. ఈ ఏడాది 365 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ఆర్థిక నిపుణులు చెప్తున్నారు. మొత్తంగా.. విమర్శల సంగతి ఎలా ఉన్నా.. బెంగాల్ ప్రభుత్వ నిర్ణయంపై దుర్గాదేవి పూజా మండపాల నిర్వాహకులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 28.07.2024



## నేతన్నల ఛలో హైదరాబాద్

**సిరిసిల్ల టౌన్ జూలై 27 (జనంసాక్షి):** నేతన్నల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం సిరిసిల్ల పవర్ లూం వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఉదయం 11 గంటలకు జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు నేత కార్మికులు, ఆసాములు, కార్మిక సంఘాల యజమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి వస్త్ర పరిశ్రమపై ఆధారపడ్డ నేతన్నలందరికీ వెంటనే ఉపాధి కల్పించాలని కోరుతూ సిరిసిల్లలో జులై 22వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో శనివారం ఉదయం చలో హైదరాబాద్ పేరిట హైదరాబాద్ కు తరలి వెళ్లారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు వినోద్‌కుమార్..



గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి కాలనీస్ కంపెనీ లిమిటెడ్ జీడీకే.1 అండ్ 3 ఇంక్లయిన్ నుంచి బదిలీ వర్కర్ బి.వినోద్‌కుమార్ ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు సింగరేణి తరపున ఎంపిక అయ్యారని అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఆగస్టు 3వ తేదీ నుంచి 10 వరకు కోల్‌కత్తాలో జరుగుతుందని తెలిపారు. సింగరేణి తరపున బి.వినోద్‌కుమార్ ఒక్కరే కావడం హర్షదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, ఎజిఎం (పర్సనల్) సిహెచ్ లక్ష్మీనారాయణ, ఎస్.ఓటు జిఎం రామ్మోహన్, కార్యదర్శి సారంగపాణి ప్రత్యేకంగా వినోద్‌కుమార్‌ను అభినందించారు.

## కౌమార దశపై బాలబాలికలకు అవగాహన



**బోధన్, జూలై 27 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని మధుమాలంచ ఉన్నత పాఠశాల, బోధన్ మండలంలోని కల్దుర్కి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు కౌమార దశలో వచ్చే మార్పుల గురించి శుక్రవారం వర్ద్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఇ రజిత, బాలురకు కూర చంద్రశేఖర్ వేరు వేరుగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత, గృహ హింస చట్టాల గురించి, మహిళలపై జరుగుతున్న హింస గురించి, హెచ్ఐవి ఎయిడ్స్ గురించి, చట్టాలపై అవగాహన కల్పించడం దుబాటు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. గవర్న మెంట్ మధుమాలంచ హైస్కూల్ ప్రధానోపాధ్యయులు వి నరేందర్, కల్దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యయులు ఎ నాగయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికుల చలో హైదరాబాద్

### కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఎడపల్లి (జనంసాక్షి): తెలంగాణ గ్రామ పంచాయతి కార్మిక సమస్య పరిష్కారం కోసం ఈనెల 30వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం గ్రామపంచాయతీ కార్మికులు పోస్టర్లను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకురావడం వల్ల కార్మికులందరికీ నష్టం జరిగింది కావున మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ఇప్పటివరకు పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శి ప్రభుత్వమే గాంత్ర ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షురాలు జొగ్గరి పద్మ, మండల నాయకులు లక్ష్మి, మండల కోశాధికారి కుంట సంతోష్, ఉపాధ్యక్షులు గరికిట్ల శీను, ప్రశాంత్, ప్రవీణ్, మల్లమ్మ, పోశెట్టి, గంగారం, పాల్గొన్నారు.



# సామాజిక బాధ్యతతో మెలగాలి

**అప్పుడే తగాదాల పరిష్కారం సులువవుతుంది • హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** సామాజిక బాధ్యతతో తగాదాల పరిష్కారానికి స్వచ్ఛందంగా,సామాజిక బాధ్యతతో తగాదాల పరిష్కారానికి కృషి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ వెల్లడించారు.స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతతో సంస్థల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో కమ్యూనిటీ మిడియేషన్ వాలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు 2023లో తీసుకొచ్చిన మిడియేషన్ యాక్ట్ ద్వారా సామాజిక స్పృహ సేవా భావం కలిగిన కొందరిని కమ్యూనిటీ మెడిటేషన్ వాలంటీర్లుగా ఎంపిక చేసామన్నారు. చిన్న చిన్న తగాదాలతో పోలీస్ స్టేషన్ లు, కోర్టుల వరకు వెళ్లి సమయం, ధనం వృధా చేసుకుంటున్నారని ఇరు వర్గాలను సముదాయించి సమస్యను పరిష్కరిస్తే న్యాయంతో పాటు స్నేహపూర్వకంగా సమాజం నిర్మితమవుతుందని అన్నారు. కేరళ మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఇలాంటి మిడియేషన్ సెంటర్ ల ద్వారా ఐదువేలకు పైగా కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలంగాణలో ఒక సామాజిక కార్యకర్తల పెద్దమనుషుల సమక్షంలో తగాదాలను పరిష్కరించడానికి కమ్యూనిటీ మెడియేషన్ వాలంటరీలు పని చేయాలన్నారు. చిన్న సమస్యల వల్ల ఏండ్ల తరబడి కోపం పెంచుకుంటున్నారని కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు జీవి తం కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని డబ్బులను వృధా చేసుకుంటున్నారని తెలిపారు. ఎలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని కమ్యూనిటీ వాలంటీర్ల కు గొప్ప బాధ్యతను సక్రమంగా ఎలాంటి లాభేక్ష లేకుండా సామాజిక బాధ్యతతో కుటుంబ, వ్యక్తిగత, భూ వైవాహిక తగాదాలను పరిష్కరించాలని సూచించారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలో ఈ కమ్యూనిటీ మిడి యేషన్ వాలంటీర్ల నియామకం జరిగిందని వీరికి రెండు రోజులు శిక్షణ అనంతరం గ్రామాల్లో పనిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాలలో కొందరు ప్రజలు కోర్టు కేసుల వరకు వెళుతున్నారని, పరిష్కరించుకునే సమస్యలను సెతం పంతాలకు పోయి పోలీస్ కేసులు వరకు వెళ్తున్నారన్నారు. ఏళ్ల క్రితం గ్రామాల్లో పెద్ద మను షులే ఇరు వర్గాలతో మాట్లాడి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించేవారని. ఇప్పటి నుండి సమస్యలను పరిష్కరించి కమ్యూనిటీ మిడియేషన్ వాలంటీర్లు రాష్ట్రంలో ఆదర్శ వంతంగా పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించడం వల్ల సమాజంలో మంచి వాతావరణం ఏర్పడుతుందని ఇందుకోసం వాలంటరీలు కృషి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మంచి పేరు, రాజకీయ ప్రమేయం లేని, ఇలాంటి క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ లేని వారిని గుర్తించి కమ్యూనిటీ వాలంటరీగా ఎంపిక చేశామని సామాజిక బాధ్యతతో చిన్నచిన్న తగాదాలను పరిష్కరించాలని, ఎలాంటి ప్రభావములకు గురి కావద్దని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ సూచించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబెర్ సెక్రటరీ పంచాక్షరీ, కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్. సిహెచ్.వి.ఆర్.ఆర్ వరప్రసాద్, అడిషనల్ జిల్లా న్యాయ మూర్తి లాల్ సింగ్,శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ టి. నాగరాణి, జూనియర్ సివిల్ జడ్జి కే. సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ వి. చంద్రసేన్ రెడ్డి సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# రూ.10కే వైద్య సేవలు

- డాక్టర్ చంద్రశేఖర రావు జన్మదినం
- సందర్భంగా పేదలకు కార్పొరేట్ వైద్యం

**ముస్తాబాద్ (జనంసాక్షి):** టీఎస్పీఎస్సీ మాజీ సభ్యుడు, ప్రముఖ వైద్యులు ఎర్రవెల్లి చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ముస్తాబాద్ లోని శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ లో పది రూపాయలకే నేటి నుంచే పేదలకు వైద్య సేవలను అందించేందుకు వైద్యులు ఎరవెల్లి అనురాధ చంద్రశేఖర్ రావు దంపతులు నిర్ణయించారు. శనివారం జన్మదిన వేడుకలను వైద్యులు ఆస్పత్రి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. మూడు జిల్లాల సరిహద్దులలోని ముస్తాబాద్ పట్టణంలో పేదలకు శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ లో ఎరవెల్లి అనురాధ చంద్రశేఖర్ రావు దంపతులు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్న సంగతి విధితమే. ప్రజా ప్రతినిధిగా, నాయకునిగా, వైద్యునిగా డాక్టర్ చంద్రశేఖర్ రావు అన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్న తరుణంలో ఆయన ఆత్మీయులు, శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి డాక్టర్ చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా రూ 10 కే కన్సల్టెన్సీ సేవలను నేటి నుంచి అందించడమే కాకుండా రక్త, మూత్ర పరీక్షలకు 50 శాతం ఫీజు తీసుకునేందుకు వైద్య దంపతులు నిర్ణయించుకున్నట్లు వారు ప్రకటించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకునిగా టీఎస్పీఎస్సీ సభ్యునిగా అనేక సేవలందిస్తూ వైద్యరంగంలో 35 సంవత్సరాలకు పైగా డాక్టర్ చంద్రశేఖర్ రావు వైద్య సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు . ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని పేదలకు మరిన్ని వైద్య సేవలను అందించాలని వారు ఆకాంక్షించారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం. డాక్టర్ చంద్రశేఖర్ రావు.పదికే పేదలకు వైద్య సేవలను అందించడంలో ఎంతో సంతృప్తి ఉందని గతంలో కూడా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కార్డులను అందించామని డాక్టర్ చంద్రశేఖ ర్ రావు పేర్కొన్నారు. ప్రతి బుధవారం ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. మండలంతో పాటు పరిసర ప్రాంత నిరుపేద ప్రజలకు తన వంతు సహాయంగా వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా పది రూపాయల ఫీజు నిర్ణయించామని ఇవి పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వైద్యులు చంద్రశేఖర రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, తెర్లుమద్ది సర్పంచ్ ఈసరి క్రిష్ణ, సత్యం, స్త్రీ వైద్య నిపుణులు స్రవంతి, రేష్మ, శ్రీకాంత్, ముక్తార్, భిక్షపతి, అశోక్, భాస్కర్, నవీన్, బాబు, వెంకటేష్, సుమాంజలి, రేఖ, రాజేశ్వరి, శిరిష, కల్పన తదితరులు కలరు.

## తప్పుడు ప్రచారాలతో సింగరేణికి భవిష్యత్తు అంధకారం

**సీఐటీయూ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండె శ్రీనివాస్**



గోదావరిఖని,జనంసాక్షి:సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రామగుండం-1 బ్రాంచి కమిటీ సమావేశం ఆరెపల్లి రాజమౌళి అధ్యక్షతన గోదావరిఖని శ్రామిక భవన్లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ కోల్ ఇండియాలో కావలసిన బొగ్గు బ్లాక్‌లను ఇప్పటికే కేటాయించుకున్నారన్నారు. టెండర్లలో పాల్గొనాల్సిన అవసరం లేదని, వారికి సరిపడా బొగ్గు బ్లాక్‌లు ఉన్నాయన్నారు. సింగరేణిలో ఆ పరిస్థితి లేదని కొత్త బ్లాకులు వస్తే తప్ప సింగరేణికి మనుగడలేదన్నారు. తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌లను మొత్తం సింగరేణికే కేటాయించాలనే డిమాండ్ పోరాటం సమంజసమైనదని పేర్కొన్నారు. బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పార్లమెంటులో సింగరేణి ప్రైవేటీకరణ చేయడం లేదనే మోసపూరితపు మాటలు కొత్త కాదని, గతంలో మోడీ గోదావరిఖనిలో ఇదే విషయం చెప్పారని తెలిపారు. జూన్ నెలలో హైదరాబాదులో బొగ్గు బ్రాకుల యాక్షన్ ప్రారంభిస్తూ కిషన్‌రెడ్డి ఇదే విషయాన్ని చెప్పారని పేర్కొన్నారు. ఏఐటియుసి, ఐఎన్‌టీయూసీ నాయకులు కొందరు మా ఘన విజయమని చెప్పుకుంటున్నారని పేర్కొ న్నారు. బిఎంఎస్ వారు కూడా ఇదే విషయాన్ని చెపుతున్నారని,ఇలా తప్పుడు ప్రచా రం చేసి సింగరేణినికి భవిష్యత్తు లేకుండా చేస్తే కార్మికులు క్షమించరన్నారు. ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించి తెలంగాణలోని బొ గ్గు బ్లాక్‌లను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రజలు కార్మికు లు కార్మిక సంఘాలందరూ నడుంబిగించి ఐక్య పోరాటం చేస్తే తప్ప సింగరేణి భవిష్యత్తు ఉండదని తెలిపారు.



## మృతుల కుటుంబాలకు కేకే మహేందర్‌రెడ్డి పరామర్శ

**ముస్తాబాద్ (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంగబాపు రెడ్డి , అక్షరం రిపోర్టర్ గున్నాల పరశురాం గౌడ్ , మృతి మూర్తి అనారోగ్యంతో మృతి చెందగ ఆ కుటుంబాలను పరామర్శించారు వల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అలాగే వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే పోతుగల్ గ్రామంలో మౌత్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నల్ల చారిని పరామర్శించడం జరిగింది అలాగే వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఆర్థిక సాయం అందించారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, గుండెలు శ్రీనివాస్, గజ్జల రాజు, తలారి నర్సింలు, కొండల్ రెడ్డి, ఉచిడి రాజిరెడ్డి, తోట ధర్మేందర్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరదలపై అప్రమత్తంగా ఉండండి

**ముంపు ప్రాంతాలను సందర్శించిన ఎస్పి అశోక్ కుమార్**



**రాయికల్ (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లాలో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న రాయికల్ మండలంలోని జగన్నాథపురం నాయకపోడు గ్రామం మరియు బోర్నపల్లి గ్రామాలను సందర్శించి, ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గోదావరి నది కడెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినప్పుడు పోలీస్ శాఖ తరుపున ఎల్లపుడు అప్రమత్తంగా ఉంటామని గ్రామస్థుల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామస్థులకు భరోసా కల్పించారు. అదే విధంగా గోదావరిలోకి చేపల వేటకు, పశువుల మేతకు ఎవరూ కూడా వెళ్లవద్దని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ వెంట జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీఖాన్, జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి,

## జీడీకే.11వ గని సందర్శించిన డైరెక్టర్

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీడీకే.11వ గనిని సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్-పా) ఎన్.వి.కే. శ్రీనివాస్ శనివారం సందర్శించారు. భూ గర్భగనిలోని 1వ సీమ్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులు పరిశీలించారు. రక్షణ తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఆయన వెంట ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, కాలరీ మేనేజర్ నెహ్రు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

స్థలంలోనే అందరూ చనిపోయారు. అంతకు ముందు కూడా దొడ జిల్లాలో ఈ తరహా ప్రమాదమే జరిగింది. ఓ బస్ లోయలో పడిపోయిన ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోయింది. 9 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. జులై 21వ తేదీన రాజౌరీలో రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 8 మందితో వెళ్తున్న ట్యాక్సీ చలన్ గ్రామంలో ఓ లోయలో పడిపోయింది. అంతకు ముందు దొడ జిల్లాలో ప్ర మాదం జరిగి 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# స్టోర్‌రూమ్‌కు చేరిన సినారె చిత్రపటం

- సాహిత్య అభిమానుల ఆవేదన
- జ్ఞానపీఠ అవార్డు గ్రహీతకు ఇచ్చే గౌరవం ఇదా

**అసమానమైన తన సాహిత్య సృజనతో మారుమూల గ్రామం నుంచి తెలంగాణ గౌరవాన్ని జాతీయస్థాయిలో వినిపించిన సాహితీవేత్త డాక్టర్ సినారె జ్ఞానపీఠ అవార్డుతో సాహిత్యాన్ని సుసంపన్నం చేయడమే కాక తెలంగాణ యాసకు భాషకు ఎనలేని గౌరవం తెచ్చారు.**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో (జనంసాక్షి):** డాక్టర్ సినారె అందించిన స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అంది రావాలనే సంకల్పంతోని గత ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయానికి ఆయన పేరును పెట్టి గౌరవించింది. అప్పట్లో సిరిసిల్ల మున్సిపాలిటీ కూడా గ్రంథాలయ ఆవరణలో డాక్టర్ సి నారాయణ రెడ్డి విగ్రహం పెట్టాలని ప్రతిపాదన కూడా వచ్చింది. జిల్లా గ్రంథాలయం ప్రస్తుతానికి నిరుద్యోగ యువకులకు పాఠకులకు ఎంతో విలువైన సమాచారం అందిస్తూ విజ్ఞాన కేంద్రంగా కొనసాగుతోంది. గతంలో అనేక సాహిత్య సమావేశాలకు వేదికగా నిలబడింది. విద్యార్థులకు గ్రంథాలయాన్ని కేటాయించడంతో గత కొంతకాలంగా సాహిత్య సమావేశాలకు అవకాశం లేకుండా పోయిందని ఓ సాహిత్య అభిమాని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ సి.నారాయణ రెడ్డిని గౌరవిస్తూ గతంలో గ్రంథాలయంలో సినారే చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. సాహిత్య కారులు ఎంతో సంతోషించారు. సాహిత్య అభిమానులు డాక్టర్ సినారెకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతో అనువుగా ఉండేది. అయితే ప్రభు త్వం మారిన తర్వాత ఎందుకో ఏమో గాని చిత్రపటం స్టోర్ రూమ్ చేరడంతో సాహిత్యా భిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో గ్రంథాల య సిబ్బందిని అడిగిన సాహిత్య అభిమాను లకు చేదు అనుభవమే ఎదురయింది. అప్పట్లో చైర్మన్ తొలగించమంటేనే తొలగించామని ఎదురు సమాధానం చెప్పడంతో సాహిత్య అభిమానులు నివ్వెరపోయారు. డాక్టర్ సి.నారాయణ రెడ్డి జయంతి ఉత్సవాలు జూలై 29న ఉండడంతో సాహిత్య అభిమానుల్లో నివాళులు అర్పించేందుకు అవకాశం లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు డాక్టర్ సినారె విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఏమో గాని గ్రంథాలయంలో ఉన్న చిత్రపటాన్ని స్టోర్ రూమ్ కు చేర్చడం పై మండిపడుతున్నారు. తక్షణం సినారె చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



### చెడిపోతుందని నేనే తీయించా....

**- ఆకునూరి శంకరయ్య**
**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్.**

వర్షాలు కురుస్తుండడంతో తేమ వచ్చి చిత్రపటం చెడిపోతుందని నేనే తీయించా.. పదవీకాలం ముగిసింది కాబట్టి ఇప్పుడు నాకే సంబంధం లేదు.

# రోడ్ల విస్తరణకై కేంద్ర మంత్రికి వినతి



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** శంకరపట్నం మండల కేంద్రమైన కేశవపట్నం నుండి చెర్లపల్లే మీదుగా ఎగ్లాస్‌పూర్ రేకొండ గ్రామాలను కలుపుతూ బీటి రోడ్డు నిర్మాణం, అలాగే కేశవపట్నం నుండి కరీంపేట వయా మొగిలిపాలెం వరకు రొడ్డు వెడల్పుకు సహకరించాలని కోరుతూ శంకరపట్నం బిజెపి నేతలు శనివారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మొదటి ప్రాధాన్యతగా సీ ఆర్ ఎఫ్ నిధుల నుండి పనులు చేయించారని కృషి చేస్తానని మంత్రి చెప్పారు. అలాగే అర్కండ్ల వాగుపై వంతెన నిర్మాణం , మండలంలోనీ పలు అభివృద్ధి పనులను మంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో బిజెపి మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజా పాషా, నాయకులు రాసమల్ల శ్రీనివాస్, గూళ్ల రాజు, బిజిలి సారయ్య, గుర్రం శ్రీనివాస్, బొజ్జ సాయి ప్రకాష్, ఎలుక పెల్లి సంపత్, మేడిశెట్టి రాజేష్, అరవింద్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి రీజియన్ అధికారుల సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ పి.నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కిరణ్‌రాజ్ ఆధ్వర్యంలో శనివారం అధికారుల సంఘం ఏరియా ప్రతినిధుల సమావేశం గోదావరిఖని సింగరేణి అధికారుల సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధికారులకు సంబంధించిన పలు తీర్మానాలు చేశారు. అధికారులకు కోల్ ఇండియాలో నుంచి గతంలో ఇచ్చినట్లుగా లాప్టాప్ మంజూరు చేశారన్నారు. మూడు సంవత్సరాల తర్వాత అప్పిలేట్ బోర్డ్ సమావేశపరచడానికి చొరవ తీసుకున్న సింగరేణి సీఅండ్ఎండీ ఎస్.బలరాం, డైరెక్టర్లు ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) జి.వెంక టేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ (పి అండ్ పి)కి కృతజ్ఞతలు తెలిపారు. గని ప్రమాదాలు జరిగిన సమయాల్లో విచారణ పూర్తికాకుండానే అధికారులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోరాదని కోరారు. గత ఎలక్షన్ల కారణంగా ఆగిన పదోన్నతులు, పోస్టింగులు (ఏజెంట్, ఏరియా ఇంజనీర్, మేనేజర్, పోస్టులు) అదనపు చార్జీ లేకుండా ఇవ్వటంతో పాటు అధికారుల బదిలీలు త్వరితగతిన పూర్తిచేసి, ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రతకు పూర్తిస్థాయిలో పనిచేయడానికి తోడ్పాటుతో పాటు విద్యాసంవత్సరం ప్రారంభమైనందున అధికారుల పిల్లలు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు. కేసుల విచారణల పేరుతో పదోన్నతులు,సర్వీసు సర్టిఫికెట్ ఆపరాదని అధికారులు,స్టాట్యుటరీ మ్యాన్ పవర్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,డిప్యూటీ మేనేజర్లు భర్తీ చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ ప్రక్రియలో సెకండ్ క్లాస్ గ్రేడ్ సర్వీస్ నష్టపోకుండా ఇంటర్ సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ప్రమోషన్ పాలసీ ఇతర సమస్యల సాధనకు స్ట్రక్చర్ మీటింగ్ త్వరలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఆర్‌జీ-2 ప్రెసిడెంట్ ఎస్.మధుసూదన్, సెక్రటరీ మల్లేష్, డాక్టర్ విష్ణు, పెరుమాల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ అంజయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ అండ్ సెక్రటరీ గుర్రం రాములు, సంపత్ కో-ఆప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## మత్తు చిత్తు చేస్తుంది

**యువత చెడు అలవాట్లకు బానిసలు కాకూడదు**
**ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ మాధవి లత**




జమ్మికుంట, జులై 27 ( జనం సాక్షి);జమ్మికుంట ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయము పరిధిలో ఎక్సైజ్ సీఐ మాధవి లత ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట (ఆబాది) జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలలో విద్యార్థినీ, విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల లాంటి చెడు అలవాట్ల బారిన పడకూడదని వివరించడం జరిగినది . ఈ సదస్సులో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ మాధవిలతతో పాటు సబ్ ఇన్స్పెక్టర్ యం.సౌమ్య, పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడే లాల్ దర్వాజా మహంకాళి బోనాలు

**హైదరాబాద్(జనంసాక్షి):** భాగ్యనరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో 330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# ఇంజిన్ మారిందంతే..

## టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుంది!



భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుయార్ యాదవ్ తొలిసారి ప్రెస్ మీట్‌లో మాట్లాడాడు. మీడియాతో మాట్లాడిన సూర్య టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై ప్రశంసల జల్లు కురిపించాడు. తనకు ఇష్టమైన కెప్టెన్ రోహిత్ అని.. ఆటగాడిగా, కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపాడు. కెప్టెన్సీ మార్పు గురించి మాట్లాడుతూ కేవలం ఇంజిన్ మాత్రమే మారిందని, టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుందని సూర్య తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను కాదని.. సూర్య కుమార్ యాదవ్‌ను టీ20 కెప్టెన్‌గా నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎంపిక చేశాడు. శ్రీలంక పర్యటనలో సూర్య పగ్గాలు చేపడుతున్నాడు. మీడియా సమావేశంలో సూర్యకుమార్ మాట్లాడుతూ.. '2014 నుంచి రోహిత్ శర్మతో కలిసి ఆడుతున్నా. ఇద్దరం కలిసి దాదాపుగా 10 ఏళ్లు ఆడాం. రోహిత్ నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా. కెప్టెన్ అంటే ఎలా ఉండాలని హిట్‌మ్యాన్ సారథ్యం చూసే నేర్చుకున్నా' అని చెప్పాడు. 'రోహిత్ శర్మ గొప్ప నాయకుడు. అతడి లాంటి కెప్టెన్‌ను ఇప్పటివరకు చూడలేదు. హిట్‌మ్యాన్ ఎంతో మంది ఆటగాళ్లకు ఆదర్శం. జట్టులో పెద్దగా ఏ మార్పు లేదు. కెప్టెన్సీలో మాత్రమే మార్పు వచ్చింది. ప్రస్తుతం ఇంజిన్ మాత్రమే మారింది, టీమిండియా రైలు మాత్రం దూసుకెళ్తూనే ఉంటుంది. భారత జట్టు విజయాల కోసం అన్ని విధాలుగా ప్రయత్నిస్తాను' అని సూర్యకుమార్ యాదవ్ చెప్పాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, తనకు మధ్య ఉన్న అనుబంధం చాలా స్పెషల్ అని చెప్పాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున ఈ ఇద్దరు ఆడిన విషయం తెలిసిందే.



## పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న ఆటగాళ్లకు ప్రధాని శుభాకాంక్షలు

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఒలింపిక్ క్రీడలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జరిగిన ఓపెనింగ్ వేడుకతో అధికారికంగా ప్రారంభమైయ్యాయి. ఇక, పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న భారత ఆటగాళ్లకు ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు తెలిపారు. భారత్‌లోని ప్రతి క్రీడాకారుడు దేశానికి గర్వకారణం.. వారందరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తారని ఆశిస్తున్నాను అని ఇన్ స్టాగ్రామ్ వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాసుకొచ్చారు. ఇక, 117 మంది భారతీయ క్రీడాకారులు పాల్గొనే క్రీడల మహాకుంభ్ ఫ్రాన్స్ రాజధానిలో నేటి నుంచి అధికారికంగా ప్రారంభమవుతుంది. కాగా, ప్రసిద్ధ సెయిన్ నదిపై ఈ క్రీడలు ప్రారంభోత్సవం జరిగింది. ఒలింపిక్ క్రీడల ప్రారంభోత్సవం స్టేడియంలో కాకుండా నదిపై నిర్వహించడం ఇదే మొదటిసారి.



# ఫైనల్‌కు స్టార్ షూటర్ మను భాకర్

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు శుభవార్త వెలువడింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత స్టార్ షూటర్ మను భాకర్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు.. ఈ ఈవెంట్‌లో భారత పురుషుల ఆటగాళ్లు క్వాలిఫయర్‌లకు మించి పురోగతి సాధించలేదు. మను అద్భుత ప్రదర్శన చేసి లక్ష్యాన్ని కచ్చితంగా చేధించింది. బంగారు పతకాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. టాప్ 8లో ఉన్న షూటర్ మను భాకర్ ఫైనల్ రౌండ్‌లో చోటు దక్కించుకుంది. మను మొత్తం 580 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు చేరుకుంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత స్టార్ షూటర్ మను భాకర్ అద్భుతంగా ఆరంభించి మొదటి మూడు సిరీస్‌ల తర్వాత రెండో స్థానంలో కొనసాగింది. మరో భారత షూటర్ రిదిమా సాంగ్వాన్ 24వ స్థానానికి పడిపోయింది. నాలుగో సిరీస్ తర్వాత మను మూడో స్థానానికి చేరుకుంది. మొదటి మూడు సిరీస్‌లలో ఆమె 97,97,98 పాయింట్లు సాధించగా.. నాలుగో సిరీస్‌లో 96 పాయింట్లు చేయగలిగింది. రిదిమా సంగ్వాన్ పునరాగమనం చేసి 24వ స్థానం నుంచి 16వ స్థానానికి ఎగబాకింది. సిరీస్-5లో కూడా మను నిలకడగా రాణించి 96 పాయింట్లు సాధించింది. కాగా.. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ లో అర్జున్ సింగ్ చీమా, సరబ్జోత్ సింగ్ ఫైనల్స్‌కు చేరుకోవడంలో విఫలమయ్యారు. ఈ ఈవెంట్‌లో 33 మంది షూటర్లు పాల్గొన్నారు. టాప్-8లో నిలిచిన వ్యక్తి ఫైనల్స్‌లో చోటు దక్కించుకున్నాడు. భారత్‌కు చెందిన సరబ్‌జోత్ సింగ్ 577 పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. ఒక్క పాయింట్ తేడాతో ఫైనల్స్ కి చేరుకోలేకపోయాడు. అర్జున్ సింగ్ చీమా 574 పాయింట్లతో 18వ స్థానంలో నిలిచాడు.

మను భాకర్ 580-27 స్కోరుతో క్వాలిఫయింగ్ రౌండ్‌లో 3వ స్థానంలో నిలిచి.. ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నారు. మరోవైపు మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్‌లో మరో భారత షూటర్ రిథమ్ సంగ్వాన్ 573 పాయింట్లతో 15వ స్థానానికి పరిమితమయ్యారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్స్ జూలై 28 (ఆదివారం) మధ్యాహ్నం 3.30 గంటలకు షురూ అవుతుంది. ఇందులో మను క్వాలిఫికేషన్ రౌండ్‌లో మొదటి స్థానంలో నిలిచిన హంగేరి క్రీడాకారిణి మేజర్ వెరోనికా, రెండో స్థానంలో నిలిచిన హెూ యే జిన్‌ల నుంచి గట్టి పోటీని ఎదుర్కోనుంది.

# పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం



క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న పారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం (జులై 26) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి ఆకట్టుకుందీ బ్యాడ్మింటన్ క్వీన్. అలాగే భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. 'తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్‌తో దారుణంగా ఈ దుస్తులు దారుణంగా ఉన్నాయి. ఇందుకోసం ఇంటర్న్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యార్. అయితే తన వ్యాఖ్యలు ఈ డిజైనర్ దుస్తులను ధరించిన క్రీడాకారిణి పట్ల అగౌరవం కాదని కూడా ఆమె వివరణ ఇచ్చారు. కాగా ఒలింపిక్ ప్రారంభ వేడుకల కోసం ప్రఖ్యాత డిజైనర్ తరుణ్ తహిలియాని భారతీయ అథ్లెట్ల కోసం దుస్తులను రూపొందించారు. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ , ఆకుపచ్చ నక్షీ వర్క్‌తో అలంకరించబడిన బూండీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై 'ఇండియా' ఇన్ స్క్రిప్ట్, ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయ. నాసిరకం దుస్తులు అంటగట్టారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# రూట్ మరో రికార్డు బద్ధలు



ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ టెస్టు కెరీర్‌లో మరో ఘనత సాధించాడు. సొంత ప్రేక్షకుల సమక్షంలో ఈ మధ్యే 32వ సెంచరీ బాదిన రూట్.. శనివారం 12 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. వెస్టిండీస్ తో జరుగుతున్న ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఇంగ్లండ్ మాజీ సారథి ఈ మైలురాయికి చేరువయ్యాడు. దాంతో, సుదీర్ఘ ఫార్మాట్‌లో వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా రికార్డు బద్ధలు కొట్టాడు. అంతేకాదు టెస్టుల్లో అత్యధిక పరుగులు సాధించిన ఏడో బ్యాటర్‌గా రూట్ చరిత్ర పుటల్లో నిలిచాడు. టెస్టుల్లో టాప్ స్కోరర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్(భారత్), రికీ పాంటింగ్(ఆస్ట్రేలియా), జాక్వెస్ కలిస్(దక్షిణాఫ్రికా), రాహుల్ ద్రవిడ్(భారత్), అలెస్టర్ కుక్(ఇంగ్లండ్), కుమార సంగక్కర(శ్రీలంక)లు రూట్ కంటే ముందున్నారు.

ఫ్యాబ్ 4లో ఒకడైన రూట్ సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో దంచేస్తున్నాడు. ట్రెంట్ బ్రిడ్జ్ టెస్టులో కరీబియన్ బౌటర్లను ఉతికేసిన ఈ రన్ మెషీన్ శతక గర్జన చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో క్రీజులో పాతుకుపోయిన రూట్.. విండీస్ బౌలర్ల ఎత్తులను చిత్తు చేస్తూ రికార్డు సెంచరీ బాదేశాడు.

# తొలి బంగారు పతకం కొట్టేసిన డ్రాగన్



పారిస్ ఒలింపిక్స్‌లో తొలి బంగారు పతకం చైనా ఖాతాలోకి చేరింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో చైనా 16-12తో దక్షిణ కొరియాను ఓడించింది. హువాంగ్ యుటింగ్, షెంగ్ లిహావో ఈ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. యుటింగ్‌కు 19 ఏళ్లు కాగా షెంగ్‌కు 17 ఏళ్లు మాత్రమే. క్వాలిఫికేషన్ రౌండ్‌లోనూ చైనా జోడీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో ఈ జంట ప్రపంచ ఛాంపియన్‌గా కూడా నిలిచింది. దక్షిణ కొరియాకు చెందిన కెయుమ్ జిహియోన్, హజున్ పార్క్ రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఒలింపిక్స్‌లో హువాంగ్ యుటింగ్‌కు ఇది రెండో పతకం. 16 సంవత్సరాల వయస్సులో, అతను పారిస్ ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. 17 సంవత్సరాల వయస్సులో, షెంగ్ లిహావో దాదాపు అన్ని ఈవెంట్లలో బంగారు పతకాలను గెలుచుకున్నాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించాడు. దీంతోపాటు గతేడాది ఆసియా క్రీడల్లో మూడు బంగారు పతకాలు సాధించాడు. కజకిస్థాన్ జోడీ అలెగ్జాండ్రా లే, ఇస్లాం సత్పయేవ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. కాంస్య పతక పోరులో ఈ జోడీ జర్మనీ సవాల్‌ను ఎదుర్కొంది. ఈ మ్యాచ్‌కు అలెగ్జాండ్రా లే మరియు ఇస్లాం సత్పాయెవ్ 630.8 స్కోరుతో అర్హత సాధించారు. కాంస్య పతక పోరు ఏకపక్షంగా సాగింది. జర్మనీ జోడీ అన్నా జాన్సెన్ మరియు మాక్సిమిలియన్ ఉల్బ్రిచ్ట్ 17-5తో ఓడిపోయారు. ఈ విధంగా, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మూడు పతకాలు ఆసియా దేశానికి చేరుకున్నాయి.



## డాక్టర్ యాకుబ్ సినారే సాహితీ పురస్కారం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి

**హైదరాబాద్, జులై 27 జనంసాక్షి :** తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్, మహాకవి డాక్టర్ సీ. నారాయణ రెడ్డి సాహితీ పురస్కార ప్రదానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ యాకుబ్ డాక్టర్ సినారే పురస్కారాన్ని డాక్టర్ జీ చిన్నారెడ్డి బహూకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, శాసన మండలి సభ్యులు , ప్రముఖ కవి గోరటి వెంకన్న, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ సినారే 93వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా యాదా శంకర్



**హైదరాబాద్, జూన్ 27 జనంసాక్షి :** నాణ్యత లేని, కల్తీ వస్తువులను దర్జాగా విక్రయిస్తున్న వారిని నిలదీసే హక్కు ప్రతి వినియోగ దారునికి ఉందని, వినియోగదారులకు వారి హక్కుల పై అవగాహన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు యాద శంకర్ అన్నారు. యాదాశంకర్‌ను ఎన్‌సీఆర్‌సీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ ఎన్‌సీఆర్‌సీ ఫౌండర్ ,జాతియ చైర్మన్ ఎంవీఎల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌లు శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో నియామకపు ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా యాదా శంకర్ మాట్లాడుతూ కొంత మంది స్వార్థపరులు సొంత లాభం కోసం చిన్నపిల్లలు తాగే పాల దగ్గరి నుండి ప్రాణాపాయ పరిస్థితులలో అందించే ఔషధాల వరకు అన్నిటిని కల్తీచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మరో వైపు కార్పోరేట్ కంపెనీలు, బడా వ్యాపార సంస్థలు, హెూటళ్లు, రెస్టారెంట్ లు నిర్లక్ష్యంతో కాలం చెల్లిన నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నాయని ప్రతి రోజు పత్రికల్లో చూస్తూనే ఉన్నామని ఇలాంటి పరిస్థితులను అడ్డుకునేందుకు ఎన్‌సీఆర్‌సీ వినియోగదారులకు అండగా ఉంటుదని శంకర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా వినియోగదారులు తనను సంప్రదించాలని శంకర్ కోరారు. తనకు పదవి ఇచ్చిన ఎన్‌సీఆర్‌సీ ఫౌండర్ ,జాతియ చైర్మన్ ఎంవీఎల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# చెత్త సేకరణలో మున్సిపల్ జాప్యం ఎందుకు?

- 2పేరుకుపోయిన చెత్తతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- 2సమస్యలు పరిష్కరించాలంటూ కమిషనర్‌కు వినతి పత్రం
- 2బిజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం



**తాండూరు జులై 27(జనంసాక్షి) :** చెత్త సేకరణలో మున్సిపల్ సిబ్బంది జాప్యం ఎందుకు వహిస్తున్నా రని బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు. శనివారం తాండూర్ పట్టణం మున్సిపల్ కార్యాలయంలో మున్సి పల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డికి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో నెలకొన్న సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడు తూ ప్రధానాదారులు ప్రతివార్డు ప్రతిగల్లీలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. చిన్నపాటి వర్షానికి నీటి గుంతలుగా మారాయి. అదేవిధంగా లైట్స్ ప్రధాన కూడలలో గాని, గల్లీలలో గాని ఏ వార్డులోనే విద్యుత్ దీపాలు వెలగడం లేదన్నారు. వార్డుల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని కోరారు. వర్షం పడితే నీటి గుంటలు వర్షం తగ్గాక నేమో దుమ్ముదులి కళ్ళలో పడి ప్రజలందరూ తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన ప్రతిరోడు తూతూ మంత్రంగా కాకుండా శాశ్వత చర్యలు తీసుకుని శాశ్వతంగా రోడ్లు వేసి నీరు నిలవకుండా చూడాలని అదే దుమ్ము ధూళి లేవకుండా చూడాలని లైట్స్ ప్రతి వీధిలో ప్రధాన వీదులలో సరిచేయాలని చెత్త డంపింగ్ కూడా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ రజనీకాంత్, ఒకటో నెంబర్ వార్డు బాలప్ప, ఉపాధ్యక్షులు మంతటి రాజు, దోమ కృష్ణ, చిద్రి ప్రకాష్ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, శ్రీకాంత్ బబ్లు ప్రభాకర్ గౌడ్ శివకుమార్ శివశర్మప్ప పాల్గొన్నారు.

## కేంద్రంలోని బీజేపీ పాలనలో..

# ప్రజాస్వామ్యం, లౌకికవాదానికి ప్రమాదం

- 2సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- 2భారత్ మాత దేశం కాదు సెక్యులరిజ దేశం రాజకీయాల్లో, వ్యక్తి స్వేచ్ఛలో మతోన్మాదం వద్దు భారత రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ కుట్ర
- 2అందుకే 370 ఎంపీ సీట్లను కోరుకుంది
- 2మతోన్మాద పోకడలను తిప్పి కొట్టాలి
- 2మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ 4వ వర్ధంతి సభ



**ఇబ్రహీంపట్నం జూలై 27 (జనం సాక్షి) :** కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం, లౌకికవాదానికి ప్రమాదం పొంచి ఉందని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. భారతదేశ మతదేశం కాదని, సెక్యూరిజం కలిగిన దేశమని గుర్తు చేశారు. సెక్యులరిజాన్ని కాపాడుకునేందుకు సమాయతం కావాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ్ 4వ వర్ధంతిని ఇబ్రహీం పట్నంలోని వైష్ణవి గార్డెన్లో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. మాట్లాడారు. మతం-మతోన్మాదం అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ కుట్రలు పందుతుందని విమర్శించారు. రాజకీయాల్లోకి, ప్రభుత్వం లోకి, విద్యా వ్యవస్థలోకి మతాన్ని ప్రేరేపించకూడదని గుర్తు చేశారు. తద్వారా మత విద్వేషాలు పెరిగి లౌకిక విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బీజేపీ గత పార్లమెంటు ఎన్నికల్లో 370 సీట్లను సాధించాలన్న లక్ష్యం పెట్టుకున్నదని, ఆ లక్ష్యం నీరుగారిందన్నారు. దేశ ప్రజలు గుర్తించి ఆ పార్టీకి గతంలో వచ్చిన స్థానాల కంటే తక్కువ మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. 370 సీట్లు సాధించి భారత రాజ్యాంగాన్ని సమూలంగా రద్దు చేసేందుకు ఆ పార్టీ ఎన్నికల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టిందన్నారు. బీజేపీ పాలనలో మతోన్మాదం మరింత పెరిగిందన్నారు. ముస్లిం, క్రిస్టియన్, దళితులపై దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మనిషి స్వేచ్ఛగా బతికే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. హిందూ మతోన్మాదంపై ఆ పార్టీ ఆసక్తి చూపుతుందని గుర్తు చేశారు. బీజేపీ రాజకీయ ఎత్తుగడలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. హిందుత్వ రాజ్య స్థాపన కోసం లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని క్రమంగా అగ్రకుల రాజ్యాంగంగా మారే ప్రమాదం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని అందుకే అభ్యుదయవాదులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని ముక్క చెక్కలు చేయాలని చేస్తున్న కుట్లను సమిష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అందుకు మస్కు నర్సింహ్ లాంటి పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు మరింత ఊతం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయి నుంచే బీజేపీ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.యాదయ్య, సామెల్, జగదీష్, మధుసూదన్ రెడ్డి, కవిత, జిల్లా కమిటీ సభ్యులు రామచందర్, జగన్, సిహెచ్ జంగయ్య, కిషన్, మంచాల, యాచారం, కందుకూరు మండలాల కార్యదర్శిలు శ్యాంసుందర్, ఆలంపల్లి నరసింహ, శ్రీనివాస్ ఉన్నారు.

# సిపిఆర్ విధానంపై అవగాహన అవసరం






## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఐఏఎస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 27 (జనంసాక్షి) :** గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తిని సీపీఆర్ విధానంతో కాపాడవచ్చని, సీపీఆర్ విధా నంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఐఏఎస్ అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) అవగాహన దినోత్సవం "పునర్జన్మ" కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరోనా తర్వాత ఆరోగ్య విషయంలో మార్పులు వచ్చాయని, కార్డియాక్ అరెస్టు, హార్ట్ ఎటాక్ వంటి సమస్యలు అధికమయ్యాయన్నారు. గుండె సంబంధిత సమస్యతో కుప్పకూలే వారిని తక్షణం రక్షించుకునేందుకు సీపీఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం జూలై 27న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం "నేషనల్ కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) దినోత్సవం పై అవగాహన నిర్వహిస్తున్నారు అన్నారు. మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వామి మాట్లాడుతూ.. సీపీఆర్ విధానం ద్వారా ఛాతిపై భాగంలో నొక్కడం, నోటితో శ్వాసను అందించి బతికించవచ్చన్నారు.


ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై శిక్షణ అందించాలన్నారు. "ప్రజలను కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) ను అందించి, 108 అంబులెన్స్‌లకు కాల్ చేస్తే, పది కేసులలో ఐదుగురు ప్రాణాపాయంతో బయటపడవచ్చు అన్నారు. జనాభాలో 98% మంది ప్రాథమిక జీవిత-పొదుపు పద్ధతులలో శిక్షణ పొందలేదని అంచనా వేయబడింది, ఇది ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ సందర్భంలో ప్రాణాలను కాపాడటానికి అత్యంత కీలకమైన, ప్రాథమిక ప్రక్రియ 7% మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేసి, ప్రాణాలను రక్షించే కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) గురించి ప్రతి వ్యక్తి అవగాహన పొందడం చాలా అవసరం."అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య,ఆరోగ్య శాఖలోని ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది, జిల్లాలోని వివిధ విభాగం అధికారులు,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పనిచేసేవారు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

























## ప్రత్యేక ప్రజావాణిలో అర్జీలను త్వరితంగా పరిష్కరించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి..



**వరంగల్ ప్రతినిధి, జూలై 27(జనంసాక్షి) :** ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను త్వరితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో జరిగిన ప్రత్యేక ప్రజవాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి లతో కలసి దివ్యాంగులు, వయోవృద్దుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రీవెన్స్ లో మొత్తం 17 దరఖాస్తులొచ్చాయి.



# ఆదాయానికి, వ్యయానికి పొంతన లేని రాష్ట్ర బడ్జెట్

- రాష్ట్ర బడ్జెట్ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, జులై 27 (జనం సాక్షి) :** రాష్ట్ర బడ్జెట్ లో 6 గ్యారంటీలైన మహిళలకు 2 వేల 500, నిరుద్యోగులకు 4 వేల భ్రుతి, 4 వేల ఆసరా పెన్షన్, తులం బంగారం ఊసేదని 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డులకు పైసలు నో బడ్జెట్... కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్ లో నిధులెందుకు ప్రతిపాదించలేదని శనివారం రోజు కరీంనగర్ విలేఖర్ల సమావేశంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. రుణమాఫీకి 35 వేల కోట్ల రూపాయల అవసరమని మీరే చెప్పారు.

బడ్జెట్ లో 15 వేల కోట్లే కేటాయిస్తారా? ఇది ఎంత వరకు సమంజసం అన్నారు. రైతు భరోసాపై క్లారిటీ లేదని ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము నష్టపోయిన రైతులకు న్యాయం చేయరా? రాష్ట్రంలో 14 మంది నేతన్నలు ఆకలి మరణాలు జరిగినా పట్టించుకోరా? అని ఆటోడ్రైవర్లకు 12 వేల రూపాయల ఆర్థిక సాయం ఇస్తారా... ఇవ్వరా? 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 60 వేల ఉద్యోగాలిస్తున్నట్లు చెప్పడం పెద్ద జోక్ అని కోటి మంది మహిళలను కోటీశ్వరులనేది బోగస్...నిధులే కేటాయించ కుండా కోటీశ్వరులను ఎట్లా చేస్తారన్నారు. లక్ష ఎకరాల్లో పామాయిల్ చెట్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ నిధుల్లో కేంద్ర వాటా ఉందా? లేదా? అని విద్యకు 7 శాతం, ఆరోగ్య రంగానికి 4 శాతంలోపు కేటాయిం పులు చేయడం సిగ్గు చేటన్నారు. 52 శాతం బీసీ జనాభా సంక్షేమానికి 3.5 శాతం (9 వేల 200 కోట్లు) నిధులే ప్రతిపాదిస్తారా? దళిత సంక్షేమంలో భారీ కోత విధించి దళితులకు అన్యాయం చేశారన్నారు.

గతేడాది కంటే ఈసారి ఎక్సైజ్ ద్వారా 6 వేల కోట్ల అదనపు ఆదాయంతో కేసీఆర్ కు ఇష్టమైన మద్యాన్ని ఏరులై పారించాలను కుంటున్నారని కేంద్ర నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో వేల కోట్ల నిధులు మురిగిపోయింది నిజం కాదా? అని కేంద్రం నిధులిస్తున్న పథకాలకు ప్రధానమంత్రి ఫొటో పెట్టి తీరాల్సిందే అని లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.




# అట్టడుగు స్థాయి వారికి న్యాయం అందేలా కోర్టుల అభివృద్ధి

- రాష్ట్ర హైకోర్టు జడ్జి ఈవీ వేణుగోపాల్



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జులై 27 (జనం సాక్షి) :** సకాలంలో కేసుల పరిష్కారంతో పాటు అట్టడుగు స్థాయి వారికి న్యాయం సత్వరమే అందేలా కోర్టులను అభివృద్ధి చేయడం జరుగుతున్నట్లు రాష్ట్ర హైకోర్టు జడ్జి, యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఇ.వి. వేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన ముఖ్య అతిథిగా యాదగిరిగుట్టలో నూతన జూనియర్ సివిల్ జడ్జి, మొదటి శ్రేణి జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ టి.వినోద్ కుమార్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కె. లక్ష్మణ్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ కె.సుజన, హై కోర్టు రిజిస్ట్రార్ మధుసూదన్ రావు హాజరైయ్యారు. కోర్టు ఆవరణలో హై కోర్టు న్యాయమూర్తులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్ మాట్లాడుతూ సత్వర న్యాయంతోపాటు కేసులు వేగంగా పరిష్కరించడం కోసం న్యాయస్థానాలను క్రొత్తగా ఏర్పాటు చేస్తూ తదనుగుణంగా అభివృద్ధి చేయడం జరుగుతున్నదని, అందులో భాగంగా యాదగిరిగుట్టలో నూతన కోర్టు ప్రారంభించుకుంటున్నామని అన్నారు. కోర్టు శాశ్వత భవనం కోసం స్థలం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. జస్టిస్ టి.వినోద్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ కేసులను తగ్గించడానికి అందరి సహకారం ముఖ్యమని, సివిల్, క్రిమినల్ దీర్ఘకాలిక కేసులు త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు. జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట, రాజపేట మండలాలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి గాను యాదగిరిగుట్టలో నూతనంగా కోర్టు ప్రారంభించు కుంటున్నామని, యాదగిరిగుట్ట కోర్టు పరిధికి చెందిన 1989 కేసుల బదిలీ జరిగిందని, ఇందులో 1154 సివిల్, 835 క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపారు. కేసుల పరిష్కారానికి గాను ఈ కోర్టుకు త్వరగా ఒక న్యాయమూర్తి నియామక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. జస్టిస్ కె.సుజన మాట్లాడుతూ కేసుల పరిష్కారం ఇంకా సులభతరం చేయడం కోసం ప్రాచుర్యం కలిగిన యాదగిరిగుట్టలో కోర్టు ప్రారంభం కావడం సంతోషించదగిన విషయమని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు మాట్లాడుతూ కోర్టు ఏర్పాటులో గౌరవ ఉన్నత న్యాయస్థానం త్వరితగతిన చర్యలు తీసుకొని తగిన సూచనలు ఇచ్చిన దానిపై నూతన కోర్టు ఏర్పాటుచేయటం జరిగిందని, కేసుల భారం ఆలేరు కోర్టుపై తగ్గి కేసుల సత్వర పరిష్కారానికి దోహద పడుతుందని తెలిపారు. యాదాద్రి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడ్ల స్వామి మాట్లాడుతూ యాదాద్రిలో మేజిస్ట్రేటు కోర్టు ఏర్పాటు కోసం కృషి చేసినట్లు, దీనికై ఉన్నత న్యాయస్థానం తక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన, ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి మరియు నూతన యాదాద్రి కోర్టు ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సుమలత, చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, యాదాద్రి న్యాయవాదుల సంఘం కార్యదర్శి శ్రీహరి, న్యాయవాదులు, రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు యం.ఎ.మజీద్, భువనగిరి అధ్యక్షులు బి. హరినాథ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370